ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-1-2023 ఆదివారం సంపుటి : 28 సంచిక : 359, పేజీలు : 10+4 వెల : 8.00



తారకరత్న పరిస్థితి అత్యంత విషమం 2లో

చివరి దశకు చేరిన రాహుల్ జోడో యాత్ర 5లో


# మీరు పార్లమెంటు రద్దు చేస్తే మా అసెంబ్లీ అదేబాట

## బిజెపికి మంత్రి కెటిఆర్ సవాల్

### 'విభజన' హామీల అమలులో విఫలమైన కేంద్రం

### కొత్తగా విద్యా సంస్థలను అనుమతించాలి



శనివారం నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

**నిజామాబాద్, జనవరి 28, ప్రభాతవార్త :** దమ్ముంటే పార్లమెంటును రద్దు చేసి ఎన్నికలకు రావాలని, తాము కూడా అసెంబ్లీని రద్దు చేసి ముందస్తుకు వస్తామని రాష్ట్రమంత్రి కెటిఆర్ బిజెపికి సవాల్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తరువాత కేంద్రం ఇప్పటి వరకు తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా వివక్ష చూపుతోందని ఆయన ఆరోపించారు. శనివారం నిజామాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి కెటిఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, కనీసం తమకు హక్కుగా రావాల్సిన నిధులనుకూడా ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. చిత్తశుద్ధి ఉంటే తెలంగాణకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, కొత్తగా విద్యాసంస్థలకు అనుమతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పసుపు బోర్డును నిజామాబాద్‌కు ఇస్తామని హామీఇచ్చిఉన్న జ్యూట్ బోర్డును ఎత్తివేసిందని విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి కేంద్రానికి పన్నుల ≫2

## రాష్ట్ర వ్యాప్తంగా 41 మంది డిఎస్పీల బదలీ

### ఉత్తర్వులు జారీ చేసిన డిజిపి అంజనీకుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి28:** రాష్ట్ర వ్యాప్తంగా 41 మంది డిఎస్పీలు బదిలీ అయ్యారు. ఈ మేరకు డిజిపి అంజనీకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సిఐడిలో డిఎస్పీగా ఉన్న జె.వెంకట్‌రెడ్డి నారాయణ్‌ఖేడ్‌కు, సత్తుపల్లి ఏసీగా ఉన్న ఎన్.వెంకటేశ్ పాల్వంచ డిఎస్పీగా, బాసర డిఎస్పీగా ఉన్న వి.సురేశ్ కమారెడ్డికి బదిలీ అయ్యారు. సైబర్ క్రైమ్స్ డిఎస్‌పి రవికుమార్‌రెడ్డి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి, సిసిఎస్‌లో ఎసిపిగా ఉన్న వై. వెంకట్ రెడ్డి కుషాయిగూడకు బదిలీ అయ్యారు. వరంగల్ ఎసిపిగా ఉన్న అబ్దుల్ రహమాన్ కొత్తగూడెంకు, అసిఫాబాద్ డిఎస్పీ మియాపూర్ ఏసిపీగా బదిలీ అయ్యారు. ఇంటెలిజెన్స్ డిఎస్పీ పి.వెంకటగిరి మిర్యాలగూడకు, ఏసీపీ బొంతు కిషన్ వరంగల్‌కు బదిలీ అయ్యారు. మెదక్ డిఎస్‌పీ కె.బాలకృష్ణారెడ్డి మెట్రో రైల్‌కు, పంజాగుట్ట ఎసీపీ పివి గనేష్ ఖమ్మంకు బదిలీ అయ్యారు. మిర్యాలగూడ డిఎస్పీ వై.వెంకటేశ్వరరావు ఖమ్మంకు,బెల్లంపల్లి ఎసీపీ మహేశ్ పెద్దపల్లికి, రోడ్ సేఫ్టీ డిఎస్‌పి సామల వెంకట్‌రెడ్డి మేడ్చల్ ఏసీపీగా బదిలీ అయ్యారు. ఏసీపీ టి.కృపాకర్ మమ్నూర్‌కు, భువనగిరి ఏసీపీ ఎన్. సైదిలు యాదాద్రికి, హెచ్ఎండిఏ డిఎస్‌పి జివి రామాగౌడ్ నార్సింగి ఏపీపీగా, సైబరాబాద్ ఏసీపీగా పి.ధనలక్ష్మీ కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీగా బదిలీ అయ్యారు. ఇంటెలిజెన్స్ డిఎస్‌పీ పూర్ణా చందర్ ఆబిడ్స్ ఏసీపీగా, సంగారెడ్డి డిఎస్పీ ప్రభాకర్ చేవెళ్ల ఏసీపీగా బదిలీ అయ్యారు. ≫2

## కడప ఎంపి అవినాష్ సుదీర్ఘ విచారణ



### వివేకా హాత్యకేసులో పకడ్బందీగా సాగుతున్న దర్యాప్తు

### సిబిఐ ప్రశ్నలకు సమాధానాలిచ్చానన్న ఎంపి

### నాలుగున్నర గంటలు ప్రశ్నించిన అధికారులు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి దివంగత సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో హైదరాబాద్ కేంద్రంగా సిబిఐ విచారణ శనివారం నాడు మొదలయ్యింది. ఇప్పటి వరకు ఎపి కేంద్రంగా సాగిన ఈ కేసు విచారణ సుప్రీం కోర్టు ఆదేశాలతో హైదరాబాద్ సిబిఐకి మారడం తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా మొదటి సారిగా కడప ఎంపి అవినాష్ రెడ్డి కోఠిలోని సిబిఐ కార్యాలయానికి శనివారం మధ్యాహ్నం వచ్చారు. మధ్యాహ్నం మూడు గంటలకు విచారణకు రావాలని సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డికి తాఖీదులు అందజేయగా ఆయన పావు గంట ముందుగానే సిబిఐ కార్యాలయానికి వచ్చారు. కాగా అవినాష్ రెడ్డిని సిబిఐ ఎస్‌పి రాంసింగ్ నేతృత్వంలోని బృందం నాలుగున్నర గంటల పాటు విచారించింది. రాత్రి ఏడున్నర గంటల వరకు సాగిన ఈ విచారణలో వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి అనేక ప్రశ్నలను సిబిఐ బృందం అవినాష్ రెడ్డిని సంధించింది. విచారణ సమయంలో న్యాయవాదితో అవినాష్‌రెడ్డి రాగా విచారణ గదిలోకి న్యాయవాదిని సిబిఐ అధికారులు అనుమతించలేదు. ఈ విషయంలో అవినాష్ రెడ్డి విజ్ఞప్తిని సిబిఐ అధికారులు తిరస్కరించారు.

ఇందుకు నిబంధనలు అంగీకరించవని చెప్పడంతో ఆయన ఒక్కరే విచారణ గదిలో వెళ్లారు. రాత్రి ఏడున్నర గంటల సమయలో అవినాష్ రెడ్డి విచారణ తరువాత బయటకు వచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ అధికా ≫2



## మొఘల్ గార్డెన్స్ .. ఇక 'అమృత్ ఉద్యాన్'

**న్యూఢిల్లీ, జనవరి 28:** రాష్ట్రపతి భవన్‌లోని మొఘల్ గార్డెన్స్ అందాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధికెక్కాయి. కాగా, కేంద్ర ప్రభుత్వం మొఘల్ గార్డెన్స్ పేరు మార్చుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రఖ్యాత ఉద్యానవనం పేరును అమృత్ ఉద్యాన్‌గా మార్చింది. 75 వసంతాల స్వతంత్ర భారతావనిని దృష్టిలో ఉంచుకుని ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యాచరణను చేపడుతున్న కేంద్ర ప్రభుత్వం అందుకు అనుగుణంగానే మొఘల్ గార్డెన్స్ పేరును అమృత్ ఉద్యాన్‌గా మార్చినట్లు తెలుస్తోంది. దీనికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఆమోదం తెలిపారు. ≫2



అటవీ శాఖ కార్యాలయం ఎదుట బైఠాయించి రాస్తారోకో చేస్తున్న దృశ్యం

## అటవీ శాఖ దౌర్జన్యంపై భగ్గుమన్న ఆదివాసీలు

### సారలమ్మ గుడిని కూల్చడంపై ఆగ్రహావేశాలు

### ఆందోళనకు దిగిన గిరిజన సంఘాలు

### ఫారెస్టు ఆఫీసు ఎదుట బైఠాయించి రాస్తారోకో

### గుడిని తిరిగి కట్టించాలని, రేంజర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఆదివాసీలు పూజించే సారలమ్మ గుడిని ఫారెస్టు అధికారులు కూలగొట్టడంపై ఆదివాసీలు భగ్గున మండిపడ్డారు. అటవీ శాఖ అధికారులు పాల్పడుతున్న దౌర్జన్యాలు అంతు పంతు లేకుండా పోయిందని ఆరోపించారు. తాడ్వాయిలో ఉన్నటువంటి సారలమ్మ గుడిని ధ్వంసం చేయడం స్థానిక సౌకత్ అలీ తెర వెనుక ఉండి కింది స్థాయి సిబ్బందిని ఉసిగొలిపి మా దేవతలను కించపరచడం ఏమిటి అని ప్రశ్నించారు. ఆదివాసీలంతా భారీ ఎత్తున చేరుకుని రోడ్డుపై ఆందోళనకు దిగారు. తాడ్వాయిలోని ఫారెస్టు ఎదుట బైఠాయించి రాస్తారోకో చేశారు. జెండాలు చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఉద్యోగ సంఘాలు, గిరిజనసంఘాలు,విద్యార్థి సంఘాలు వివిధ పార్టీల నాయకులు వైల్డ్‌లెఫ్ రేంజర్‌ను ≫2

# కిసాన్ సాయం 8 వేలకు పెంపు!

### • ఎరువులు, ఆహార సబ్సిడీలపై దృష్టి • వ్యవసాయ రుణాలు రూ.20 లక్షల కోట్లు! • కేంద్ర 2023-24 వ్యవసాయ బడ్జెట్‌పై అన్నదాతల ఆశలు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** కొత్త 2023-24 వార్షిక బడ్జెట్‌లో వ్యవసాయానికి కేంద్రం ఎంత వరకూ కేటాయింపులు జరుపుతుందనేదానిపై రైతాంగం ఆశతో ఎదురు చూస్తోంది. రానుంది సాధారణ ఎన్నికల సంవత్సరం కావడంతో దాని ప్రభావం కొత్త బడ్జెట్‌పై చూపనుంది. ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టే ఈ బడ్జెట్‌లో రైతులకు అనుకూలమైన విధానాలు తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. ప్రధానంగా రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి, వ్యయసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు ఈ కొత్త బడ్జెట్‌లో తీసుకోనున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు చెబుతున్నాయి. అయితే ఇదే సమయంలో ఎరువులు తదితర వాటికి ఇచ్చే సబ్సిడీలు పెంచే అకాశాలు ఉన్నా కొన్నింటికి మాత్రం కోత పడే వీలున్నట్లు కూడా తెలుస్తోంది. ఇందులో భాగంగా ఆహారం, ఎరువులకు ఇచ్చే సబ్సిడీల్లో కోత పెడతారా, పెంచుతారా అనేది ప్రశ్నార్థకమైంది. ప్రపంచ వ్యాప్తంగా ఎరువుల ధరలు తగ్గుతాయని, దీనికి తగినట్లుగా దేశీయంగా వాటి ఉత్పత్తి పెరుగుతుందని అంచనా వేస్తున్న నేపథ్యంలో వీటికి ఇచ్చే సబ్సిడీలను కొత్త బడ్జెట్‌లో తగ్గించనున్నట్లు సమాచారం. ప్రధానంగా రెండేళ్లుగా ఆహార, ఎరువుల సబ్సిడీ తగ్గుతూ వస్తోంది. 2021-22 సంవత్సరంలో సవరించిన బడ్జెట్‌లో ఆహార సబ్సిడీ 2,86,469 కోట్ల రూపాయలు ఉండగా, 2022-23లో అది 2,06,83 కోట్ల రూపాయలకు తగ్గింది. అలాగే ఎరువుల సబ్సిడీకి సంబంధించి 1,40,122 కోట్ల రూపాయల నుండి 1,05,222 కోట్ల రూపాయలకు తగ్గించింది. ఎరువుల సబ్సిడీని తగ్గించడానికి కారణం వ్యవసాయ రసాయన ఇన్‌పుట్‌లలో కమోడిటీ ద్రవ్యోల్బణం పెరగటం, కోతకు దారితీయటం, గత సంవత్సరం ఒకటి కంటే ఎక్కువసార్లు ఎరువుల సబ్సిడీ పెంచడమేనని వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు తెలియచేశారు. ఇదే ఆర్థిక సంవత్సరంలో ఆహార సబ్సిడీ 2,42,836 కోట్ల రూపాయల నుండి 2,86,469 కోట్ల రూపాయలకు పెరిగిందని, పెరిగిన ≫2

## ప్రపంచ స్టార్టప్ వ్యవస్థలో భారత్ కీలకం

### - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త:** భారతదేశ యువతలో అపారమైన శక్తి సామర్యాలున్నాయని అందుకే వినూత్నమైన, సృజనాత్మకమైన ఆలోచనలతో, ఉద్యోగాల కోసం వేచిచూడటం నుంచి, ఉద్యోగాలు సృష్టించే స్థితికి మన దేశ యువత ముందుకెళ్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్టప్‌లో ఒకటిగా ఉన్న భారతదేశం నుంచి రానున్న రోజుల్లో ఈదిశగా మరింత పురోగతి సాధించేలా కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మక కార్యాచరణ రూపొందించిందన్నారు. శనివారం నగరంలో ఒక హోటల్‌లో జి - 20 స్టార్టప్ ఎంగేజ్‌మెంట్ గ్రూపు సమావేశాలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హాజరుఅయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టార్టప్ సదస్సుకు భారతదేశం సరైన వేదికఅన్నారు., భారతదేశంలో 85వేల రిజిస్ట్రర్ స్టార్టప్ కంపెనీలు ఉన్నాయని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్టప్ ఏకోసిస్టం భారత్ సొంతం అన్నారు. దేశంలో 350 బిలియన్ డాలర్ల విలువ చేసే వందకుపైగా స్టార్టప్స్ ఉన్నాయని, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద యూనికార్న్ వ్యవస్థగా భారతదేశం నిలిచిందన్నారు. గత కొంత కాలంగా ఈ రంగంలో సాధిస్తున్న విజయాలకు ఒక ఉదాహరణ అన్నారు. భారతదేశానికి యువ జనాభయే బలమైన ఆస్తి అన్నారు. దేశ యువత తమ శక్తి సామర్థ్యాలను సద్వినియోగపరుస్తూ, దేశ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చేందుకు వినూత్నమైన ఆలోచనలతో ముందుకెళ్తుందన్నారు. సరికొత్త సాంకేతికతతో, సృజనాత్మకమైన ఐడియాలతో పాటు చిత్తశుద్ధితో మన యువత చేస్తున్న కృషి కారణంగానే ఈ రోజు భారతదేశం స్టార్టప్‌ల రంగంలో ప్రపంచంలో తన కంటూ సుస్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకుందన్నారు.

భారతయువతను ప్రోత్సహించేందుకు స్టార్టప్‌లరంగానికి మరింత చేయూతనందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఫండ్ ఆఫ్ ఫండ్స్ ఫర్ స్టార్టప్స్, స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీం వంటి పథకాలను తీసుకుని వచ్చిందన్నారు. భారతదేశంలో విదేశీ పెట్టుబడులు పెరగడం కూడా స్టార్టప్‌లకు ప్రోత్సాహకరంగా ఉందన్నారు. భారతదేశంలో రాజకీయ, ఆర్థిక స్థిరత్వంలో కారణంగా మరిన్ని ఎఫ్‌డిఐలు వస్తున్నా ≫2





HYDERABAD: MADHAPUR: GEM: 9912458000 | KHARMANGHAT: KALYANI MOTORS: 9100102750 | HIMAYATNAGAR: MITHRA: 9949213607 | MEDIPALLY: MITHRA: 7799886249 | NACHARAM: 7386780127 | SOMAJIGUDA: RKS: 9848866685 | MALAKPET: 9866819121 | KUSHAIGUDA: 7799779999 | KOMPALLY: 9553395533 | BACHUPALLY: SAI SERVICE: 7331144960 | GACHIBOWLI: JAYABHERI AUTOMOTIVES: 7799758228, VARUN: 9581173737 | VANASTHALIPURAM: VARUN: 7799900091 | BEGUMPET: 9052552525 | MADHINAGUDA: 9052225052 | HABSIGUDA: 9154903697 | B.N. REDDY NAGAR: VARUN: 9985611132 | SERILINGAMPALLY: PAVAN MOTORS: 7981789884 | SHAMSHABAD: ADARSHA AUTOMOTIVE: 9703492222 | TRIMULGHERRY: ACER: 9154073240 | OLD ALWAL: ADARSHA AUTOWORLD: 7989000879 | SECUNDERABAD: AUTOFIN: 8885040011 | KARIMNAGAR: VARUN MOTORS: 9640248417, ADARSHA AUTOMOTIVES: 7799784428, ADARSHA AUTOWORLD: 7337442380 | WARANGAL: WIN MOTORS: 9160170946, ADARSHA AUTO WORLD: 8121008962, ADARSHA AUTOMOTIVES: 8886236633 | NALGONDA: PAVAN MOTOR: 8790902165 | NIZAMABAD: VARUN MOTOR: 8886622323 | MAHABUBNAGAR: SRI JAYARAMA MOTOR: 8096990091.



శనివారం రాజస్థాన్‌లోని భిల్వారాలో దేవనారాయణజీ అవతరణ్ మహోత్సవ్‌లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు జరిపిన ప్రధాని మోదీ

# తారకరత్న పరిస్థితి అత్యంత విషమం

## నారాయణ హృదయాలయలో అత్యవసర చికిత్స

## బెంగళూరు చేరిన చంద్రబాబు, బాలకృష్ణ



**కుప్పం, జనవరి 28 ప్రభాతవార్త :** సినీ నటుడు తారకరత్న పరిస్థితి విషమకరంగా ఉన్నట్లు బెంగళూరు నారాయణ హృదయాలయ వైద్య బృందం శనివారం హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. కాగా శనివారం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తన సతీమణి భువనేశ్వరితో సహా హుటాహుటిన బెంగళూరుకు చేరుకుని తారకరత్న ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా తారకరత్న గుండెపోటుకు గురైన విషయం విదితమే. ఎడమవైపు రక్తనాళాలు 90శాతం క్లాట్ కావడంతో శుక్రవారం రాత్రి నారాయణ హృదయా లయ వైద్య బృందం కుప్పం పిఇఎస్‌కు హుటాహుటిన వచ్చి పరిశీలించారు. అనంతరం హిందూపురం ఎమ్మెల్యే, నటుడు బాలకృష్ణ, తారకరత్న భార్య అలేఖ్యరెడ్డి, కుటుంబీకులు సూచనలతో తారకరత్నను బెంగళూరు నారాయణ హృదయాలకు రాత్రి ఒంటి గంట ప్రాంతంలో అంబులెన్స్‌లో తరలించారు. తారకరత్న కుటుంబం అంబులెన్స్‌లోనే బెంగళూరు చేరుకోగా బాలకృష్ణ శనివారం ఉదయం ప్రత్యేక చాపర్‌లో బెంగళూరు చేరుకున్నారు. కాగా ప్రస్తుతానికి అయితే తారకరత్న ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉన్నట్లు నారాయణ హృదయాలయ వైద్యులు నిర్ధారించారు. తీవ్రమైన గుండెపోటు రావడంతో ఇలా జరిగిందన్నారు. మరికొన్ని రోజులు అత్యవసర వైద్య సేవలను గుండెవైద్య నిపుణులచే అందించడం జరుగుతుందన్నారు. కాగా తారక రత్న ఆరోగ్యంపై తెలుగుదేశం పార్టీ అధినేత బెంగళూరులో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతానికి తారకరత్నను ఐసియులోనే ఉంచి చికిత్స అందిస్తున్నారన్నారు. కోలుకునేందుకు కొంత సమయం పడుతుందని వైద్యులు పేర్కొన్నట్లు తెలిపారు. తారకరత్న త్వరగా కోలుకోవాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నా.. కోలుకుంటారు అని చంద్రబాబు పేర్కొన్నారు. తారకరత్న కుటుంబానికి ధైర్యం చెప్పారు. కాగా నందమూరి కుటుంబీకులు మోహన్‌కృష్ణ, పురంధేశ్వరి, సుహాసినిలు నారాయణ హృదయాలవైద్యులతో చర్చించారు. కాగా ఎక్మో ద్వారా తారకరత్నకు కృత్రిమ శ్వాస అందిస్తున్నారని సోమవారం మరిన్ని వైద్య పరీక్షలు నిర్వహించనున్నారని సమాచారం. శనివారం రాత్రి నటుడు జూనియర్ ఎన్టీఆర్ సైతం బెంగళూరుకు రానున్నట్లు తెలిసింది.

# మా అసెంబ్లీ అదేబాట

≫ రూపంలో వెళుతున్న నిధుల కంటే కేంద్రం తిరిగి రాష్ట్రానికి ఇచ్చేది తక్కువ అని, ఈ విషయం తప్పు అని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. వచ్చే నెలలో కేంద్రం ప్రవేశపెట్టే బడ్జెట్‌లోనైనా తెలంగాణకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. బడ్జెట్‌లో పెద్దల కోసం కాకుండా పేదల సంక్షేమం కోసం నిధులు ఇవ్వాలని సూచించారు. ఎకరానికి 5 వేల రూపాయలు, ప్రతి పంటకు 5 వేల చొప్పున ఆర్థిక సహాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నెల రోజుల్లో ఐటీ హబ్, న్యాక్ భవనాన్ని ప్రారంభిస్తున్నామని, జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం 936 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని ఆయన అన్నారు. పన్నుల రూపంలో రాష్ట్రం రూపాయి ఇస్తే కేంద్రం నుంచి తిరిగి 46 రూపాయలు వస్తున్నాయని ఆయన వివరించారు. రైతుల కోసం నిరంతరం శ్రమించేది కెసిఆర్ ప్రభుత్వమని అన్నారు. రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డును మంజూరు చేయాలని, కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులలో ఒక దానికి జాతీయ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. నష్టాల్లో ఉన్న సంస్థలను జాతీయం చేస్తూ లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని ఆరోపించారు. దేశం మొత్తానికి ఉచిత విద్యుత్ ఇస్తే ఏటా లక్షల 45 వేల కోట్లు ఖర్చు అవుతుందని ఆయన తెలిపారు. దీనికి మోడీ ససేమిరా అంటూనే బడాబాబులకు 12 లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేశారని ఆయన అన్నారు. నిజామాబాద్ ఎంపిగా గెలిచిన అర్వింద్ ఈ నాలుగేళ్లలో ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని ఆరోపించారు. ఎంపి అర్వింద్ పెద్దాయన కుమారుడని గౌరవిస్తున్నామని, నిధులు తీసుకురాకుండా, హామీలను అమలు చేయ కుండా ఇష్టారాజ్యంగా మాట్లాడితే తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. దమ్ముంటే మా కంటే ఎక్కువ నిధులు తీసుకువచ్చి పనిచేసి చూపించాలని ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి కెటిఆర్‌తో పాటు మరో మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఎంపి సురేష్‌రెడ్డి, ఎమ్మెల్యే గణేష్ గుప్తా, జీవన్‌రెడ్డి, షకీల్, బాజిరెడ్డి, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# భారత్ కీలకం

≫యన్నారు. దీని కారణంగా వచ్చే 25 సంవత్సరాలలో భారతదేశంలో స్టార్టప్‌లు మరింతగా వృద్ధి చెంది, భారతదేశ జిడిపి కీలకం అవుతాయని అన్నారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ నినాదంతో అందరికి అభివృద్ధి ఫలాలు అందించేందుకు డిజిటల్ మౌలికవసతుల కల్పనకు, డీ కార్బనైజేషన్ తదితర ప్రక్రియలపై ప్రత్యేక విధానతో భారత స్టాప్టర్‌లు పనిచేస్తున్నాయన్నారు. గడిచిన ఏడు సంవత్సరాలలో భారతదేశ గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 41 స్థానాలను మెరుగుపరుచుకుందన్నారు. జీ -20 సదస్సు కోసం ఎంచుకున్న థీమ్ కూడా బాగుందని, ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యతుగా నిర్ణయించడం బాగుందన్నారు. జి 20 దేశాల సదస్సు కోసం వస్తున్న వివిధ దేశాల ప్రతినిధులు, సమావేశ కేంద్రాల సమీపం లోని పర్యాటక కేంద్రాలను సందర్శించాలని కిషన్‌రెడ్డి సూచించారు. స్టార్టప్ కంపెనీల అభివృద్దే అజెండా రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో జీ 20 దేశాల ప్రతినిధులు, తొమ్మిది దేశాల ప్రత్యేక ఆహ్వానితులు, వివిధ అంతర్జాతీయ స్టార్టప్ సంస్థలు పాల్గొన్నాయి.

# డిఎస్పీల బదిలీ

≫ సిసిఎస్ ఎసిపిగా దామోదర్‌రెడ్డి మీర్‌చౌక్‌కు, ఇంటెలిజెన్స్ డిఎస్‌పీ మహమూద్ గౌస్ సంతోష్‌నగర్ ఏసీపీగా బదిలీ అయ్యారు. రుద్ర భాస్కర్ ఏసీపీగా పదోన్నతి పొంది చార్మినార్‌కు బదిలీ అయ్యారు. సిఐడి డిఎస్‌పి శ్యామ్ సుందర్ మలక్‌పేట్ ఏసీపీగా, సిసిఎస్ ఏసీపీ ఎస్.మోహన్‌కుమార్ పంజాగుట్టకు బదిలీ అయ్యారు. పంజాగుట్ట ఏసీపీ పివి గణేశ్ బదిలీ అయ్యారు. కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీగా ధనలక్ష్మీ నియమితులయ్యారు. ఇంకా పలువురు డిఎస్పీలకు,ఎస్పీలకు స్థానచలనం చేసి వారికి ఎక్కడా పోస్టింగ్‌లు ఇవ్వలేదు. ఇటీవలే రాష్ట్రంలో 91 మంది ఐపిఎస్ అధికారులను బదిలీ చేసిన విషయం తెలిసిందే.



కూల్చిన ఆలయాన్ని పరిశీలిస్తున్న ఆదివాసీ నాయకులు

# భగ్గుమన్న ఆదివాసీలు

≫ సస్పెండ్ చేయాలని కిందిస్థాయి సిబ్బందితో సారలమ్మ గుడిని కూలగొట్టారని అన్నారు. బీట్ అధికారిపై చర్య తీసుకోవాలని కోరారు. ఆదివాసీలు చేపట్టిన రాస్తారోకోతో వాహనాలు నిలిచిపోయాయి. పసరా సిఐ శంకర్, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నట్లు ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి అరుణ్‌కుమార్, సర్పంచ్ ఇర్పా సునీల్‌దొర, ఉద్యోగులసంఘం రాష్ట్ర నాయకులు మంకిడి బుచ్చయ్య, మేడారం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లచ్చు పటేల్, రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి, మేడారం జాతర చైర్మన్ కొర్నిబెల్లి శివయ్య, కొర్నిబెల్లి గణేష్, జిసిసి డైరెక్టర్ పులుసం పురుషోత్తం, బిర్సా ముండా స్టేట్ డైరెక్టర్ పాక నర్సింగారావు, తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు మల్లెల రామారావు, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బొల్లు దేవేందర్, పాకా సాంబయ్య, యూత్ కమిటీ సభ్యులు మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**సారలమ్మ గుడిని కట్టించకపోతే ప్రతి దాడులు**

కూలగొట్టిన సారలమ్మ గుడిని తిరిగి కట్టించకపోతే ప్రతిదాడులు చేయాల్సి వస్తాయని గిరిజన సంఘ నాయకులు హెచ్చరించారు. రాస్తారోకో విరమించిన అనంతరం గిరిజన సంఘాల నాయకులు, గ్రామస్తులు పోలీసు అధికారులతో కలిసి గుడి వద్దకు చేరుకుని పరిశీలించారు. సిఐ శంకర్, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావులకు విషయాన్ని వివరించారు. 80 సంవత్సరాల క్రితమే ఈ ఆలయం అడవిలో కట్టించారని పోలీసు అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, గుడిని కూలగొట్టి బూట్లతో గుడి అడుగు భాగాన గల సిమెంట్ ఇటుకలపై తిరగడం కనిపిస్తుందని, ఇంత దారుణంగా చేస్తారని అనుకోలేదన్నారు. అంతా బాగుండాలనే కోరుకునే సారలమ్మ దేవత గుడిని ధ్వంసం చేసిన వాళ్లకు వదిలి పెట్టేది లేదన్నారు.

**శాంతింపజేసిన పోలీసు అధికారులు**

మండిపడుతూ రాస్తారోకో చేస్తున్న ఆదివాసీలను శాంతించమని, సమస్యను పరిష్కరించుటకు తాము కూడా సహకరిస్తామని, పసరా సిఐ శంకర్, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు అన్నారు. అటవీ శాఖ వాళ్లది తప్పిదమే .. వాళ్లను ఒప్పుకునే మాట్లాడుకుందామన్నారు. దీంతో రాస్తారోకో చేస్తున్న ఆదివాసీ సంఘాలు, గ్రామస్తులు ధర్నాను విరమించారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# 8 వేలకు పెంపు!

≫ ఆహార, ఎరువుల సబ్సిడీ భారం కావడంతో 2023-24 బడ్జెట్‌లో సబ్సిడీలను తగ్గించనున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనాల ప్రకారం ఎరువుల సబ్సిడీ 2.3 లక్షల కోట్ల రూపాయల నుండి 2.5 లక్షల కోట్ల రూపాయలకు పెరగనుంది. ఇందులో భాగంగా ఎరువుల సబ్సిడీపై ఖర్చు దాదాపు 1.4 లక్షల కోట్ల రూపాయలకు తగ్గే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.

సాధారణ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎరువులు, వ్యవసాయ రసాయనాలపై కేంద్రం అధిక ఇన్‌పుట్ సబ్సిడీని అందించే అవకాశాలు కూడా లేకపోలేదని అంటున్నాయి. అదే విధంగా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రస్తుతం రైతులకు అందిస్తున్న వ్యవసాయ పెట్టుబడి సాయం 6 వేల రూపాయలను 8 వేల రూపాయలకు పెంచవచ్చునే చర్చలు జరుగుతు న్నాయి. ఈ సాయాన్ని రెట్టింపు చేయాలనే సూచనలు ఉన్నప్పటికీ ఆదాయ, వ్యయాలను అరికట్టడం, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను అరికట్టడం అనేది సవాళ్లతో కూడుకుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని పిఎం కిసాన్ సాయాన్ని మరో రెండు వేల రూపాయలకు పెంచే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి.

ఒక్కో రైతుకు 2 వేల రూపాయలు పెంచడం వల్ల కేంద్రానికి ఏటా దాదాపు 22 వేల కోట్ల రూపాయల మేర అదనపు వ్యయం అవుతుందని లెక్కకడుతున్నారు. అదేవిధంగా వ్యవసాయం చేస్తున్న రైతాంగానికి అధిక రుణం అందించేందుకు కేంద్రం ప్రాధాన్యతనిస్తోంది. ఇందులో భాగంగా 2022-23 వార్షిక అంచనా బడ్జెట్‌లో 18 లక్షల కోట్ల రూపాయలను కేటాయించింది. కొత్త బడ్జెట్‌లో కూడా దీన్ని 20 లక్షల కోట్ల రూపాయలకు చేయచ్చనే అంచనాలు ఉన్నాయి.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:28/01/23

DAY - SINGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 867192
2nd Prize Rs.7000/- 73102
3rd Prize Rs.3500/-
20882 31774 39943 43725 46835
49165 49225 76054 87356 88291
4th Prize Rs.200/-
0076 1153 1322 3042 3855 4809 7201
7535 7743 8828
5th Prize Rs.100/-
0323 1876 2995 4016 4110 4248 5457
5588 8522 9020
6th Prize Rs.50/-
0404 1994 3426 4824 6320 7204 8793
0602 2004 3447 4883 6340 7359 9075
0661 2077 3460 4943 6343 7424 9103
0793 2259 3582 5047 6429 7437 9473
1072 2328 3698 5078 6432 7460 9521
1086 2443 3720 5123 6538 7513 9605
1093 2597 3741 5346 6547 7704 9674
1227 2755 3767 5637 6684 7776 9879
1432 2797 4115 5730 6690 7794 9880
1516 2869 4154 5742 6703 7905 9896
1588 2896 4287 5871 6849 7979
1608 3094 4398 5975 6889 8034
1867 3312 4546 5990 6895 8348
1981 3325 4675 6108 6956 8634
1988 3358 4782 6303 7134 8789

DAY - KUIL SERIES Dr No:171
1st Prize Rs.100000/- 193584
2nd Prize Rs.7000/- 55271
3rd Prize Rs.3500/-
01009 03707 12765 35950 56269
74331 85733 87383 87559 97908
4th Prize Rs.200/-
0113 0235 0950 2128 2473 3791 4364
5808 6233 6311
5th Prize Rs.100/-
0297 2525 2974 3455 3700 4688 5489
6364 7880 9564
6th Prize Rs.50/-
0035 1865 3520 4818 6804 8123 9319
0337 1890 3560 4902 6921 8283 9389
0643 2016 3568 5019 7033 8308 9417
0762 2033 3626 5131 7068 8391 9481
0782 2039 3630 5231 7132 8434 9494
0860 2228 3688 5677 7151 8605 9516
1071 2283 3890 5683 7164 8783 9582
1130 2328 3980 6046 7327 8817 9624
1147 2358 4058 6176 7372 8826 9647
1354 2785 4061 6222 7431 8855 9971
1540 2834 4130 6227 7498 9042
1568 2850 4288 6338 7503 9076
1647 3079 4438 6434 7529 9096
1671 3297 4571 6482 7971 9199
1791 3491 4734 6570 8075 9235

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:28/01/23

DAY - ROSA SERIES Dr No:171
1st Prize Rs.100000/- 663473
2nd Prize Rs.7000/- 17770
3rd Prize Rs.3500/-
14811 26950 44401 47276 64751
68020 68352 77599 95698 98047
4th Prize Rs.200/-
1419 1872 2552 3908 5755 6623 6794
6906 6995 9045
5th Prize Rs.100/-
0124 0138 3617 4408 4938 5766 6229
8032 9112 9471
6th Prize Rs.50/-
0170 1469 2938 4221 6084 7279 8584
0179 1785 3042 4243 6227 7521 8595
0343 1878 3136 4276 6259 7636 8636
0374 1968 3150 4613 6496 7644 8732
0458 2061 3195 4810 6592 7651 8976
0468 2090 3292 4893 6761 7768 9199
0533 2194 3294 4896 6775 7788 9507
0558 2269 3598 5017 6797 7911 9673
0620 2459 3710 5080 6853 7990 9811
0662 2503 3747 5090 6890 8149 9903
0783 2607 3889 5207 6936 8269
1043 2672 3970 5328 6966 8273
1112 2736 3977 5500 7031 8370
1156 2844 3986 5892 7234 8490
1316 2896 4129 5997 7241 8542

DAY - DEAR SERIES Dr No:171
1st Prize Rs.100000/- 174566
2nd Prize Rs.7000/- 27734
3rd Prize Rs.3500/-
08922 18100 21757 22729 23045
24134 25534 37324 42783 43655
4th Prize Rs.200/-
0909 1322 1784 2169 2487 3413 4066
4093 5007 8339
5th Prize Rs.100/-
0753 1031 2357 2911 3180 4919 5854
6173 8329 8799
6th Prize Rs.50/-
0040 1989 2878 3926 5744 7413 9282
0062 1996 3004 3999 5794 7503 9385
0275 2011 3270 4018 6081 7530 9500
0399 2021 3399 4164 6233 7722 9619
0654 2111 3425 4167 6287 7819 9682
0793 2124 3438 4186 6324 7833 9843
0912 2281 3649 4269 6496 7963 9857
0988 2323 3661 4310 6567 8090 9863
1007 2430 3666 4537 6613 8258 9892
1315 2489 3707 4855 6811 8562 9951
1321 2622 3750 5140 7012 8580
1498 2577 3755 5223 7017 8803
1699 2818 3770 5297 7044 8854
1734 2828 3783 5337 7069 8930
1824 2829 3870 5543 7404 9180

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:28/01/23

DAY - THANGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 738857
2nd Prize Rs.7000/- 50757
3rd Prize Rs.3500/-
32118 44914 50928 51011 59826
64883 75394 75739 86322 99207
4th Prize Rs.200/-
0882 1646 1808 2259 2272 4669 6380
8639 9576 9928
5th Prize Rs.100/-
2688 3045 4831 5518 6525 6762 7613
9069 9379 9851
6th Prize Rs.50/-
0000 1375 2893 4392 6040 7999 9097
0118 1381 3162 4718 6187 8093 9345
0125 1383 3163 4762 6674 8120 9394
0298 1616 3173 4948 6792 8165 9451
0337 1661 3261 5057 6884 8252 9505
0372 1710 3271 5058 6955 8398 9517
0397 1908 3414 5068 7136 8431 9661
0598 1924 3553 5129 7537 8433 9677
0670 1988 3576 5163 7626 8520 9681
0911 2104 3774 5268 7686 8574 9716
1012 2222 3853 5393 7740 8745
1070 2418 4037 5398 7783 8828
1115 2532 4073 5555 7860 8963
1174 2773 4258 5616 7875 9074
1213 2850 4355 6035 7900 9079

DAY - VAIRAM SERIES Dr No:30
1st Prize Rs.50000/- 923849
2nd Prize Rs.7000/- 28494
3rd Prize Rs.3500/-
06138 14024 29794 35674 73724
75176 75503 85814 90015 93519
4th Prize Rs.200/-
0125 1424 2864 3545 4187 4230 4680
5830 7572 9720
5th Prize Rs.100/-
2465 2548 3830 4490 5402 5616 8541
9044 9918 9933
6th Prize Rs.50/-
0060 1930 3957 5787 6988 7875 8783
0144 1943 3976 5809 7099 8010 8800
0151 2075 4196 6280 7149 8025 8852
0419 2317 4485 6359 7164 8042 8939
0485 2368 4785 6406 7183 8184 9329
0522 2446 4823 6537 7287 8189 9401
0932 2492 4844 6630 7551 8219 9625
1199 2624 4911 6650 7555 8299 9650
1314 2669 4920 6660 7667 8326 9782
1429 3087 4951 6755 7749 8422 9906
1470 3259 5013 6771 7767 8467
1476 3319 5030 6796 7771 8501
1566 3618 5069 6845 7777 8527
1609 3712 5157 6926 7847 8549
1779 3897 5570 6985 7851 8627

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:28/01/23

DAY - NALLANERAM SERIES Dr No:171
1st Prize Rs.50000/- 627186
2nd Prize Rs.7000/- 87290
3rd Prize Rs.3500/-
03019 25816 27643 39210 40559
47630 77558 85910 93131 97246
4th Prize Rs.200/-
1442 1912 2473 3295 4695 4880 7732
7920 9381 9578
5th Prize Rs.100/-
0103 0249 0869 2232 3233 4676 5006
7921 8317 9733
6th Prize Rs.50/-
0035 1049 3091 4785 6077 7537 9046
0105 1132 3160 4810 6263 7628 9108
0123 1726 3196 5015 6308 7942 9275
0152 1771 3236 5037 6316 7983 9379
0192 1795 3438 5241 6337 8022 9422
0286 1858 3508 5366 6413 8123 9440
0310 1981 3555 5601 6417 8167 9752
0455 2389 3653 5626 6617 8190 9805
0538 2391 3985 5723 6629 8272 9854
0574 2429 4071 5759 6690 8388 9989
0651 2545 4090 5808 6733 8567
0680 2630 4138 5924 6761 8579
0848 2641 4172 5975 6841 8580
0860 2677 4619 6007 7026 8832
1027 2913 4704 6012 7359 8940

DAY - MANI SERIES Dr No:30
1st Prize Rs.50000/- 538709
2nd Prize Rs.7000/- 20323
3rd Prize Rs.3500/-
17295 19232 32863 60523 65469
71281 82766 90304 91012 96488
4th Prize Rs.200/-
0781 0985 0999 1698 2516 2644 3475
3775 6367 9834
5th Prize Rs.100/-
0794 1077 1487 1910 2279 3998 4792
5128 6346 7895
6th Prize Rs.50/-
0027 0957 3073 4812 6204 7824 9048
0037 1090 3245 4813 6630 7826 9212
0064 1157 3296 4907 7012 7911 9229
0080 1234 3725 4964 7014 7996 9270
0146 1284 3776 4978 7056 8031 9400
0186 1310 3867 5097 7207 8046 9660
0272 1374 3917 5222 7220 8083 9672
0330 1441 3923 5364 7246 8244 9673
0437 1552 4251 5545 7403 8285 9694
0752 1553 4257 5662 7492 8481 9802
0798 1633 4356 5707 7585 8729
0799 1704 4380 5767 7649 8848
0830 2003 4443 6028 7706 8913
0874 2222 4497 6035 7720 8957
0929 2381 4741 6175 7752 8958

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:28/01/23

DAY - KUMARAN SERIES Dr No:171
1st Prize Rs.50000/- 829328
2nd Prize Rs.7000/- 46749
3rd Prize Rs.3500/-
25469 38991 39668 43194 60608
63647 66015 66103 68662 73190
4th Prize Rs.200/-
1555 1639 1692 2867 3862 3864 6312
6846 9500 9572
5th Prize Rs.100/-
1932 2217 2385 5553 5662 6046 6963
8287 8668 9746
6th Prize Rs.50/-
0041 1197 2525 4436 5713 7260 8970
0265 1331 2881 4472 5726 7345 8999
0281 1393 3043 4530 5751 7370 9138
0283 1412 3225 4562 5926 7542 9207
0305 1455 3229 4639 6044 7641 9349
0395 1576 3287 4752 6109 7665 9350
0517 1672 3376 4876 6135 7691 9467
0659 1678 3459 5029 6156 7844 9578
0867 1931 3473 5108 6428 8062 9692
0944 2139 3519 5315 6473 8098 9897
0947 2176 3602 5407 6624 8155
0993 2305 3906 5464 6873 8335
1046 2311 3916 5531 7001 8489
1109 2443 4021 5558 7131 8745
1142 2448 4040 5678 7228 8861

DAY - VISHNU SERIES Dr No:171
1st Prize Rs.50000/- 178321
2nd Prize Rs.7000/- 63660
3rd Prize Rs.3500/-
10991 13973 24788 46761 51636
74953 78646 79314 98404 98461
4th Prize Rs.200/-
1731 2005 2282 2871 3529 3975 5074
6895 7081 8110
5th Prize Rs.100/-
0087 2145 2254 4051 5896 6592 7392
7628 8194 8472
6th Prize Rs.50/-
0065 1285 3020 4127 4937 6735 9150
0110 1445 3058 4135 4956 6760 9316
0141 1472 3060 4180 5031 6908 9498
0244 1529 3167 4281 5253 7174 9530
0246 1587 3204 4287 5391 7296 9630
0342 2071 3334 4297 5400 7400 9714
0492 2235 3366 4317 5652 7771 9724
0518 2420 3377 4414 5845 8348 9759
0621 2423 3790 4517 6094 8597 9902
0701 2442 3879 4628 6348 8608 9919
0950 2481 3904 4743 6376 8824
1039 2517 4014 4745 6408 8890
1117 2578 4050 4810 6521 8989
1158 2674 4072 4891 6560 9011
1180 3010 4125 4932 6618 9140

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:28/01/23

SWARNALAXMI SERIES Dr No:171
1st Prize Rs.50000/- 859408
2nd Prize Rs.7000/- 94810
3rd Prize Rs.3500/-
15315 26406 37501 48639 59780
61849 72871 82107 83595 94248
4th Prize Rs.200/-
0290 1770 3019 6149 6250 7063 7717
8451 9434 9889
5th Prize Rs.100/-
1508 3925 4592 5293 5333 6056 7271
8311 8931 9365
6th Prize Rs.50/-
0175 1783 2700 4354 5927 7443 9064
0272 1883 2813 4392 5966 7625 9084
0302 2002 3120 4399 6001 7734 9168
0310 2139 3124 4619 6066 7763 9247
0404 2198 3140 4665 6097 7810 9506
0428 2292 3461 4855 6154 7968 9544
0548 2295 3473 4894 6231 8161 9659
0873 2344 3624 4979 6237 8629 9711
1012 2506 3765 5035 6283 8660 9853
1137 2515 3803 5181 6377 8695 9991
1147 2518 4038 5195 6438 8791
1261 2533 4107 5281 6633 8920
1306 2541 4137 5526 6653 8928
1315 2549 4307 5558 6692 8966
1349 2620 4328 5893 7122 8968

DAY - LION SERIES Dr No:30
1st Prize Rs.50000/- 469206
2nd Prize Rs.7000/- 71538
3rd Prize Rs.3500/-
14157 25402 36491 47501 58510
69720 71931 82429 82984 93657
4th Prize Rs.200/-
0026 4692 4711 5137 5740 6344 6378
6441 9590 9729
5th Prize Rs.100/-
0430 3259 6229 6534 6652 7453 8330
8420 8884 9491
6th Prize Rs.50/-
0077 1445 2928 4998 6494 7667 9103
0085 1499 3181 5058 6549 7745 9129
0350 1526 3408 5131 6658 7875 9216
0404 1645 3412 5223 6709 7895 9254
0557 1808 3479 5375 6915 8105 9311
0683 1824 3550 5382 6933 8115 9576
0713 1863 3836 5718 7089 8153 9586
0720 1915 3925 5815 7128 8165 9609
1000 2037 4081 5906 7145 8380 9789
1114 2249 4321 6076 7159 8425 9878
1246 2331 4356 6191 7231 8820
1308 2463 4690 6343 7294 8821
1327 2464 4798 6354 7400 8966
1364 2813 4848 6428 7513 9037
1422 2865 4855 6492 7523 9080

## 'వాల్తేరు వీరయ్య' విజయోత్సవ వేడుకలో తొక్కిసలాట

హనుమకొండ, జనవరి 28: చిరంజీవి నటించిన 'వాల్తేరు వీరయ్య' విజయోత్సవ వేడుకలో తొక్కిసలాట జరిగి పలువురు గాయపడ్డారు. సంక్రాంతికి విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడంతో శనివారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్స్‌లో విజయోత్సవ వేడుక నిర్వహించారు. చిరంజీవి అభిమానులు ఒక్క సారిగా గేటువద్ద ఒకరినొకరు తోసుకుంటూ రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈసందర్భంగా పోలీసులకూ, చిరంజీవి అభిమానులకూ మధ్య కూడా తోపులాట జరిగిందని సమాచారం.

# సుదీర్ఘ విచారణ

≫ రులు తనకు 160 సిఆర్‌పిసి నోటీసు ఇవ్వడంతో విచారణకు వచ్చానని, ఈ క్రమంలో అధికారులు అనేక అంశాలపై ప్రశ్నించారని, ఇందులో తనకు తెలిసిన అంశాలపై సమాధానాలు చెప్పానని తెలిపారు. వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణ పారదర్శకంగా జరగాలని తాను కోరానని, అవసరం అయితే మరోసారి విచారణకు హాజరు కావాల్సి వుంటుందని సిబిఐ అధికారులు వెల్లడించారని, దానికి తాను సిద్ధంగా వున్నట్లు చెప్పానని ఆయన తెలిపారు. సిబిఐ అధికారుల సందేహాలను తాను నివృత్తి చేశానని ఆయన తెలిపారు. ఈ కేసులో తన విచారణకు సంబంధించి ప్రజలకు అన్ని వివరాలు తెలియజేయాలనే కారణంగా ఆడియో, వీడియో అనుమతిని కోరారని, అందుకు సిబిఐ అధికారులు అనుమతించలేదని ఆయన తెలిపారు. కాగా వివేకాంద రెడ్డి హత్య కేసును కొందరు కావాలనే తప్పుదోవ పట్టిస్తున్నారని, వాస్తవాలను వక్రీకరిస్తున్నారని అవినాష్ రెడ్డి తెలిపారు. విచారణకు సంబంధించిన అంశాలను తాను బహిర్గతం చేయలేనని ఆయన వెల్లడించారు. అంతకు ముందు అవినాష్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని లోటస్ పాండ్‌లో వున్న వై.ఎస్ సతీమణి విజయమ్మను కలిశారు. విజయమ్మతో భేటీ అయిన తరువాతే అవినాష్ రెడ్డి సిబిఐ కార్యాలయానికి విచారణకు హాజరయ్యారు. ఈకేసులో ఇప్పటికే 248 మంది వాంగ్మూలాన్ని సిబిఐ అధికారులు సేకరించడం విదితమే. ఈ వాంగ్మూలం ఆధారంగా సిబిఐ అధికారులు తాజాగా అవినాష్ రెడ్డిని విచారించారని తెలిసింది. 2019 మార్చి నెలలో జరిగిన వివేకానంద రెడ్డి హత్య అప్పట్లో సంచలనం రేపింది. మొదట ఈ కేసును ఎపి పోలీసులు విచారించగా ఆ తరువాత సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సిబిఐ చేబట్టింది. ఈ కే సులో అవినాష్ రెడ్డిపై ఆరోపణలు వచ్చినా ఆయనను ఇప్పటి వరకు విచారణకు పిలువలేదు. తొలిసారిగా సిబిఐ ఆయన్ను విచారించింది. మరోవైపు అవినాష్‌రెడ్డి విచారణ సందర్భంగా వైఎస్సార్సీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సిబిఐ కార్యాలయానికి రావడంతో అక్కడ్డ ఎలాంటి ఉద్రిక్తలు తలెత్తకుండా వుండేందుకు పోలీసులను మొహరించారు. స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలను కూడా మొహరించారు. విచారణ తరువాత అవినాష్ రెడ్డి వెళ్లిపోగా ఆయనతో పాటు కార్యకర్తలు తరలివెళ్లారు.

**మరో ఐదుగురిరి సిబిఐ తాఖీదులు, ఫిబ్రవరి 10న విచారణకు రావాలని ఆదేశం**

ఇదిలావుండగా వివేకానంద రెడ్డి హత్య కేసులో మరో ఐదుగురికి సిబిఐ అధికారులు తాజాగా తాఖీదులు జారీ చేశారు. ఈ కేసులో ఇప్పటికే నిందితులుగా వున్న ఉమాశంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి, శివశంకర్ రెడ్డిలకు సిబిఐ తాఖీదులు జారీ చేసింది. వీరిని ఫిబ్రవరి 10వ తేదీన కోఠిలోని సిబిఐ కార్యాలయానికి విచారణకు రావాలని ఆదేశించారు.

# మొఘల్ గార్డెన్స్ .. ఇక 'అమృత్ ఉద్యాన్'

≫ ఇకపై సరికొత్త నామధేయంతో కొనసాగనున్న ఈ ఉద్యానవనాన్ని ద్రౌపది ముర్ము రేపు ప్రారంభించనున్నారు. కాగా ప్రజల సందర్శన నిమిత్తం ఈ అమృత్ ఉద్యాన్‌ను జనవరి 31 నుంచి మార్చి 26 వరకు తెరిచి ఉంచుతారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఈ ఉద్యానవనం పూర్తిగా వికసించిన రంగురంగుల పువ్వులతో ఆహ్లాదకరంగా ఉంటుంది. 75 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగానే ఈ గార్డెన్స్‌ను అమృత్ ఉద్యాన్‌గా నామకరణంచేస్తున్నట్లు రాష్ట్రపతి ప్రెస్ అకాడమీ డిప్యూటి కార్యదర్శి నవికా గుప్తా తెలిపారు. శీతాకాలంలో ప్రతి ఏటా ఈగార్డెన్స్‌ను సందర్శకులకోసం తెరిచి ఉంచుతారు.

ఈ గార్డెన్‌ను ఎడ్విన్ ల్యూత్యేన్స్ డిజైన్‌చేసారు. 15 ఏకరాల్లో ఈ గార్డెన్‌ను విస్తరించారు. ముఘల్, ఇంగ్లీష్ పద్ధతుల్లో వీటిని పెంచుతున్నారు. ప్రధాన గార్డెన్ రెండు ఛానళ్లుగా ఉంటుంది. నలుగుమూలల గార్డెన్ వచ్చేవిధంగా ముఘల్ ల్యాండ్‌స్కేప్‌తో రూపొందింది. మొత్తం ఆరు లోటస్‌ఆకారంలోని ఫౌంటేన్లు నిరంతరం పనిచేస్తుంటాయి. ఈ ఉద్యానవనంలో 2500 రకాల దహిలియాస్, 120 రకాల గులాబీలు ఉంటాయి. ఆర్కిటెక్ట్ కెటి రవీంద్రన్ మాట్లాడుతూ ఈ ఉద్యానవం పేరు మార్చడం సహేతుకం కానేకాదని గార్డెన్‌ను పర్షియన్ స్టైల్‌లోరూపొందించామని అందుకే ముఘల్ గార్డెన్స్ అని పేరుపెట్టారన్నారు. ఎడ్వర్డ్ ల్యూథియేన్స్ వైస్‌రాయ్ హౌస్‌ను డిజైన్‌చేసారని, ఇపుడు ఆభవనాన్ని మనం రాష్ట్రపతిభవన్ అని పిలుస్తున్నా మన్నారు. ఈ భవనం మొత్తం ముఘల్ శైలి ఉట్టిపడుతుందని, ఆయన చెప్పారు.ఎపిజె కలాం, రామ్‌నాథ్‌కోవింద్‌కాలంలో మరిన్ని గార్డెన్స్‌ను అభివృద్ధిచేసారు. వీటిలో రెండు ఔషధ వనమూలికల గార్డెన్స్ ఉన్నాయి. బోన్సాయి గార్డెన్‌కూడాఉంది. రాష్ట్రపతి కలాం మణిపురితరహా మేఘోకుటీరాన్ని నిర్మించారు.

## వారం - వర్జ్యం

**29-1-2023 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
అష్టమి ఉ.01-49: భరణి రా.12-34
వర్జ్యం ఉ.09-57 ల 11-34
రా.కా.సా.4-30 – 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** వృథా కాలక్షేపం చేస్తారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**మిథునం:** ప్రముఖులను సందర్శిస్తారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** మీ శక్తి సామర్థ్యాలకు తగిన గుర్తింపు లభిస్తుంది. ఆకస్మిక గృహ ప్రాప్తి.

**సింహం:** దొర భయం పొంచి వుంది, విలువైన పత్రాల పట్ల అప్రమత్తత అవసరం.

**కన్య:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

**తుల:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ప్రముఖులతో పరిచయం.

**వృశ్చికం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనుస్సు:** అకారణంగా ఆందోళన చెందుతారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**మకరం:** ఉద్యోగులకు స్థాన చలనం. అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు.

**కుంభం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. ప్రముఖులతో పరిచయం.

**మీనం:** వ్యాపారులకు పోటీ అధికం. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయభారతి కాలనీ, హైదరాబాద్

## గవర్నర్‌కు కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

### లేదంటే రాష్ట్రపతి ముర్ముకు ఫిర్యాదు చేస్తాం: జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న గవర్నర్ తమిళిసైపై ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి చేసిన వాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని ఆయన వెంటనే గవర్నర్‌కు క్షమాపణ చెప్పాలని పలు బిసి సంఘాల డిమాండ్ చేశాయి. ఈ మేరకు శుక్రవారం బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గవర్నర్‌కు, బిఆర్ఎస్ నేతలకు భిన్నాభిప్రాయాలు ఉంటే విధానపరంగా, ప్రజా స్వామ్య యుతంగా మాట్లాడుకోవచ్చునని, అలాకాకుండా తీవ్రపదజాలంతో అత్యున్న తమైన రాజ్యాంగ పదవిని కూడా గౌరవించకుండా బిసి మహిళ అన్న చిన్నచూపుతో కౌశిక్‌రెడ్డి నోటి కొచ్చినట్లు మాట్లాడటం బాధాకరమన్నారు. ఇలాంటి వ్యక్తులకు పెద్దల సభలో ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడమే తప్ప న్నారు. అసభ్యంగా మాట్లాడి రెండు రోజులవుతున్నా తాను చేసిన వ్యాఖ్య లపై కౌశిక్‌రెడ్డి స్పందించకపోవడం, క్షమాపణ కోరకపోవడం తన నియంతృత్వ ఆధిపత్య పోకడను బయటపెట్టుకున్నాడని, ఇలాంటి వారిని మందలించి వారించాల్సిన బిఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం కనీసం వివరణ కోరక పోవడం చాలా సిగ్గుచేటు అన్నారు. రెండురోజుల్లో కౌశిక్‌రెడ్డి గవర్నర్‌కు, యావత్ మహిళా సమాజానికి క్షమాపణ చెప్పాలని, లేకుంటే కౌశిక్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలని రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. యువజన సంఘం అధ్యక్షుడు శ్యాం కురుమ, బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాటికొండ విక్రంగౌడ్, మహిళా సంఘం అధ్యక్షురాలు మణిమంజరి, కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి తదితరులు ఉన్నారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న జెఎసి ప్రతినిధులు

# సాగు నీరు పుష్కలం-తెలంగాణ సస్యశ్యామలం

- నీటిపారుదల రంగంలో సువర్ణాధ్యాయం
- దేశానికే దిక్సూచిగా రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** సాగునీటి రంగం అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళికలు దేశానికే దిక్సూచిగా నిలిచినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఒ ప్రకటనలో తెలిపింది.. 2014లో రాష్ట్ర అవతరణ తర్వాత సాగునీటి రంగానికి ఊతమిచ్చేందుకు ప్రభుత్వం సాహసోపేతమైన అనేక చర్యలు తీసుకుంది. ప్రభుత్వం సాగునీటి పారుదలకు అగ్రస్థానం ఇవ్వటంతో గత ఎనిమిదేళ్ళ వ్యవధిలో రాష్ట్ర నీటి పారుదల రంగం అత్యున్నత స్థితికి చేరింది. తెలంగాణ సస్యశ్యామలం కావాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చిరకాల వాంఛ నెరవేరటంలో ఎన్నో మైలురాళ్లున్నాయి నీటి ప్రాజెక్టుల రూపకల్పన, వాటిని నిర్దేశించిన వ్యవధిలో పూర్తి చేసేందుకు పడిన తపన అంతా ఇంతా కాదు. ఈ క్రమంలో ఎన్నో సమావేశాలు, కార్యశాలలు ముఖ్యమంత్రి ముందుండి నిర్వహించారు. సుదీర్ఘ యజ్ఞం అయిన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయటంలో పలు మేధోమథన సదస్సులకు రూపకల్పన చేసి శరవేగంగా నిర్మాణం పూర్తయ్యే వరకు వ్యూహాత్మక చర్యలు తీసుకొన్నారు. ఫలితంగా ప్రాజెక్టులన్నీ కూడా సరికొత్త రూపును సంతరించుకున్నాయి. అలాగే పాత ప్రాజెక్టులను విప్లవాత్మక రీతిలో ఆధునీకరించటం వలన సాగు నీటి రంగం విస్తీర్ణం పెరిగింది. రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర గణాంక 2022 నివేదిక ప్రకారం సాగునీటి విస్తీర్ణం 2014 సంవత్సరంలో కేవలం 62 లక్షల 48వేల ఎకరాలకు ఉండగా, 2022 నాటికి సాగునీటి విస్తరణ 1 కోటీ 35లక్షల 60వేల ఎకరాలకు పెరిగింది. 2014 రాష్ట్రంలోని సాగునీటి అత్యవతసరాలను దృష్టి యందుంచుకొని ప్రాజెక్టుల రీడిజైనింగ్, రీ ఇంజనీరింగ్ వంటి వినూత్న ప్రణాళికతో కార్యక్షేత్రంలోకి దిగిన ప్రభుత్వం విజయవంతంగా ఎన్నో ప్రాజెక్టులను చేపట్టింది. 24 ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో రాష్ట్రంలో 69.02 లక్షల ఎకరాల ఆయకట్టు కొనసాగుతున్నది. వాటి క్రింద తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత కొత్తగా 19.48 లక్షల ఎకరాలకు నీటిపారుదల సామర్థ్యం పెంచడం జరిగింది. 27 మధ్యతరహా ప్రాజెక్టుల పరిధిలో దాదాపు 3 లక్షల 4వేల ఎకరాల ఆయకట్టుకు, చిన్న తరహా ప్రాజెక్టులు, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిధిలో మరో 5లక్షల 53వేల ఎకరాలకు, మరో 9 మధ్య తరహా, భారీ ప్రాజెక్టుల పరిధిలో 21 లక్షల 33వేల ఎకరాలకు నీటి సరఫరా పెంచడం జరిగింది. కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయల్‌సాగర్, ఎల్లంపల్లి, మిడ్ మానేరు, దేవాదుల తదితర ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసింది. ఫలితంగా సుమారు 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోంది. డిండి, గట్టు ఎత్తిపోతల, చనాకా-కొరాట పోరాట తదితర ప్రాజెక్ట పనులు కొనసాగుతున్నాయి. నాగార్జునసాగర్, నిజాంసాగర్, శ్రీరామ్‌సాగర్ వంటి పాత ప్రాజెక్టుల కాలువలను ఆధునీకరించింది. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రపంచంలోనే అతి పెద్ద సాగునీటి ఎత్తిపోతల ప్రాజెక్టు. విభిన్న రీతిలో డిజైన్ చేసిన భారీ ప్రాజెక్టు ఇది.



తెలంగాణలో సాగు నీటికి ఇంత వరకు నోచుకొని భూములకు నీటిని అందించేందుకు ప్రభుత్వం నిర్మించిన బహుళ దశల ప్రాజెక్టు కాళేశ్వరం, ఈ ప్రాజెక్టులో భాగమైన అన్నపూర్ణ, రంగనాయకసాగర్, కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్ల ద్వారా ఆయా ప్రాంతాలకు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోంది. సాధారణంగా రిజర్వాయర్ల నిర్మాణం నదీ మార్గంలో జరుగుతుంది. కానీ, దీనికి భిన్నంగా నదీ-వాగు, ఏదిలేనిచోట అతిపెద్ద రిజర్వాయర్ మల్లన్నసాగర్ నిర్మాణం కావడం సాగునీటి రంగ చరిత్రలోనే ఒక అద్భుతం. అంతే కాకుండా గోదావరి నీటిని 90 మీటర్ల నుంచి 618 మీటర్లకు ఎత్తి నీటిని తరలించే బృహత్తర కార్యాచరణ అందులో ప్రధానాంశం. అసాధ్యాన్ని సుసాధ్యం చేయటంలో తనకు తానే సాటి అని తెలంగాణ ప్రభుత్వం నిరూపించుకుంది. గోదావరి నదిపై మూడు బ్యారేజీలు, 20 మెగా నీటి లిఫ్టులు, 21 పంపు హౌజ్‌లు, 180 రిజర్వాయర్లతో పాటు 1832 కి.మీ. పొడవునా సొరంగ మార్గాలు, పైపులైన్లు, కెనాల్స్ నిర్మించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాక ముందు రైతులు చెల్లించాల్సి ఉన్న నీటితీరువా పన్ను బకాయిలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రద్దు చేసింది. అంతే కాకుండా శాశ్వతంగా నీటి పన్నును రద్దు చేసి, రైతులకు ఉచితంగా సాగునీటిని అందిస్తోంది. ప్రభుత్వం చేపట్టిన భారీ, మధ్య తరహా ప్రాజెక్టుల నిర్మాణం, తెలంగాణ సాగునీటి రంగం, దేశ నీటిపారుదల చరిత్రలో సరికొత్త అధ్యాయంగా నిలిచింది.

## విఆర్ఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### లేకుంటే ఫిబ్రవరి 1నుంచి మౌనదీక్ష చేస్తాం

### విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ

**హైదరాబాద్, జనవరి 28,ప్రభాతవార్త:** విఆర్ఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ చైర్మన్ రాజయ్య, ప్రధాన కార్యదర్శి దాదెమియాలు మాట్లాడుతూ గత సంవత్సరం విఆర్ఏ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా 80రోజుల సమ్మె నిర్వహించడం జరిగిందని .. మునుగోడు ఎన్నికల ముందు మంత్రి కెటిఆర్ తమను పిలిచి తాము పోరాడుతున్న పేస్కేల్ పెంపుదల, 50సంవత్సరాలు పైబడిన విఆర్ఏల వారసులకు ఉద్యోగాలు, అర్హులైన విఆర్ఏలకు ప్రమోషన్లు సానుకూలంగా స్పందిస్తూ డిసెంబర్ 21లోపు జీవో ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన తేదీ గడిచి నెలరోజులపైనే అవుతున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదన్నారు. కావున సిఎం కెసిఆర్ ,మంత్రి కెటిఆర్‌లు స్పందించి తమ సమస్యను పరిష్కరించకపోతే ఫిబ్రవరి 1నుంచి ఇందిరాపార్క్‌లో మౌనధీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ సాయన్న, కో కన్వీనర్లు వెంకటేష్ యాదవ్, రఫీ, మాదవ నాయుడు, వెంకటేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల న్యాయం కోసం డిజిపి కార్యాలయాన్ని ముట్టడించిన బిజెవైఎం

### పోలీసుల తీరుపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ధ్వజం

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ బిజెవైఎం నాయకులు చేపట్టిన ఛలో డిజిపి కార్యాలయం ఉద్రిక్తతకు దారి తీసింది. డిజిపి ఆఫీసులోకి వెళ్లేందుకు యత్నించిన బిజెపి నాయకులపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, బిజెవైఎం కార్యకర్తలకు మద్యతోపులాటలో బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు భాను ప్రకాష్ స్పృహతప్పిపడిపోయారు. కాగా పోలీసులు భానుప్రకాష్‌పై లాఠీ చార్జ్ చేయడంతో తక్షణమే అతన్ని గ్లోబల్ ఆసుపత్రికి తరలించారు. వెంటనే భానుప్రకాష్‌ను అత్యవసరవార్డు తరలించి చికిత్స అందిస్తున్నారు. భానుప్రకాష్‌తో పాటు పుల్లెల శివతో పాటు పలువురికి గాయాలయ్యాయి. కరీంనగర్ పర్యటనలో ఉన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ఈ విషయం తెలుసుకున్న వెంటనే బిజెపివైఎం నాయకులకు ఫోన్ చేసి భాను ప్రకాష్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలో లక్షలాది మంది అభ్యర్థులను జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని ఆందోళన చేస్తే అమానుషంగా వ్యవహరిస్తారా? అంటూ ప్రశ్నించారు. పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించాలని చేతకాని కెసిఆర్ ప్రశ్నించే వాళ్లను అణచివేయడానికి యత్నిస్తుందన్నారు. కెసిఆర్ సర్కారుకు పోయేకాలం దాపురించిందన్నారు. పోలీసులను ప్రోత్సహించి లాఠీలతో దాడులు చేయించి రాక్షసానందాన్ని పొందుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్తారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ అన్నారు.

# ఉన్నత లక్ష్యాల సాకారానికి నిరంతరం శ్రమించాలి



వార్షికోత్సవాల ప్రాంగణంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

- విఆర్ఎస్ విజ్ఞానజ్యోతి పాఠశాల 27వ వార్షికోత్సవాల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**హైదరాబాద్ (నిజాంపేట్), జనవరి 28, ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని విఆర్ఎస్ విజ్ఞానజ్యోతి పాఠశాలలో 27వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవాలకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్యఅతిధిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారం భించారు. అనంతరం వెంకయ్యనాయుడు ప్రసంగిస్తూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అలవర చుకోవాలని, వాటిని సాకారం చేసేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. విద్యార్థులు ఉపాధ్యా యులను, తల్లిదండ్రులను, తోటివారిని గౌరవించడం నేర్చుకోవాలని, ప్రతి ఒక్కరు మన సంస్కృతి, సాంప్రదాయాలను అలవ రచుకోవాలన్నారు. క్రమ శిక్షణ, సంకల్పం పట్టుదల, విశ్వాసం ఉన్న వ్యక్తులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆటక్టుకు న్నాయి. ఈ వార్షిక వేడుకల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ వేడుకలకు ఇండియన్ ఆర్మీ కల్నల్ రంజిత్ చాకో, గర్ల్స్ బెటాయలియన్ 7(టి)మాండింగ్ అధికారి, పాఠశాల ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వల్లూరిపల్లి రాజారామ్మోన్‌రావు, కార్యనిర్వాహక ధర్మకర్తలు రాజశేఖర్, రాజ్‌కుమార్, పాఠశాల డైరెక్టర్ విజయరాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జీర్ణావస్థలోని ఆలయాలను మరింతగా పునరుద్ధరించాలి

### ఆధ్యాత్మికను పెంపొందించుకుని సన్మార్గంలో నడవాలి : మంత్రి హరీశ్‌రావు

### కాకతీయుల కాలంనాటి ఆలయం పునరుద్ధరణ

**పర్వతగిరి, జనవరి 28, ప్రభాతవార్త:** ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకొని సన్మార్గంలో ప్రయా ణించడం ద్వారా విలువతలో కూడిన జీవితాన్ని జీవించగలడని ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీష్‌రావు అన్నా రు. శనివారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరిలో నిర్వహిస్తున్న చారిత్రా త్మక పర్వతాల శివాలయం ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఆర్థిక వైద్యారోగ్య మంత్రి హరీష్‌రావు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, గాయత్రి రవి, పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, నన్నపునేని నరేందర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ గొప్ప కార్యక్రమం కోసం నడుం భిగించిన కల్లెడ రామ్మోహన్‌రావు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయాన్ని అద్భుతంగా నిర్మించారు. 850 ఏళ్ల నాటి జీర్ణావస్థలో ఉన్న శివాలయాన్ని పునర్‌ప్రతిష్ట చేయడం గొప్ప విషయం



జీర్ణావ్యవస్థలో ఉన్న ఒక్క దేవాలయం పునర్ ప్రతిష్ట చేయడం అంటే, 100 కొత్త దేవాలయాలకు నిర్మించినట్లు సమానం. అంత గొప్ప ప్రతిష్ట. కాకతీయుల నాటి ఈ దేవాలయం పునర్ ప్రతిష్ట చేయడం ఎంతో గొప్ప విషయం. రాష్ట్ర ప్రజలందరికీ ఆ శివుడి ఆశిస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. రామ్మోహన్‌రావు లాంటి వారు ఎంతో మంది ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా స్వచ్ఛందంగా సొంత డబ్బులతో తమ సమయాన్ని వెచ్చించి మనసును బెట్టి ఇంత గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రామ్మో హన్ రావు ఎర్రబెల్లి దయాకర్ రావు కోరిక మేరకు ఈ ప్రాంతం పుణ్యక్షేత్రముగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కొంత మంది పెదవులతో మాట్లాడితే, సీఎం కేసిఆర్ హృదయంతో పని చేస్తారు. ఆ శివుడి ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి కావాలి. రాష్ట్ర ప్రజలకు, సీఎం కేసిఆర్‌కు శివుడి ఆశీస్సులు ఉండాలని కోరుతున్నామన్నారు. మంత్రి ఎర్రమెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. కాకతీయుల కట్టిన శివాలయాలు జిల్లాలో చాలా ఉన్నాయి. సీఎం కేసిఆర్ పూర్వ వైభవం తీసుకువచ్చారన్నారు. రామప్ప, లక్నవరం, వెయ్యి స్థంబాల గుడిని అభివృద్ధి చేశారు. ఇంకా అనేక దేవాలయాలు ఉన్నాయి. వాటిని కూడా అభివృద్ధి చేయాలనీ కోరుతున్నా. ఇందుకు హరీష్‌రావు చొరవ చూపాలని కోరుతున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్‌బిఐ ఆధ్వర్యంలో సంధ్యా శివిర్

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త :** రైతుల అనుసంధానం కార్యక్రమంలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో సంధ్యా శివిర్ కార్యక్రమాలను నిర్వహించినట్లు ఎస్‌బిఐ తెలిపింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో బ్యాంక్ అందించే వివిధ పథకాలతో పాటు, కిసాన్ క్రెడిట్ కార్డు, స్వయం సహాయక సంఘాలకు సంబంధించి తీసుకున్న రుణాలను సత్వరమే తిరిగి చెల్లించడం వల్ల కలిగే ప్రయోజనాలు, బకాయిల సెటిల్‌మెంట్ గురించి అధికారులు వివరించారు.

హైదరాబాద్ సర్కిల్ సీజీఎం అమిత్ జింగ్రాన్ ఆరెగూడెంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. సత్వరమే చెల్లించిన రైతులు, ఎస్‌హెచ్‌జి గ్రూపు సభ్యులను సత్కరించారు. అలాగే రుణాల మంజూరు లేఖలను పంపిణీ చేశారు. మరణించిన నామినీకి వ్యక్తిగత ప్రమాద బీమా క్లైమ్ సెటిల్‌మెంట్ చెక్‌ను అందచేశారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 6

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 6 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,492పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4028 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,90,243మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,361మంది కోలుకోగా (99.51శాతం) శనివారం ఐదు మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 20కు చేరింది. శనివారం జిహెచ్ఎంసి పరిధిలో 2 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## దిగ్విజయంగా కొనసాగుతున్న కంటి వెలుగు

### 12.79 లక్షల మందికి కంటిపరీక్షలు పూర్తి

### 2.94 లక్షల మందికి కళ్లద్దాలు పంపిణీ

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 1500 క్యాంపులతో నిర్విరామంగా కొనసాగుతోందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ రావు తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 12,79,637 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 5,88,583 మంది పురుషులు ఉండగా.. మహిళలు 6,79,892 మంది ఉన్నారు. కంటి పరీక్షల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా 2,94,224 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. 2,05,305 మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ అవసరమని గుర్తించారు.

ఈ నెల 18న సీఎం కేసీఆర్ ఖమ్మంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించగా.. 19 నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కంటి వెలుగును కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 7,79,673 మందికి కంటి సమస్యలు లేవని తేలింది.

# ఒడిశాలో మిషన్ భగీరథ కోసం సర్కారుపై ఒత్తిడి తెస్తాం



సమీకృత మార్కెట్‌లో వ్యాపారితో మాట్లాడుతున్న ఒడిశా రాష్ట్ర రైతు ప్రతినిధులు

- ఆ రాష్ట్ర రైతు సంఘం ప్రతినిధులు

**గజ్వేల్, జనవరి 28, ప్రభాతవార్త:** మిషన్ భగీరథ శుద్ధమైన త్రాగునీరు సరఫరా పథకం దేశానికే గర్వకారణమని ఒరిస్సా రాష్ట్రానికి చెందిన రైతు సంఘం నేత దేవిప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఒడిశా రైతు సంఘం నేత దేవిప్రసాద్ నేతృత్వంలో రైతుల బృందం గజ్వేల్ మండలంలోని కోమటిబండ మిషన్ భగీరథ గ్రిడ్‌ను సందర్శించారు. గజ్వేల్, దుబ్బాక నియోజక వర్గాలలోని గ్రామాలు, పట్టణాలకు త్రాటునీరు సరఫరా తీరును మరియు నీటిని శుద్ధిచేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యదర్శి స్మితాసబర్వాల్ నిర్వహిస్తున్న మిషన్ భగీరథ ఇంజనీర్ల వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎంఒ కార్యదర్శి స్మితాసబర్వాల్ రైతు నాయకులు దేవిప్రసాద్‌తో పాటు రైతులకు మిషన్ భగీరథ జ్ఞాపికను అందజేశారు. సిఎం కెసిఆర్ ప్రత్యేక ప్రణాళికతో రాష్ట్రంలో అమలుచేస్తున్న మిషన్ భగీరథ పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతుబీమా, ఆసరా పెన్షన్లు తదితర పథకాల గురించి రైతులకు వివరించారు.

ఒడిశా రైతు సంఘం నాయకులు దేవిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటికి నల్లాల ద్వారా శుద్ధమైన త్రాగునీరు అందిస్తున్న మిషన్ భగీరథ పథకాన్ని పరిశీలించామని, దేశంలోనే ఇంటింటికి నల్లాల ద్వారా త్రాగునీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని, మా రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకం అమలు అయ్యేవిధంగా ఒరిస్సా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. ఇవే కాకుండా ప్రజల సంక్షేమం కోసం రాష్ట్రంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు అంత్యంత ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, ఈఎన్‌సి జి.కృపాకర్‌రెడ్డి, సిఈ విజయ్‌కుమార్, మెగా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

### సమీకృత మార్కెట్‌ను సందర్శించిన ఒడిశా రైతు ప్రతినిధుల బృందం

గజ్వేల్ పట్టణంలోని వెజ్ అండ్ నాన్‌వెజ్ సమీకృత మార్కెట్‌ను గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో ఒరిస్సా రాష్ట్రం రైతు ప్రతినిధుల బృందం శనివారం సందర్శిం చారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ వారికి ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఒరిస్సా రైతు ప్రతినిధి కో-ఆర్డినేటర్ దేవిప్రసాద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే నవ నిర్మాణ భారతదేశం సాధ్యమవుతుందన్నారు. వారి సారధ్యంలోనే భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, చిన్న రాష్ట్రం అయినా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చూస్తేనే అర్థమవుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత సిఎం కెసిఆర్ సూచన ప్రకారం వారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూడడానికి వచ్చినట్లు తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశం మొత్తం విస్తరిస్తే దేశంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని, దానికి నిదర్శనం వారు చేసిన పనులే అన్నారు. అనంతరం వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను కలియతిరుగుతూ కూరగాయల వ్యాపారులతో మాట్లాడారు. వారివెంట మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ, సూపర్‌వైజర్ మహిపాల్, ఒరిస్సా రైతు ప్రతినిధుల బృందం ఉన్నారు.

**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం, డివిజన్-III, బుద్ధపూర్ణిమ ప్రాజెక్టుభవనం, #6-1-2/1, ట్యాంక్‌బండ్ రోడ్, హైదరాబాద్-500063.
ఇ-వేలం/ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన
నిట్ నం. HMDA/DEV/EE/DIV-III/15/2022-23, తేదీ: 24.01.2023
హైదరాబాద్ డివిజన్ III లో దిగువ పనులకు టెండర్లు కోరుతున్నారు. క్ర.సం.1. ప్రదేశం: BPP డివిజన్ క్రింద (1) ఒక సంవత్సర నిర్వహణ కలుపుకొని BPP క్రింద పార్క్‌ల వద్ద హ్యాండ్ హెల్డ్ టికెటింగ్ మెషీన్‌ల సరఫరా, స్థాపన మరియు నిర్వహణ. బిడ్ దాఖలు ప్లాట్‌ఫాం: www.tender.telangana.gov.in. బిడ్ దాఖలుకు చివరి తేదీ: 01.02.2023న మ.12.00గం.ల వరకు.
సం/-ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డివిజన్- III, HMDA.
DIPR No.11921-PP/CL/Advt/1/2022-23 తేది: 28.01.2023

**సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్**
6-1-50, కార్పొరేట్ కార్యాలయం, మింట్ కాంపౌండ్, హైదరాబాద్-500063
ఇ-టెండరు సంక్షిప్త ప్రకటన
టెండరు ప్రకటన నం.07/2022-23 యొక్క CGM/Projects/SE/Civil/కార్పొరేట్ కార్యాలయం/హైదరాబాద్, తేదీ: 27.01.2023
ఈ దిగువ పనులకు సంతకందారులు ఇ-టెండర్లు కోరుతున్నారు. 1. టెండరు నిర్దిష్ట నం.07/2022-23- 01.04.2023 నుండి 31.03.2024 వరకు కాలానికి, హైదరాబాద్ మింట్ కాంపౌండ్ వద్ద వున్న TSSPDCL యొక్క కార్పొరేట్ కార్యాలయానికి హౌస్‌కీపింగ్ మరియు నిర్వహణ సర్వీస్‌ల ఏర్పాటు. 2. టెండరు నిర్దిష్ట నం.08/2022-23- 01.04.2023 నుండి 31.03.2024 వరకు కాలానికి హైదరాబాద్ ఎర్రగడ్డ, డైరెక్టర్ క్వార్టర్స్ బ్లాక్-I, CGRF రూరల్ మరియు గ్రేటర్ హైదరాబాద్, ఇన్‌డోర్ ల్యాబ్ CPTI కు హౌస్‌కీపింగ్ మరియు నిర్వహణ ఏర్పాటు. 3. టెండరు నిర్దిష్ట నం. 09/2022-23- 01.04.2023 నుండి 31.03.2024 వరకు కాలానికి TSSPDCL, B-బ్లాక్, కార్పొరేట్ కార్యాలయం వద్ద AMC మరియు ఆన్‌సైట్ సపోర్ట్ ఆఫ్ డేటా కేంద్ర మౌలిక సదుపాయాలు. 4. టెండరు నిర్దిష్ట నం. 10/2022-23- 01.04.2023 నుండి 31.03.2024 వరకు కాలానికి హైదరాబాద్ మింట్ కాంపౌండ్, కార్పొరేట్ కార్యాలయం వద్ద 36 నం. సెక్యూరిటీ గార్డులు (SC ల కొరకు రిజర్వ్ చేయబడినది). 5. టెండరు నిర్దిష్ట నం. 11/2022-23- సిద్దిపేట సర్కిల్, గజ్వేల్ వద్ద పార్కింగ్ నిమిత్తం గ్రౌండ్ ఫ్లోర్ ఫస్ట్ ఫ్లోర్‌లో గజ్వేల్ డివిజన్ కార్యాలయానికి భవనం (G+1) యొక్క నిర్మాణం. తదుపరి సవివర ప్రకటన నిర్దిష్టతలు మరియు ఇతర నియమ మరియు నిబంధనలకు www.tender.telangana.gov.in దర్శించండి. ఫ్యాక్స్.నం.:23431006.
సం/-. చీఫ్ జనరల్ మేనేజర్/ప్రాజెక్టులు/TSSPDCL
DIPR.No.11910-PP/CL/Advt/1/2022-23 తేదీ: 28.01.2023

వాణిజ్య పంటల్లో ప్రధానంగా పత్తి సాగు జూదంగా మారి రైతుల జీవితాలతో ఆటలాడుతోంది. ప్రకృతి వైపరీత్యాలకుతోడు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల కారణంగా పత్తి రైతులు తీవ్రఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారు. ఈమారు వాణిజ్య పంటలు సాగుచేసిన రైతాంగం తీవ్ర ఆందోళన ఎదుర్కొంటున్నారు. ఒకవైపు తుఫానులు, భారీ వర్షాలు, వరదలు, మరోవైపు కల్తీ, నకిలీ విత్తనాలు, అంతుబట్టని తెగుళ్ళ,తీరా పంటచేతికొచ్చే సమయానికిమార్కెట్‌లో ధరలు పతనం వెరసి వాణిజ్య పంటలు రైతుల కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయి. పత్తిదిగుబడి, వాటిధరలపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతులకు అంతంత మాత్రంగా దిగుబడి అయినపంట అమ్మబోయేసరికి ధరలు పతనం కావడం జీర్ణించుకోలేకపోతున్నారు. ఫలితంగా భారీ నష్టాలను చవిచూడాల్సి వస్తోందని పత్తి రైతులు నిరాశతోఉన్నారు. వాణిజ్య పంటలను నమ్ముకుని అధికకౌలు చెల్లించి, భారీగా పెట్టుబడులు పెట్టిన కౌలురైతులు మరింత దయనీయంగా ఉన్నారు. మన దేశంలో ఆహార పంట అయిన వరితర్వాత పోటీగా పండిస్తున్న పంట పత్తి అని చెప్పుకోవచ్చు. పత్తి భారతదేశ ఆర్థిక వ్యవస్థలో అధిక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం దేశంలో పత్తిపంట సాగుపై 60 లక్షల మంది రైతులు ప్రత్యక్షంగాను, వాణిజ్యం, ప్రాసెసింగ్ లాంటి పరోక్షపద్ధతుల్లో మరో 4.50కోట్లమంది ప్రజలు ఆధారపడి ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా లెక్క చూసుకుంటే 854.34 లక్షల ఎకరాల్లో పత్తి సేద్యం జరుగుతోంది. ఇందులో భారత దేశంలో 226.65లక్షల ఎకరాలకు సగటు పత్తి సాగు చేస్తున్నారు. సాగు విస్తీర్ణంలో మొదటి స్థానంలోఉన్నా,ఉత్పత్తిలో చాలాదిగువస్థాయిలో ఉంది. చైనా 60.75లక్షల టన్నులతో మొదటి స్థానంలో ఉండగా, అమెరికా రెండో స్థానంలో, భారత్ మూడోస్థానం,పాకిస్థాన్ నాల్గవ స్థానం లోఉన్నాయి. భారతదేశం ప్రపంచ సగటు కన్నా చాలా తక్కువగానేఉంది. ఈ పరిస్థితుల్లోఅంతర్జాతీయ ఏజెన్సీలు2022-23లో ప్రపంచవ్యాప్తంగా పత్తి ఉత్పత్తి తగ్గుతుందని తెలిపాయి.

# రైతుల జీవితాల్లో పత్తి కల్లోలం

**సిహెచ్ వి వి రఘుబాబు**

ఒకప్పుడు తెల్ల బంగారంగా విరాజిల్లిన పత్తిసాగు నేడు రైతుల జీవితాల్లో కల్లోలాన్ని సృష్టిస్తోంది. అతివృష్టి, అనావృష్టి, చీడపీడలతో దిగుబడులు తగ్గడం, ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధర రైతులకు ప్రయోజనకరంగా లేకపోవడం, బహిరంగ మార్కెట్‌లో దళారుల జోక్యం, సిండికేట్ వ్యాపారుల కుమ్మక్కు, పాలకుల విధానాలు ఇందుకు కారణంగా ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల మధ్య నేడు మార్కెట్‌లో లభిస్తున్న పత్తి ధరలు రైతాంగంలో తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. దేశంలో ఈ ఏడాది పత్తి సాగు విస్తీర్ణం 320 లక్షల ఎకరాల్లో పత్తి సాగుకాగా, 350 లక్షల బేళ్ల దూది ఉత్పత్తి అవుతుందని కాటన్ కార్పొరేషన్ అంచనా వేసింది. దేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో పత్తి సాగు జరుగుతోంది. దేశవాళి విత్తనాల స్థానే అధిక దిగుబడుల కోసం అంటూ 1965లో పత్తి సాగులో హైబ్రీడ్ విత్తనాలు ప్రవేశించాయి. ఈ విత్తనాల వల్ల కొంతమేర దిగుబడి పెరిగినా, విత్తనాల ఖర్చు, ఎరువులు, పురుగుమందు వాడకం వల్ల పంట ఖర్చు పెరగడంతో రైతాంగానికి ఆశించిన మేర కలిసి రావడం లేదు. ఇక మార్కెట్ విషయానికి వస్తే అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి ధరను బట్టి దేశం నుండి ఎగుమతులు ఆధారపడి ఉన్నాయి. ప్రపంచ మార్కెట్ కన్నా మన దేశ పత్తి ధర తక్కువగా ఉన్నప్పుడు ఎగుమతులు జరిగి ఎక్కువ ఉన్నప్పుడు ఎగుమతి స్తంభిస్తోంది. మరోపక్క ప్రపంచ మార్కెట్‌లో ఇతర దేశాలతో భారత పత్తిపోటీ పడలేకపోతోంది. అందుకు పత్తి రేటు ఎక్కువగా ఉండటమే కారణం. అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు పత్తి రైతులకు పెద్దఎత్తున సబ్సిడీలు ఇస్తున్నాయి. అమెరికా మొత్తం పత్తి ఉత్పత్తి విలువ 200కోట్ల డాలర్లు. ఇదే సమయంలో అంతకు మించిన సబ్సిడీ రైతులకు అందుతోంది. పెద్దఎత్తున అందుతున్న సబ్సిడీతో అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాల పత్తిని ప్రపంచ మార్కెట్లలో తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. పత్తి ఎగుమతులు అక్టోబరు నుండి జనవరి కాలంలో దేశంనుండి ఎక్కువగా జరుగుతున్నాయి. 2022-23 సీజన్‌లో పత్తి ఎగుమతి 30 లక్షల బేళ్లుగా కాటన్ అసోసియేషన్ ఆఫ్ఇండియా అంచనా వేసింది. గత సీజన్ కంటే ఇది30శాతం తక్కువ. అంతర్జాతీయ మార్కెట్‌లో భారత పత్తి ధరకన్నా 5 నుండి 7 శాతం వరకూ ధర తక్కువగా ఉండటంతో వియత్నాం, బంగ్లాదేశ్‌లు అమెరికా నుండి పత్తిని దిగుమతి చేసుకుంటున్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి ధరలకు ఒడిదుడుకులు తప్పడం



లేదు. ఈ పరిస్థితుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పత్తి సాగుకు గడ్డు కాలం ఏర్పడింది. మార్కెట్లలో పత్తి ధర గత కొంతకాలంగా 6 నుండి 8వేల రూపాయల వరకూ మాత్రమే కొనసాగుతోంది. ఈ పత్తి మార్కెటింగ్ సీజన్ ప్రారంభంలో 10 వేల రూపాయల వరకూ ధర పలికిన పత్తి ఇప్పుడు కొన్ని మార్కెట్లలో అయితే 6,100 రూపాయల నుండి గరిష్టంగా 7 వేల రూపాయల వరకూ ధర పలుకుతోంది. దీంతో భారీగా నష్టాలు వస్తున్నాయి. ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి లింట్, దూదికి, సీడ్ గింజలకు డిమాండ్ పడిపోవడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి. గత ఏడాదికంటే పత్తి దిగుబడి తగ్గినా ధరమాత్రం పెరగడంలేదు. గత ఏడాది సీజన్ ప్రారంభమై నుండి నెమ్మదిగా పెరుగుతూ 14,700 రూపాయలకు చేరింది. అప్పటికే రైతుల వద్ద నుండి 10 నుండి 15 శాతం పత్తి మినహా మిగిలినదంతా దాదాపు వ్యాపారులు కొనుగోలు చేసిన తర్వాత ధరను పెంచారు. దీంతో వ్యాపారులు మాత్రం లాభపడగా, రైతులు నష్టాల పాలయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో వానాకాలం సీజనులో అన్ని పంటల కంటే పత్తి సాగే అగ్రస్థానంలో ఉండేది. అయితే గత మూడేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వంటి కారణాలతో పత్తిచేలు దెబ్బతిని దిగుబడి భారీగా పడిపోయి రైతులకు నష్టాలు వస్తున్నాయి. మరోపక్క అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తికి మంచి ధరలు వస్తున్నా, తోటలు దెబ్బతిని అంతంత మాత్రంగా వస్తున్న దిగుబడితో రైతులకు అంతగా కలిసి రావడం లేదు. ప్రస్తుత ధరలను బట్టి ఎకరానికి 10 వేల రూపాయల నుండి 12వేల రూపాయలు మాత్రమేవస్తోంది కానీ పెట్టుబడిమాత్రం ఎకరానికి మెట్ట భూమిలో 30వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టారు. అదే మాగాణి భూముల్లో అయితే మరో 5వేల రూపాయలను ఎక్కువగా ఖర్చు చేశారు. కౌలు రైతులు అయితే నీటి పారకం ఉన్న భూములను ఎకరానికి 20వేల రూపాయలు, మెట్టకు 5వేల రూపాయలకు పైగా గుత్తకు తీసుకున్నారు. వానాకాలంలో తెలంగాణ మొత్తం మీద 70 నుండి 75 లక్షల ఎకరాల్లోనూ పత్తిని సాగు చేయించేలా వ్యవసాయ శాఖ పట్టుదలతో ఉన్నా అది నెరవేరలేదు. పైగా గత ఏడాది కంటే పత్తి సాగు మరింత తగ్గింది. ఈ వానాకాలం సీజనులో తెలంగాణలో కేవలం 48,95,905 ఎకరాల్లో పత్తిసాగైంది. అంతకు ముందు ఏడాది 50,67,151 ఎకరాల్లో సాగు కాగా, దాని కంటే ఈసారి దాదాపు 2లక్షల ఎకరాలు తగ్గింది. వ్యవసాయ శాఖ లక్ష్యంతో బేరీజు వేసుకుంటే సుమారు 21 నుండి 26 లక్షల ఎకరాల వరకూ భారీగా తగ్గుదల నమోదైంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో 16.62లక్షల ఎకరాల్లో సాగు చేయగా, ప్రధానంగా గుంటూరు, కృష్ణ, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఎక్కువగా వేశారు. అయితే వానాకాలం సీజనులో జూన్ చివరి వారం నుండి జూలై మొదటి వారం వర్షాలు కురియడంతో పత్తి విత్తనాలు మొలకెత్తి వరద నీటితో మొదటిసారి పంటలు దెబ్బతిన్నాయి. అయితే జూలై రెండో వారం నుండి మళ్లీ వర్షాలు కురవడంతో రైతులు రెండోసారి మళ్లీ పత్తి విత్తనాలను నాటారు. రాష్ట్రంలో గత నెలలో భారీగా కురిసిన వర్షాలకు రెండోసారి నాటిన విత్తనాలు, మొలకెత్తిన పంట పూర్తిగా దెబ్బతిన్నాయి. విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు నీటిలో నానిపోయాయి. మొలక దశలో ఉన్న సమయంలో కుండపోత వర్షాలతో పత్తి పంటలో వరద నీరు నిలిచిపోయింది. అదే సమయంలో పత్తి పైర్లు చిన్న మొక్కల దశలో ఉండటంతో ఎక్కువ రోజులు నీటిలో మునిగి ఉన్న కారణంగా అధిక తేమను తట్టుకోలేక అవి చనిపోయాయి. మరికొన్ని చేలు ఇసుక మేటలు వేసి సాగు చేసిన పత్తి పూర్తిగా నాశనం అయింది. ఈ విధంగా ప్రస్తుత వానాకాలం సీజనులో వేసిన తోటల్లో దాదాపు 5 లక్షల ఎకరాల వరకూ పత్తి పంట దెబ్బతింది. అసలే తక్కువ విస్తీర్ణంలో పత్తి సాగు కాగా దీనికి తోడు భారీ వర్షాలకు దెబ్బతినడంతో ఈసారి మరింత దిగుబడి తగ్గనుందని అంచనా. అంతేకాకుండా అధిక వర్షాలు, వాతావరణ పరిస్థితులు, నకిలీ విత్తనాలు, తెగుళ్ల తదితరకారణాలతో పత్తి దిగుబడి గణనీయంగా తగ్గింది. ఎకరానికి 15నుండి 18 క్వింటాళ్లు దిగుబడి ఆశించినా 7నుండి 8 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. దీంతో ఈ సీజనులో రాష్ట్రంలో 30 లక్షల బేళ్ల వరకూ పత్తి దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ లెక్క కడుతోంది. మరోపక్క కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారుల వివరాల ప్రకారం మూడేళ్లుగా తెలంగాణలో పత్తిసాగు పరిస్థితి పరిశీలిస్తే అధిక వర్షాలు, వరద ముంపునకు గురికావడం, గులాబీరంగు పురుగు ప్రభావం తదితరకారణాల వల్ల దిగుబడి దారుణంగా పడిపోయింది. ఎకరానికి సాధారణంగా సగటున 10 క్వింటాళ్లు రావాల్సి ఉండగా, గత వానాకాలం సీజనులో 5క్వింటాళ్లు కూడా రాలేదని లెక్కతేల్చారు. 2021-22 వానాకాలం సీజనులో రాష్ట్రవ్యాప్తంగా 36 లక్షల బేళ్ల పత్తి దిగుబడి అయింది. ఒక బేలుకు 5.50క్వింటాళ్లు చొప్పున మొత్తం 1.98 కోట్ల క్వింటాళ్ల పత్తిఉత్పత్తి అయ్యింది. అదే 2020-21 వానాకాలంలో 45 లక్షల బేళ్ళు, 2019-20 వానాకాలంలో 55 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి అయింది. ఈ విధంగా తెలంగాణలో గత మూడేళ్లుగా పత్తి దిగుబడి తగ్గుతుండడం విశేషం. ●

త్రిపుర

# 'గ్రేటర్' పరీక్ష!

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికల తేదీలు తెలియడంతో ఈశాన్యం రాజకీయంగా మరింత బరువెక్కింది. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్. ఈ మూడు చిన్న రాష్ట్రాలకు ఫిబ్రవరి 16,27న ఎన్నికలు జరుగుతాయి. చూడడానికి విస్తీర్ణంలో చిన్న రాష్ట్రాలే అయినా, రాజకీయంగా పెద్ద రాష్ట్రాలతో సమానంగానే తూగుతుంటాయి. మూడు రాష్ట్రాలలో కలిపి 180 అసెంబ్లీ సీట్లు ఉండడంతో అక్కడ ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, తర్వాత జరిగే లోక్‌సభ ఎన్నికల్లో దాని ప్రభావం ఎక్కువగానే కనిపిస్తుంది. ఈ మూడు రాష్ట్రాలలో ప్రస్తుతం త్రిపురలో రాజకీయం మరింత వేడెక్కుతోంది. ఐపిఎఫ్‌టి (ఇండైజీనస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర) అధ్యక్షుడు, రాష్ట్రమంత్రి అయిన ప్రేమ్‌కుమార్ రియాంగ్, తిప్రామోథా చీఫ్ ప్రద్యోత్‌మాణిక్యదేవ్‌వర్మ మధ్యగతవారం అసోంలో జరిగిన చర్చలు రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి. గ్రేటర్ త్రిపుర ఏర్పాటు కోసం పోరాడే శక్తులన్నీ ఏకం కావాలంటూ రియాంగ్ ఇచ్చిన పిలుపునకు స్పందన అధికంగానే కనిపిస్తోంది. బిజెపి అధికారంలో ఉన్న ఈ రాష్ట్రంలో వామపక్షాలు, ఐపిఎఫ్‌టికి కూడా గణనీయమైన ప్రాబల్యమే ఉంది. 2018లోజరిగిన ఎన్నికలలో43.6శాతం ఓట్లు, 33సీట్లతో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటికి, చాలాకాలం నుంచి ఆధిక్యతలో ఉన్న వామపక్షాలు కూడా 44.4శాతం ఓట్లతో తమ ప్రత్యేకతను నిలబెట్టుకున్నాయి. అయితే సీట్లుమాత్రం 16కంటె దక్కించుకోలేకపోయాయి. ఆ ఎన్నికల్లో 7.4 శాతం ఓట్లతో ఎనిమిది సీట్లు సాధించిన ఐపిఎఫ్‌టి బిజెపితో కలిసి పోటీచేసింది గాని, ఈఎన్నికల్లో రూటు మార్చుకొనేలా కనిపిస్తోంది. త్రిపురలోని గిరిజన ప్రాంతాలతో ఒక ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని రియాంగ్ చాలా కాలం నుంచే డిమాండ్ చేస్తున్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ఐదేళ్లలో ఒక్కసారికూడా బిజెపి తనతో ఈడిమాండ్‌పై చర్చించలేదనీ, అందుకే ఈసారి బిజెపితో కలిసినడువరాదని నిర్ణయించామనీ ఆయన అంటున్నారు. గ్రేటర్ తిప్రాల్యాండ్ కోసం2009 నుంచి వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్‌తోనే రియాంగ్ బృందం గత ఎన్నికల్లో బిజెపితో ఒప్పందం చేసుకొని ఉమ్మడిగా పోటీ చేసింది. ఈ ఎన్నికల్లో రియాంగ్ రూటు మార్చుకుంటే బిజెపి సీట్లు గణనీయంగా తగ్గే అవకాశాలుంటాయి. గ్రేటర్ త్రిపుర డిమాండ్ చేస్తున్న రాజకీయ పార్టీలో 20సీట్ల దాకా ఉంటాయని రియాంగ్ వాదం. అందువల్ల తమకు మద్దతిస్తేనే బిజెపితో చేయి కలుపుతామని ఆయన అంటున్నారు. నిజానికి, ఎన్నికలు జరగనున్న మూడురాష్ట్రా లలోను బిజెపి భాగంగా ఉన్న కూటములే అధికారంలో ఉన్నాయి.



కమలం

త్రిపురలో పూర్తి మెజారిటీతో గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన బిజెపి ఈసారి చతుర్ముఖ పోరును ఎదుర్కొనవలసిన పరిస్థితి కనిపిస్తోంది. ఐపిఎఫ్‌టితో ఈసారి పొత్తు కుదిరే అవకాశం లేకపోవడంతో, ప్రాంతీయ పార్టీలనుబిజెపి ప్రధానంగా ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడింది. 2018లో విప్లవ్‌దేవ్‌ను సిఎంగా ఎంపిక చేసిన బిజెపి ఆయన పనితీరు సంతృప్తికరంగా లేకపోవడంతో మాణిక్ సాహాను సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. అయితే వర్గపోరును ఆయన కూడా ఎక్కువగానే ఎదుర్కొంటున్నారు. మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే, సాహాకు సిఎం పదవి ఇవ్వరాదంటూ డిమాండ్లు వినిపిస్తుండడంతో, కొత్త అభ్యర్థికోసం పార్టీ వెదుకుతున్నట్లు సమాచారం. సిఎం అభ్యర్థిని ఇంకా ప్రకటించనప్పటికి, ఆ అంశంపై చర్చోపచర్చలు విస్తృతంగానే సాగుతున్నాయి. సుదీర్ఘకాలం త్రిపురలో అధికారం చెలాయించి గత ఎన్నికల్లో ఓడిన లెఫ్ట్‌ఫ్రంట్ ఈసారి కాంగ్రెస్‌తో చేతులుకలిపి బిజెపిని అధికారంలోకి రాకుండా చేయాలనే వ్యూహం రచిస్తున్నట్లు కనిపిస్తోంది. అయితే గతఎన్నికల్లో ఒక్క సీటు మాత్రమే దక్కించుకున్న కాంగ్రెస్ ఈసారి మాత్రం అంతకంటె ఎక్కువ ఫలితాలు ఎలా సాధించగలదనే ప్రశ్న వినిపిస్తోంది. ఇటీవల అమిత్‌షా రాష్ట్రంలో పర్యటించి 'జన విశ్వాస్ యాత్ర'కు శ్రీకారం చుట్టిన తర్వాత బిజెపి నేతలమధ్య సయోధ్య కుదిరినట్లు కనిపిస్తున్నా, సాహా వర్గం, విప్లవ్‌దేవ్ వర్గాలు పరస్పర విమర్శలు చేసుకుంటూ రోడ్డెక్కుతున్నాయి. ఐపిఎఫ్‌టితో కలిసి ఆయన పోటీచేస్తే బిజెపికి మళ్లీ మెజారిటీ రాకపోవచ్చనే భావిస్తున్నారు. బిజెపికి చెందిన ఓ ఎమ్మెల్యే, మరికొందరు నాయకులు ఇటీవలే తిప్రామోథాలోకి ఫిరాయించారు. మరికొందరు కూడా కొద్ది రోజుల్లోనే ఆపార్టీలోకి వెళ్తారనే వినిపిస్తోంది. అదే జరిగితే బిజెపి కూడా బలహీనపడుతుంది. పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోఉన్న తృణమూల్ కాంగ్రెస్ ఇరుగుపొరుగు రాష్ట్రాల్లో ప్రాబల్యం పెంచుకొనడానికి చేస్తున్నకృషిలో భాగంగా ఈసారి త్రిపురలో కూడా పోటీ చేయడానికి సిద్ధమవుతోంది. త్రిపురలో బెంగాలీ భాషమాట్లాడే వారు కూడా గణనీయంగానే ఉన్నందున అక్కడ తనఅదృష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తోంది. రెండు దశాబ్దాలుపైగా అధికారం చెలాయించిన కమ్యూనిస్టులను మట్టికరిపించిన ఉత్సాహంతో ఈసారి 50సీట్లు గెలవాలని బిజెపి భావిస్తున్నా, ప్రాంతీయ పార్టీలు బలపడడంతో బిజెపికి విజయావకాశాలు సన్నగిల్లాయని విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్‌కు దాదాపురెండు శాతం ఓట్లు ఉండగా, ప్రాంతీయ పార్టీలకు దాదాపు 14 శాతం ఓట్లు ఉన్నాయి. ఐపిఎఫ్‌టి, తిప్రామోథా, మరికొన్ని చిన్న పార్టీలు కాంగ్రెస్ కలిస్తే దాదాపు 18శాతం ఓట్లు కనిపిస్తాయి. ఈలోగా మరికొంత బలం పెంచుకోగలిగితే కాంగ్రెస్‌తో కూడిన ప్రాంతీయ పార్టీలకూటమికి విజయావకాశాలు మెరుగుపడతాయి. అయితే ప్రాంతీయ పార్టీలను తనవైపు తిప్పుకోగలిగితే బిజెపి చాలాతేలికగానే 50సీట్లుసాధించగలుగుతుంది. అలా జరగాలంటే గ్రేటర్ త్రిపుర ఏర్పాటుకు చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ఏంచేస్తుందో చూడాలి.●

ఇరాన్

# 'ఉరి'కొయ్యపై ఉద్యమకారులు!

**గన్ని మోహన్**

ప్రపంచదేశాల్లో సాధ్యమైనంతవరకూ ఉరిశిక్షను అమలుచేయడం నిలిపివేసినా కొన్ని దేశాల్లో మాత్రం ఇప్పటికీ అమలు చేస్తున్నారు. ప్రత్యేకించి మతఛాందసవాద దేశాల్లో వీటిని మరింతగా అమలు చేయడం చూస్తుంటే ప్రజాస్వామిక వ్యవస్థలో ఇంతటి క్రూరత్వం దాగిఉందా అన్న ప్రశ్న రాకమానదు. ఇటీవలి కాలంలో ఇరాన్ 50 మందికిపైగా ఉరిశిక్షను అమలు చేసిందన్న వార్తలు ప్రపంచాన్ని గగ్గుర్పాటుకు గురిచేసాయి. కొత్త సంవత్సరం ప్రారంభించి నెల రోజులు గడవకముందే 55 మందిని ఉరితీసిన ఇరాన్ పాలకపక్ష వైఖరిని ఇపుడు ప్రపంచదేశాలు ఖండిస్తున్నాయి. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి సంస్థలు కూడా మహిళలు బురఖాధారణపై జరుగుతున్న నిరసనల కారణంగా పిన్నవయసువారిని కూడా హింసించి వేధించి చంపుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పైగా మోరల్ పోలీసింగ్‌పేరిట మహిళలపైనా ఇరాన్‌పోలీసులు దాష్టీకాన్ని ప్రదర్శిస్తుండటం ప్రపంచవ్యాప్తంగా విమర్శల పాలవుతోంది. నిరసనలకు దిగారన్న అభియోగాలపైనే నలుగురు పిన్నవయసులను ఉరితీసింది. ఎక్కువ మంది అంటే 37 మందిని చనిపోయేంతవరకూ వేలాడదీసి మరణశిక్షను అమలుచేసిందన్న వాదనలు వస్తున్నాయి. ఈ సంఘటనలను అధికారికంగా ప్రభుత్వం ఎక్కడా ఖండించడంలేదు, అలాగని అంగీకరించడం కూడా లేదు. మత్తుమాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాల్లో అరెస్టు చేసిన వారికి కూడా ఉరిశిక్ష అమలు చేస్తోంది. ఇరాన్‌లో పాలక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల కారణంగా రానున్న రోజుల్లో కనీసం 107 మందిపై ఈ ఉరిశిక్ష లేదా మరణశిక్షను అమలుచేసే ప్రమాదాలు లేకపోలేదని లేదా మరింత కఠిన శిక్షలు విధించే అంశం ఇరాన్ పరిశీలనలో ఉండి ఉండే ఉంటుందని వినవస్తోంది. వాస్తవానికి ఇటీవలికాలంలో ఇరాన్‌లో మరణశిక్షలు అమలుచేయడం మరింతగాపెరిగింది. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ అమలుచేస్తున్న ప్రతి మరణశిక్ష కూడా రాజకీయకోణం నుంచి చూసి అమలు చేస్తున్నదేనని, సమాజంలో ప్రభుత్వం పట్ల భయం కలిగించే విధంగాను, అరాచకం జరుగుతుందన్న ఆందోళనను కలిగించేందుకే ఈ మరణశిక్షలు అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ సమాజం నుంచి వీటిపై అంతగా స్పందన లేకపోవడం, చైతన్యం లేకపోవడం కూడా ఒక కారణంగా మానవహక్కుల సంఘాలు పేర్కొంటున్నాయి. భారీ ఎత్తున విమర్శలు ఎదురవుతున్నా ఇరాన్ మాత్రం తన తీరును మార్చుకోవడంలేదు. నిరసనలనుంచి తప్పించేందుకు భయపెట్టి వారిని నిరసనలు మాన్పించేందుకు ఇరాన్ ఇలాంటి క్రూరత్వానికి పాల్పడుతున్నదని హక్కుల సంఘాలు ఘోషిస్తున్నాయి.



ఇరాన్

మెహసా అమ్ని అనే 22 ఏళ్ల యువతి మృతి అనంతరం ఇప్పటివరకూ కూడా ఇరాన్‌లో భారీ ఎత్తున నిరసనలు పెరుగుతున్నాయి. దేశంలో మహిళల వస్త్రధారణకు విధించిన ఆంక్షలు, మార్గదర్శకాలను నిరసన తెలిపిన ఆమెను ఎథికల్ పోలీసులు అదుపులోకి తీసుకుని హింసించడం వల్లనే చనిపోయింది. ఇరాన్‌లో అమలు చేస్తున్న ఉరిశిక్షలు ప్రభుత్వ ప్రాయోజిత హత్యలేనని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల విభాగం కూడా భావిస్తున్నది. ఎక్కువ శాతం అదుపులోనికి తీసుకున్నవారిని పోలీసులు తల్లకిందులుగా వేలాడదీసి కొట్టడం, విద్యుత్‌షాక్‌లు ఇవ్వడం, తలకు తుపాకీని గురిపెట్టి మరీ కాలు స్తామని బెదిరించి మానసికంగా హింసించి వేధించి మరీ హత్యలు చేస్తున్నారని అమ్నెస్టీ వంటి హక్కుల సంస్థలు ఆందోళనతో ఉన్నాయి. ఇరాన్‌లో మరణశిక్ష లేకాదు ఎక్కడ నిరసనలకు పాల్పడినా శిక్షలు కూడా కఠినంగానే అమలవుతున్నాయి. వృషణాలపై ఐస్‌ను పెట్టి మరీ వేధించడం, చనిపోయేంతవరకూ వారిని కొట్టి హింసించడం, ఎలుకలు ఉన్న గదుల్లోకి పంపించి రోజుల తరబడి వేధించడం వంటి చర్యలు అక్కడ మామూలయిపోయింది. ఆసుపత్రులకు చేర్పించడం అనేది అక్కడి దర్యాప్తు అధికారులకు అసలు తెలియదు. ఇలాంటి విచక్షణారహిత, క్రూరమైన శిక్షలను అమలు చేయడం అనేది ఒక్క ఇరాన్‌కే చెల్లిందన్న వార్తలను కూడా కొట్టిపారేయలేం. ప్రజాస్వామిక దేశాల్లో అయినా ఇలాంటి ఘాతుకాలపట్ల చైతన్యం రావాలి. ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థలు ఇందుకు వేదిక కావాలి. ఎంత ఆదేశం అంతర్గత వ్యవహారం అయినా వందలాది మందిని చనిపోయేంతవరకూ వేలాడదీసే మరణశిక్షలను అమలు చేయడం హింసించి మరణానికి కారకులు కావడం అనేది సభ్యసమాజం అంగీకరించని అంశం. ఇతర దేశాలతో పోలిస్తే ఇరాన్‌లో ఇలాంటి శిక్షలు అమలు చేయడం కొత్తేమీ కాదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలకు పాల్పడినా, ఆందోళనలు చేపట్టినా, ఉద్యమాలు నడిపినా వారిని అదుపులోకి తీసుకుని వారిని కుటుంబ సభ్యులకుసైతం తెలియనీయకుండా చేయడం వంటి సంఘటనలు కోకొల్లలు. అంతేకాకుండా అదుపులోకి తీసుకున్నవారిచేత కెమేరా ముందు నిలుచోబెట్టి నిర్బంధంగా నేరం అంగీకరింపచేయడం వంటివి కూడా చేస్తుంటారు. మాటవినని, దర్యాప్తు అధికారుల ఆదేశాలు పెడచెవిన పెడితేచాలు ఎక్కడలేని హింసాత్మక కార్యాచరణ తక్షణమే అమలుకు వస్తుంది. ఉత్తరకొరియాలో ఇలాంటి సందర్భాలు మరింత ఎక్కువనే చెప్పాలి. నియంతపాలన, లేదా ఏకపక్ష పాలన విధానం అమలవుతున్న దేశాల్లో వీటిని ఎక్కువ అమలు చేస్తుంటారు. సంఘ విద్రోహులు, డ్రగ్స్‌మాఫియాకు అమలు చేసే ఇలాంటి క్రూరమైన శిక్షలను ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన చేపట్టిన ఆందోళనకారులపై అమలుచేస్తున్న ఇరాన్ పాలకులు క్షమార్హులు కాదన్నది నిర్వివాదాంశం. ●

# మోటారు వాహనాల చట్టసవరణను రద్దు చేయాల్సిందే!



నీలం సంపత్

ప్రపంచ వాహనాల సంపదలో కేవలం ఒక శాతం వాహనాలను మాత్రమే కలిగివున్న మనదేశం ప్రపంచ రహదారి ప్రమాదాల్లో మాత్రం 11శాతం వాటాను మోస్తున్న అప్రతిష్ఠతో యేటా4.12 లక్షల రహదారి ప్రమాదాల్లో 1.53లక్షల మంది రోడ్డు యూజర్ల ప్రాణాలను కబళిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. రహదారి ప్రమాదాలలో ఎవరు ప్రాణాలను కోల్పోయినా వారి న్యాయాత్మక వారసులు, బంధువులు ఆ గుండెకోతనుండి బయట పడటానికి ఎంత కాలం పడుతుందో ఇదమిత్థంగా చెప్పలేం. మరోవైపు గ్రామీణ భారతంలో సరైన వైద్యసదుపాయాలు లేక బీమాపై ఎలాంటి అవగాహన లేక అమెరికా లాంటి అగ్రరాజ్యంతో పోలిస్తే ప్రమాదాలలో మరణిస్తున్న వారిసంఖ్య చాలా ఎక్కువే. ఈనేపథ్యంలో ప్రమాదాలో మరణించిన వారి ప్రాణాల విలువను డబ్బుల రూపంలో వెలకట్టడం అసాధ్యమే అయినా ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాలకు జరిగిన నష్టానికిఆర్థికంగా ఎంతోకొంత సాంత్వన చేకూర్చడంతోపాటు ప్రమాదాల్లో విధ్వంసానికి గురై తుక్కుగా మారిన లక్షల రూపాయల విలువైన వాహనాలకు సముచిత నష్టపరిహారాన్ని సమకూర్చాల్సిన బాధ్యతనుండి బీమా సంస్థలువైదొలగకుండా చేయడానికి అవసరమైన సకలచర్యలను ప్రభుత్వాలు తీసుకోవాల్సిందే. నిజానికది వాటి రాజ్యాంగపరమైన బాధ్యతగా అభివర్ణించకతప్పదు. 1939లో బ్రిటిష్ పాలనలో జారీ చేయబడిన ఈ చట్టం రహదారి ప్రమాదాలలో మరణించిన వారి న్యాయాత్మక వారసులు కుటుంబ సభ్యులకు సముచిత పరిణామలో నష్టపరిహారాన్ని సమకూర్చాల్సిన బాధ్యతను వివిధ బీమా సంస్థలూ ప్రభుత్వాలు త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందేనని చెప్పే క్రమంలో సదరు పరిహారాన్ని ఏ గరిష్ట పరిమితి లేకుండా ఎప్పుడైనా క్లెయిమ్ చేసే వెసులుబాటును కల్పించింది. తద్వారా రహదారి ప్రమాదాలలో వ్యక్తులు మరణించినప్పుడు ఆ భయంకర మానసిక వేదన నుండి సదరు కుటుంబాలు బయటపడటానికి చాలా సమయం పడుతుందనీ, ఆ తర్వాతే నష్టపరిహారం కోసం బీమా సంస్థలను ఆశ్రయించాలనే ఆలోచన అనివార్యంగా వస్తుందనే కఠోర సత్యాన్ని గుర్తించిన నేపథ్యంలో ఎంతోమానవీయ కోణంలో, మరెంతో ప్రాక్టికల్‌గా రహదారుల ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాల సభ్యుల మానసిక వేదనను పరిగణనలోకి తీసుకున్న పరాయిపాలకులు చట్టంలో ఈ విధానాన్ని పొందుపరచడం అభినందనీయమే. ఆ తర్వాత ఓ యాభైఏళ్లపాటు ఎలాంటి మార్పులూ, చేర్పులు లేకుండా కొనసాగిన ఈ చట్టానికి సెక్షన్ 166(3)ని జోడించడం ద్వారా 1988వ సంవత్సరంలో రహదారుల ప్రమాదాలలో మరణించిన వారుసంబంధిత బీమాసంస్థల నుండి నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయడానికి ఓ ఆరు నెలల కాల పరిమితిని నిర్ణయించి ఆ గడువు ముగిసినతర్వాత ఎలాంటి పరిహారాన్ని క్లెయిమ్ చేయడానికి వీల్లేదని తేల్చిచెప్పింది. అసలే అనేక సాంకేతిక కారణాలు క్లెయిమ్ కోసం సమర్పించాల్సిన పత్రాలు, రకరకాల కొర్రీల సాకుతో ప్రమాదాలలో మరణించినవారి కుటుంబాల సభ్యులకు నష్టపరిహారాన్ని ఎగవేయడానికి ప్రయత్నించే మెజారిటీ బీమా సంస్థలకు ఈ సెక్షన్ వెన్నుదన్నుగా నిలిచిందని చెప్పకతప్పదు. తదనంతరం ఓఐదు సంవత్సరాల విశ్లేషణ, అంతర్మథనం తర్వాత1994లో ప్రభుత్వం తనతప్పును తానే సరిచేసుకునే క్రమంలో మోటార్ వెహికల్ చట్టంలోని సదరు గరిష్ట కాల పరిమితి నిబంధనను తొలగిస్తూ మానవీయ కోణాన్నిమళ్లీ ఆవిష్కరించిందని చెప్పకతప్పదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19,20లను గౌరవిస్తూ ప్రభుత్వాలు తమది సంక్షేమ రాజ్యమేనని రుజువు చేసుకోవాలంటే ప్రజాసంక్షేమానికి పెద్దపీటవేయాల్సిందే. అయితే దానికి భిన్నంగా ప్రభుత్వాలు ఏ చర్యలు తీసుకున్నా అవి రాజ్యాంగ నిబంధనల ఉల్లంఘనగా భావించకతప్పదు. ఈ నేపథ్యంలో 2019లో ఇరవైఐదేళ్ల క్రితంరద్దు చేసిన మోటార్ వాహనాల చట్టం1988లోని సెక్షన్ 166(3) మళ్లీ పునరుద్ధరించడం ద్వారా ప్రజల సంక్షేమానికి భంగం కలిగించే బీమా క్లెయిమ్ కోసం గరిష్ట కాలపరిమితితో పాటు నష్టపరిహారం ఐదు లక్షలకు మించి ఉండకూడదనే నిబంధనను మళ్లీప్రవేశపెట్టింది. 1994 లోనే చరమగీతం పాడిన సదరు అమానవీయ ఆరు నెలల గరిష్ట కాలపరిమితి నిబంధనను మళ్లీచేర్చడం ద్వారా రహదారి ప్రమా




దాలలో మరణించిన వారి కుటుంబాలకు నష్టపరిహారాన్ని తిరస్కరించే వెసులుబాటును ఓ కానుకగా బీమా సంస్థలకు అందించడంతోపాటు, నష్టపరిహారం ఐదులక్షలకు మించరాదనే నిబంధనలు, ఈ దేశంలో ఎంతో బలమైనవైన బీమా సంస్థల లాబీయింగ్ లోబడి కేంద్రప్రభుత్వం తీసుకున్న చర్యలేననే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనితో రహదారి ప్రమాద కారణాల బాధిత కుటుంబాలు ఆరు నెలల్లోపు నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయని పక్షంలో వారికి శాశ్వతంగా నష్టపరిహారం దూరమై వారి కుటుంబాలు ఆర్థిక సమస్యల సుడిగుండంలో చిక్కుకుని విలవిల్లాడక తప్పదు. ఇకపోతే మొత్తం రోడ్డు ప్రమాదాలలో గుర్తు తెలియని వాహనాలు ఢీకొని మరణిస్తున్నవారు 30 శాతం కాగా వారి విషయంలో కేవలం 90రోజులలోనే నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయాలనే నిబంధన అత్యంత అమానవీయమైనదిగా అభివర్ణించక తప్పదు. గతేడాది తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలో జరిగిన ఓ రహదారి ప్రమాద మరణం నష్టపరిహారం కేసు విచారణ సందర్భంగా ఇటీవలే తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ గారి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ యమ్.వి. యాక్ట్‌లోని ఈ ఆరు నెలల కాలపరిమితి నిబంధన అమానవీయమైనదే కాదు, రాజ్యాంగ విరుద్ధమైనదని తేల్చి చెప్తూ ఈ నిబంధనను పునఃపరిశీలించాల్సినందిగా కేంద్ర న్యాయశాఖ కార్యదర్శి, మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌కు ఆదేశాలనిస్తూ ఫిబ్రవరి రెండవ తేదీలోపు కేంద్ర ప్రభుత్వ స్పందనను తెలియచేయాలని అటార్నీజనరల్‌ను కోరడం గమనార్హం. సదరు కేసులో ప్రతివాదిగా ఉన్న ఐ.సి.ఐ.సి.ఐ లాంబార్డ్ కంపెనీకి సైతం నోటీసులు ఇస్తూ ఈ కేసును విచారించి పరిష్కరించడానికి సహకరించాల్సిందిగా సీనియర్ న్యాయవాదియైన పి.శ్రీరఘురాం అమికస్ క్యూరీగా నియమించడం ఈ అమానవీయ సెక్షన్ రద్దువైపు ఓ ముందడుగుగా భావించాల్సిందే. రోడ్డు ప్రమాదాలలో విగతజీవులవుతున్న వారిలో మెజారిటీ మృతులు మధ్యతరగతి, అల్పాదాయ వర్గాలకు చెందినయువకులే. వారి కుటుంబాల ఆకలి తీర్చే బాధ్యతను నెరవేరస్తున్న వారే కావడం బహిరంగ రహస్యమే. రోడ్డుప్రమాదాలలో వారి అకాల మరణం, వారి కుటుంబాలకు తీర్చలేని ఆర్థిక నష్టాన్ని చేకూరుస్తున్నందున సంక్షేమ రాజ్యం వారి కుటుంబాలకు సముచిత నష్టపరిహారాన్ని సమకూర్చే విధంగా నిర్ద్వంద్వంగా ఆరునెలల గరిష్టకాల పరిమితిని తొలగించాల్సిందే. దానితోపాటు ప్రమాదాలలో జరిగిన నష్టాలను శాస్త్రీయంగా లెక్కించకుండా నష్టమెంత జరిగినా పరిహారం మాత్రం ఐదు లక్షలకు మించరాదనే నిబంధనను సైతం రద్దు చేయాల్సిందే. ఈ దేశంలో రహదారి ప్రమాదాలు ఓ మహమ్మారి రూపాన్ని సంతరించుకుంటూ యేటా లక్షలసంఖ్యలో జనహననంతోపాటు వేల కోట్ల రూపాయల ఈ దేశ సంపదను విధ్వంసం చేస్తున్నాయి. ఓవైపు రోడ్డు ప్రమాదాలలో మరోవైపు సదరుప్రమాదాల మరణాలలో దేశంలోనే తెలంగాణరాష్ట్రం తొలి పదిస్థానాలలో కొనసాగుతున్న అప్రతిష్టకలిగివున్న నేపథ్యంలో సదరు ప్రమాదాల నివారణ కోసం ప్రమాదరహిత ప్రయాణయోగ్యమైన రోడ్ల నిర్మాణంతోపాటు సదరు రోడ్లపై ప్రాణాంతకాలుగా మారుతున్న బ్లాక్‌హోల్స్‌ని గుర్తించి తొలగించాలి. అదేవిధంగా వెహికల్ ఫిట్‌నెస్‌ని ఎప్పటికప్పుడు తనిఖీచేయాలి. సరైన డ్రైవింగ్ లైసెన్సులతోపాటు నైపుణ్యాలు గలవ్యక్తులే వాహన చోదకులుగా వ్యవహరించేలా తగుచర్యలు తీసుకోవడంతోపాటు కాలానుగుణంగా డ్రైవర్లకు పునశ్చరణ శిక్షణ అనివార్యంగా ఇప్పించాల్సిందే. మరోవైపు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఇంకా మెడికో లీగల్ కేసుల సమస్య ఎదురవుతుందేమోనని పౌరులు అపోహాలో ఉన్నారు. కాబట్టి గుడ్ సమరిటన్ లాప్రకారం గోల్డెన్ అవర్‌లో ప్రమాద బాధితులను సమీప ఆస్పత్రులకు చేర్చే సందర్భంలో సదరువ్యక్తులకు పోలీసులు ఏ రకమైన ఇబ్బందులకు గురిచేయరు. దానికి అదనంగా ప్రమాదబాధితుల ప్రాణాలను కాపాడిన తృప్తి, ప్రభుత్వ ప్రశంసతోపాటు ఐదువేల నుండి లక్ష రూపాయల వరకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందించబడతాయి. ఈ మార్గదర్శకాలపట్ల ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత ప్రభుత్వాలతోపాటు యన్.జి.ఓలు నిర్వర్తించాల్సిందే. తద్వారా మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చు. వీటన్నింటిని గాలికొదలి యేటా జనవరి మాసంలో ఓవారం రోజులు రోడ్డు భద్రతాఉత్సవాలతో, పెద్ద పెద్ద హోర్డింగ్‌లూ, ప్రకటనలకే ప్రభుత్వాలు పరిమితమై ఉంటే రహదారి ప్రమాదాల రక్కసి కబంధహస్తాల నుండి రోడ్ యూజర్లని కాపాడటానికి ఐరాస్టే, ఐరాడ్ లాంటి ప్రపంచ బ్యాంక్ ప్రాయోజిత రహదారి ప్రమాదాల నివారణ పథకాలెన్ని ప్రవేశపెట్టినా ఆశించిన ఫలితాలను రాబట్టుకోవడం అసాధ్యమే. ●

# అమెరికాలో పోలీసుల హింసకు ఓ యువకుడు మృతి

## ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

**వాషింగ్టన్, జనవరి 28:** అమెరికాలో పోలీసుల తీరు మరోసారి వివాదాస్పదంగా మారింది. కొన్నిరోజుల క్రితం ఓ యువకుడిపై జరిపిన హింసాత్మక దాడి ఘటన వివరాలు ఆలస్యంగా వెలుగు చూశాయి. పోలీసుల దౌర్జన్యం వల్ల తీవ్ర గాయాలపాలైన యువకుడు మూడు రోజుల తర్వాత మరణించాడు. పోలీసులు ఆ యువకుడి పట్ల ప్రవర్తించిన తీరుకు సంబంధించిన ఫుటేజ్‌ను అధికారులు బహిర్గతం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి..మృతుడి పేరు టైర్ నికోల్స్(29).. ట్రాన్స్‌పోర్టు కంపెనీ ఫెడ్‌ఎక్స్‌లో పని చేసేవాడు. మెంఫిస్ నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించాడనే కారణంతో ఈ నెల 7న అతడిని పోలీసులు ఆపారు. తాను ఏ తప్పూ చేయలేదని యువకుడు చెబుతున్నా పోలీసులు అతడని వాహనంలో నుంచి నేలపైకి లాగారు. నికోల్స్ చేతులు విరగ్గొట్టమని ఓ పోలీస్ అధికారి ఆదేశించడం వీడియో ఫుటేజ్‌లో వినిపిస్తోంది. అతడు వారి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయగా పెప్పర్ స్ప్రే ప్రయోగించారు. ఎలక్ట్రిక్ షాక్ వెపన్ వాడారు. చాలాసేపు అతడిని కొట్టారు. అతడు బాధతో విలవిల లాడుతున్నా కనికరం చూప కుండా హింసించారు. జనవరి 7న ఈ ఘటన జరగ్గా.. చికిత్స పొందుతూ నికోల్స్ 10న మృతి చెందాడు. నికోల్స్ మరణంతో ఆయన కుటుంబాన్ని తీవ్ర విషాదం అలుముకుంది. ఈ ఘటనపై అధ్యక్షుడు జోబైడెన్ స్పందించారు. మృతుడి కుటుంబసభ్యులతో మాట్లాడారు. తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ వీడియో ఫుటేజ్ ప్రజల్ని ఆగ్రహానికి గురి చేస్తుంద్ని అంటూ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనకు పాల్పడిన ఐదుగురు నల్లజాతి పోలీసులపై అధికారులు చర్యలు తీసుకున్నారు. వారిపై హత్యానేరం కింద అభియోగాలు నమోదు చేశారు. ఈ ఘటనలో మృతి చెందిన నికోల్స్ కూడా నల్లజాతీయుడే కావడంతో జాతి వివక్ష సమస్య లేదు.

# చివరి దశకు చేరుకున్న రాహుల్ జోడోయాత్ర



## అవంతి పోరా నుంచి భారీగా సాగిన పాదయాత్ర

### రేపు శ్రీనగర్‌లో భారీ బహిరంగసభ

**శ్రీనగర్, జనవరి 28:** భద్రతాలోపాలకారణంగా నిలిపివేసిన జోడోయాత్రను రాహుల్‌గాంధీ జమ్ములో మళ్లీ పునరుద్ధరించారు. జమ్ము ప్రాంతంలోని అవంతిపోరానుంచి ప్రారంభించారు. దక్షిణకాశ్మీర్ లోని ఖ్వాజిగండ్‌ప్రాంతంలో భద్రతా లోపాల కారణంగానే తనను యాత్రను నిలిపి వేయాలని ఒత్తిడిచేసారని రాహుల్ ఈసందర్భంగా ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ కూడా భద్రతా లోపాలు రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతా రాహిత్యమేనని తెలుస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు, విపక్షనేత మల్లి ఖార్జున్‌ఖర్గే ఈమేరకు హోంమంత్రి అమిత్‌షా కు సైతం లేఖరాని వెంటనే జోక్యంచేసుకోవాలని కోరారు. రానున్న రెండురోజుల్లో భారీ ఎత్తున జనం వచ్చే అవకాశం ఉందని అందువల్ల తమ నాయకుడికి భద్రతను పెంచాలని కోరారు. 30వ తేదీ శ్రీనగర్‌లో తుదివిడత కార్యక్రమం జరుగుతుందని, అనేకమంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరికొందరు కీలక రాజకీయ పార్టీల నుంచి ప్రముఖులు హాజరవుతున్నందున భద్రతను పెంచాలని ఖర్గే తన లేఖలో పేర్కొన్నారు. అవంతిపోర, పుల్వామా ప్రాంతాల్లోని గులామ్ అహ్మద్ మీర్ మాట్లాడుతూ భద్రతా లోపాలవల్లనే యాత్ర రద్దయిందని, వేలాదిగా ప్రజలు జోడోయాత్రలో చేరేందుకు ముందుకు వచ్చారని, తొమ్మిది కిలోమీటర్ల పొడవున ఉన్న టన్నెల్‌లో భద్రత లేమి కనిపించిందని ఆరోపించారు. జోడోయాత్ర ముగింపుసభకు అన్ని కీలక రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, అధ్యక్షులకు లేఖలు రాసారు. వీరిలో కొందరు వస్తున్నట్లు చెప్పారు. మరికొందరురాలేమని కూడా చెప్పారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఇప్పటికే తాను రాలేకపోతున్నట్లు స్పష్టంచేసారు. సుదీర్ఘ పాదయాత్రనునిర్వహించిన రాహుల్ గాంధీని పార్టీశ్రేణులు అభినందిస్తున్నాయి. 3500 కిలో మీటర్లమేర 145 రోజులపాటుజరిగిన ఈయాత్ర దేశవ్యాప్తంగా పార్టీశ్రేణులను ఆకర్షించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 93 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,82,530

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 93 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,530కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,949మంది కోలుకోగా 1842 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,739కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,103కి చేరగా,79,88,601 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,605కి చేరింది.అందులో 67,56,850మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,826 చేరింది.అందులో 40,32,352మంది కోలుకున్నారు.

## బ్రిటిష్ దురాగతాలపై డాక్యుమెంటరీ ఎందుకు తీయలేదు?

**తిరువనంతపురం, జనవరి 28:** ప్రధాని నరేంద్ర మోడీపై బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీ దేశ విదేశాల్లో పెను దుమారమే రేపింది. దీన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. డాక్యుమెంటరీకి సంబంధించిన లింకులను బ్లాక్ చేయాలని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌ని ఆదేశం చింది. మరోవైపు దేశవ్యాప్తంగా ఈ డాక్యుమెంటరీని ప్రతిపక్షాలు, వాటి అనుబంధ విద్యార్థి సంఘాలు ప్రదర్శి స్తున్నాయి. దీంతో కొన్ని చోట్ల గొడవలు జరుగుతు న్నాయి. ఈ నేపథ్యంలో స్పందించిన కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ బ్రిటిష్ దురాగతాలపై డాక్యుమెంటరీ ఎందుకు తీయలేదని బిబిసిని ప్రశ్నించారు. భారతదేశం ప్రపంచవ్యాప్తంగా బాగా రాణిస్తోందని, దీంతో విదేశీ డాక్యుమెంటరీ నిర్మాతలునిరాశకు గురయ్యారని ఎద్దేవా చేశారు. న్యాయవ్యవస్థ తీర్పుల కన్నా ఆ డాక్యుమెంటరీని నమ్ముతున్న వారిని చూసి తాను చింతిస్తున్నానని ప్రతిపక్షాలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తిరువనంతపురంలో మీడియాతో మాట్లాడిన ఆరిఫ్‌ఖాన్ ఇది భారతదేశం జి20 అధ్యక్ష పదవిని చేపట్టిన సమయం. ఈ డాక్యుమెంటరీని తీసుకురావడానికి ఈ నిర్దిష్ట సమయాన్నే ఎందుకు ఎంచుకున్నారు? ప్రత్యేకించి భారతదేశం తన స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోలేదని, దేశం ముక్కలవుతుందని స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో అంచనావేసిన వారి నుంచి వచ్చిన డాక్యుమెంటరీ ఇది అని అన్నారు.



బిబిసిని ప్రశ్నించిన కేరళ గవర్నర్



## 69.66 కోట్ల ఆస్తులు జప్తుచేసిన ఇడి

**న్యూఢిల్లీ, జనవరి 28:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు 69.66 కోట్ల ఆస్తులను జప్తుచేసారు. మహారాష్ట్ర, కర్ణాటకల్లో నమోదయిన కేసులకు సంబంధించి మనీలాండరింగ్ నిరోధక చట్టం దర్యాప్తులోభాగంగా ఈ జప్తునిర్వహించినట్లు ఇడి ప్రకటన విడుదలచేసింది. టిడిఎస్, రీఫండ్ 263 కోట్లరూపాయలు అక్రమ పద్దతుల్లో పొందినట్లు రుజువుకావడంతో ఈజప్తుజరిగింది. ఆదాయపు పన్నులోని ఒక సీనియర్ టాక్స్ అసిస్టెంట్ మరికొందరి ప్రమేయంతోనే ఈ కుంభకోణం జరిగింది. జప్తుచేసిన ఆస్తుల్లో భూమి, ఫ్లాట్లు, లగ్జరీ కార్లు ఉన్నాయి. భూషన్ అనంత్‌పాటిల్ రాజేష్ శెట్టి, సారికా శెట్టి, కృతి వర్మ ఇతరులు ఉన్నారు. ఏజెన్సీ ఇప్పటివరకూ స్తంభన ఉత్తర్వులు జారీచేసిందని ప్రకటించింది. అలాగే 33 బ్యాంకు ఖాతాలు కూడా స్తంభింపచేసింది. మొత్తం 96.23 కోట్లరూపాయల ఎస్తంభింపచేసింది. అలాగే 2.85 లక్షల నగదును కూడా స్వాధీనంచేసుకుంది. సిబిఐ నమోదుచేసిన ఎఫ్‌ఐఆర్ ఆధారంగా ఈకేసునమోదుచేసారు. సీనియర్ ట్యాక్స్ అసిస్టెంట్ తనాజి మండల్ అధికారి ఆర్‌ఎస్‌ఎ ధృవీకరణ టోకెన్లు సాధించి సూపర్‌వైజర్‌స్థాయి అధికారులు లాగిన్‌క్రెడెన్షియల్స్ పొంది అక్రమాలకు పాల్పడ్డారు. బోగస్ టిడిఎస్ రీఫండ్లను చేసినట్లు తేలింది. వివిధ బ్యాంకు ఎకౌంట్లకు జమచేసారు. పాటిల్‌కు చెందిన ఎస్‌బి ఎంటర్‌ప్రైజెస్‌కు జమచేసినట్లు తేలింది. సిబిఐ ఇప్పటికే ఈ ఇన్‌స్పెక్టర్‌పై ఛార్జిషీటు దాఖలుచేసింది.

## కేంద్రమంత్రి రిజిజుకు జస్టిస్ నారిమన్ కౌంటర్!

### కొలీజియం వ్యాఖ్యలను తప్పపట్టిన న్యాయమూర్తి



**ముంబయి, జనవరి 28:** న్యాయకోవిదుడు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రోహింగ్టన్ ఫాలీ నారిమన్ చేసిన వ్యాఖ్యలు న్యాయవ్యవస్థలో విస్తృత చర్చకు దారితీసాయి. కొల్లిజియం వ్యవస్థకు వ్యతిరేకంగా కేంద్ర న్యాయశాఖమంత్రి కిరణ్ రిజిజు చేస్తున్న వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. న్యాయమూర్తుల నియామకప్రక్రియ ఆలశ్యమైతే ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లినట్లేనన్నారు. కొలిజియం వ్యవస్థ పరంగా కేంద్రం వర్సెస్ న్యాయవ్యవస్థమధ్య వైరుధ్యం కొనసాగుతోందని, న్యాయవ్యవస్థ అసలు పారదర్శకంగా లేదని, న్యాయమూర్తుల నియామక ప్రక్రియకూడా పాతపద్దతిలోనే కొనసాగాలంటూ వ్యాఖ్యలుచేసారు. అయితే ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రిపైనే విమర్శలు ఎక్కుపెట్టారు. కోర్టు ఇచ్చే తీర్పులు తప్పో ఒప్పో ఏమైనాసరే వాటిని అంగీకరించాల్సి ఉంటుందని, మీవిధులకు మీరు కట్టుబడి ఉండాల్సిన బాధ్యత ఉందని న్యాయశాఖమంత్రిని ఉద్దేశించి వ్యాఖ్యలుచేసారు. న్యాయవ్యవస్థలో పారదర్శకత అవసరం అని విమర్శించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఒకపౌరుడిగా మీరు విమర్శించవచ్చని,అయితే మీరు ఒక యంత్రాంగం. కోర్టులు ఎలాంటి తీర్పులు ఇచ్చినా కట్టుబడాల్సిందే. అంగీకరించాల్సిందేనని అన్నారు. స్వతంత్రంగా ఏమాత్రం బెదరక తీర్పులిచ్చే న్యాయమూర్తులుదేశానికి అవసరమని వాళ్లే లేకపోతే న్యాయవ్యవస్థ కుప్పకూలిపోతుందని దేశం కొత్త చీకటియుగంలోకి వెళిపోతుందని నారీమన్ అన్నారు. కొలిజియం ప్రతిపాదనలను నిర్వీర్యం చేసే ఆలోచన ఎంతమాత్రం మంచిదికాదన్నారు. కొల్లిజియం సిఫారసులకు కేంద్ర ప్రభుత్వ స్పందన 30 రోజుల గడువు ఉండాలని, స్పందన లేకుంటే సిఫారసులు వాటంతటవే ఆమోదించే చట్టం రావాలని సుప్రీంకోర్టుకు సూచించారు. కొల్లిజియం స్వతంత్రంగా లేకపోతే దాని నిర్ణయాలు ఒకరిద్దరికే అనుకూలంగా వస్తాయన్నారు. కొల్లిజియం వ్యవస్థనుపటిష్టంచేసేందుకు చర్యలు తీసుకోకుండా దాన్ని తొలగించాలనిచూడకూడదని చెప్పారు.

## రష్యా దాడిలో 10మంది ఉక్రెయిన్ పౌరులు మృతి

**కీవ్, జనవరి 28:** రష్యా జరిపిన క్షిపణి, డ్రోన్ దాడుల్లో తమ దేశానికి చెందిన 10మంది పౌరులు మరణించారని ఉక్రెయిన్ తెలిపింది. మరో 20 మంది గాయపడ్డారని పేర్కొంది. ఈ మేరకు ఆ దేశ అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. మరణించినవారిలో ఖేర్సన్‌కు చెందిన ఇద్దరు, డోనెట్స్క్‌కు చెందిన ఇద్దరున్నారని తెలిపింది. శుక్రవారం ఈ ఘటన జరగ్గా..గురువారం రష్యా జరిపిన దాడిలో 11మంది ఉక్రెయిన్‌వాసులు మరణించారు.

తమ దేశానికి అత్యాధునిక యుద్ధ ట్యాంకులను సరఫరా చేస్తామని అమెరికా, జర్మనీ ప్రకటించిన నేపథ్యంలో రష్యా దాడులను ఉధృతం చేసిందని ఉక్రెయిన్ పేర్కొంది. మరోవైపు తమ దేశంలో కలిపేసుకున్నామని చెబుతున్న డోనెట్స్క్, లుహాన్స్క్, జపోరిజియా, ఖేర్సన్‌లను మాస్కో టైమ్ జోన్‌లోకి తీసుకున్నట్లు రష్యా ప్రకటించింది. ఇప్పటివరకూ అవి కీవ్ టైమ్‌జోన్‌లో ఉండేవి.

# బ్రిటన్‌ప్రధానికి సొంతపార్టీనుంచే అసమ్మతి



**లండన్, జనవరి 28:** బ్రిటన్‌ప్రధాని రిషిసునాక్ సొంతపార్టీ సభ్యులనుంచే మరోసారి తిరుగుబాటును ఎదుర్కొంటున్నారు. పోర్నోగ్రఫీ వెబ్‌సైట్‌లను పిల్లలు యాక్సెస్ చేయకుండా నిరోధించే చట్టాన్ని మరింత కఠిన తరంచేయడానికి ప్రయత్నిస్తోంది. దీనితో అశ్లీల విడియోలు పొందేందుకు స్పష్టమైన వయసును నిర్ధారించాల్సి ఉంది. ఆన్‌లైన్‌భద్రతా బిల్లు సవరణల ప్రకారం చట్టంగా మారిన ఆరు నెలల్లోపు అన్ని పోర్న్ వెబ్‌సైట్‌లు వయసు ధృవీకరణ వ్యవస్థలను తప్పనిసరిగా అమలుచేయాలి. హానికరమైన కంటెంట్‌ను తొలగించడంలో విఫలమైతే టెక్‌సంస్థల యాజమాన్యాలు జైలుశిక్షను ఎదుర్కొనాల్సి ఉంటుంది. ఈ నెల ఆరంభంలో టోరీ ఎంపిల తిరుగుబాటు అనంతరం చట్టసభల నుంచి వచ్చిన డిమాండ్లను ప్రధాని సునాక్ ఆమోదించారు. అయితే మారుతున్న సాంకేతికతకు అనుగునంగా చట్టాలు సాధారణం కావాలని ప్రభుత్వం వాదిస్తుండగా పోర్నోగ్రఫీ చిన్నారులకు హానికరమని తక్షణ చట్టం అవసరమని కన్సర్వేటివ్‌సభ్యులు వాదిస్తున్నారు. ఇంటర్నెట్‌ను పిల్లలు వినియోగిస్తున్న సమయంలో ఈవెబ్‌సైట్‌ల బారిన పడకుండా వారినినిరోధించేందుకు రూపొందించిన ఆన్‌లైన్ సేఫ్టీ బిల్లును ఎగువసభ ఆమో దించింది. కొత్తసవరణలు ఫిబ్రవరిలో చర్చకువచ్చే అవకాశం ఉంది. ఆన్‌లైన్‌జూదంకోసం విని యోగించిన కఠినమైన వయసు ధృవీకరణ పద్దతులను ఉపయో గించడం ద్వారా 18 ఏళ్లపైబడి ఉన్నారని నిరూపించాలని డిమాండ్ చేసారు. ఐడికార్డు లేదా క్రెడిట్‌కార్డు వివరాలను ఉపయోగించడం అయితే పెద్దలకు మాత్రమే సైట్‌లకోసం టెక్‌సంస్థలు వయసు తనిఖీలనుప్రవేశపెట్టడానికి ప్రయత్నించడం ఇదేమీ తొలిసారికాదు. 2017 డిజిటల్‌ఎకానమి చట్టం వయసుధృవీకరణ నిబంధనలను కలిగి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆమోదించలేదు. తప్పనిసరిగా వయసుధృవీకరణకు స్పష్టమైన టైమ్‌టేబుల్ నిబద్ధత అవసరం అనిసవరణలను పర్యవేక్షిస్తున్న కన్సర్వేటివ్ పీర్‌జేమ్స్ బెథెల్ వెల్లడించారు. ప్రస్తుత నిబంధనల్లో చాలా లొసుగులున్నాయి. వాటి అమలు టైమ్‌టేబుల్‌కూడా సరిగాలేదన్నారు. వెబ్‌కామ్‌లేదా ఫోన్‌కెమేరాతో వారి ముఖాన్ని విశ్లేషించి వయసును అంచనావేసే సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించడంతో సహా ధృవీకరణకు సంబంధించిన ఇతర విదానాలకు ఎలాంటి గుర్తింపుపత్రాలు అవసరంలేదని యోతి రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించినవారు ఈ విదానాన్ని ఇప్పటికే వినియోగిస్తున్నట్లు తేలింది. భారత సంతతికిచెందిన రిషి సునాక్ గత ఏడాది అక్టోబరులోబ్రిటన్‌ప్రధానిగా ఎంపికయి చరిత్రసృష్టించారు. అంతకుముందుప్రధానిగా ఎంపికయని లిజ్‌ట్రస్ నెలరోజులకే రాజీనామాచేసారు.



# కూలిన 3 యుద్ధ విమానాలు

## మధ్యప్రదేశ్‌లో సుఖోయ్..మిరాజ్ ఢీ - ఓ పైలట్ మృతి, ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు - రాజస్థాన్‌లో కూలిన మరో యుద్ధ విమానం

**మొరెనా,భరత్‌పూర్, జనవరి 28:** భారత్ వాయుసేనకు శనివారం భారీ నష్టం జరిగింది. రెండు రాష్ట్రాల్లో జరిగిన రెండు ప్రమాదాల్లో మూడు యుద్ధ విమానాలు అగ్నికి ఆహుతయ్యాయి. మధ్యప్రదేశ్‌లో శిక్షణలో ఉన్న రెండు ఫైటర్ జెట్లు కూలిపోయాయి. యుద్ధ విమానాలు ఒకదానికొకటి ఢీకొని ఈ ప్రమాదం జరిగింది. అటు రాజస్థాన్‌లోనూ ఓ యుద్ధ విమానం కూలింది. మధ్యప్రదేశ్ ఘటనలో మొత్తం ముగ్గురు పైలట్లు ప్రమాదంలో చిక్కుకోగా, వారిలో ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. ఒకరు తీవ్ర గాయాలతో మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి..రోజువారీ శిక్షణలో భాగంగా మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ ఎయిర్ బేస్ నుంచి గాల్లోకి ఎగిరిన సుఖోయ్..30, మిరాజ్..2000 విమనాలు కాసేటికే ఒకదానికొకటి ఢీకొని కుప్పకూలాయి. మొరెనా ప్రాంతంలో శకలాలు పడినట్లు సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు ప్రమాదస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. సుఖోయ్‌లో ఇద్దరు, మిరాజ్‌లో ఒక పైలట్ ఉన్నట్లు వాయుసేన అధికారులు తెలిపారు. వీరిలో ఇద్దరు ప్రాణాలతో బయటపడగా, ఒకరు తీవ్ర గాయాలతో మృతి చెందారు. స్వల్ప గాయాలతో బయటపడ్డ ఇద్దరు పైలట్లను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంపై భారత వాయుసేన దర్యాప్తునకు ఆదేశించింది. ఈ ఘటనపై వాయుసేన చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి..రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు నివేదించారు. పైలట్ల పరిస్థితిపై రాజ్‌నాథ్ ఆరా తీశారు. ఇటు రాజస్థాన్ భరత్‌పూర్‌లో ఓ విమానం నేలకూలింది. తొలుత అది ఛార్టర్డ్ విమానం అనుకున్నారు. తర్వాత అది కూడా వాయుసేనకు చెందిన యుద్ధ విమానమేనని తేలింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

## సరిహద్దులో ఇండియా, చైనా దళాల మధ్య మరిన్ని ఘర్షణలు జరగొచ్చు - అంచనా వేసిన భారత్



**న్యూఢిల్లీ, జనవరి 28:** వాస్తవాధీన రేఖ వెంబడి చైనా కొన్నేళ్లుగా ఆక్రమణలకు పాల్పడుతోందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే విషయమై ఇటీవల డిజిపిల సదస్సులో సమర్పించిన ఓ నివేదికలో ఆందోళనకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతంలో చైనా తన సైనిక స్థావరాలను ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో భారత్, చైనా దళాల మధ్య మరిన్ని ఘర్షణలు జరగొచ్చని భారత్ అంచనా వేస్తున్నట్లు అందులో పేర్కొంది. ఈ నివేదికను విశ్లేషిస్తూ ఓ అంతర్జాతీయ వార్తా సంస్థ కథనాన్ని వెలువరించింది. కొన్నేళ్లుగా భారత్, చైనాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు, సరిహద్దు భద్రతా దళాల నుంచి నిఘా సంస్థలు సేకరించిన సమాచారం ఆధారంగా ఈ నివేదిక రూపొందించినట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రాంతంలో తమ ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా చైనా సైన్యం మౌలిక సదుపాయాలను ముమ్మరంగా చేపడుతోంది. కొన్నేళ్లుగా జరిగిన ఘర్షణలు, ఉద్రిక్తతలను విశ్లేషిస్తే 2013,14 తర్వాత ప్రతి రెండు, మూడేళ్లకు వీటి తీవ్రత మరింత పెరిగింది. ఇలా ఇరు దేశాల సైనిక శక్తుల మధ్య ఘర్షణలు తరచూ చోటుచేసుకుంటున్నాయి అని తాజా నివేదిక పేర్కొంది. ఈ క్రమంలోనే తూర్పు లద్దాఖ్‌లో చాలా గస్తీ పాయింట్లను భారత్ కోల్పోయిందని తెలిపింది. తూరు లద్దాఖ్‌లో 2020లో జరిగిన ఘర్షణల్లో 24 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారు. అనంతరం ఇరు దేశాల నడుమ తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అయితే సైనికాధికారుల మధ్య పలు దఫాల్లో చర్చలు జరగడంతో అవి కొలిక్కి వస్తున్నట్లే కనిపించాయి. కానీ ఇదే సమయంలో రెండు వర్గాల మధ్య మరోసారి ఘర్షణ చోటుచేసుకోవడంతోపాటు భారత భూభాగాన్ని చైనా ఆక్రమిస్తోందని తెలియడంతో అవి మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.

## సామాజిక మాధ్యమాలపై ఫిర్యాదుల పరిశీలనకు మూడు ప్రత్యేక కమిటీలు

**న్యూఢిల్లీ, జనవరి 28:** సామాజిక మాధ్యమాలు, ఇతర ఇంటర్నెట్ ఆధారిత వేదికల్లోని సమాచారం, ఇతర అంశాలపై వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం మూడు గ్రివాన్సెస్ అప్పిలేట్ కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రతి కమిటీలో ఒక చైర్‌పర్సన్, వివిధ ప్రభుత్వ సంస్థల నుంచి ఇద్దరు పూర్తికాల సభ్యులు, పరిశ్రమకు సంబంధించిన విశ్రాంత సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు ఉంటారని, వీరి పదవీకాలం మూడేళ్లని పేర్కొంది. ఫిర్యాదులపై తొలుత ఆయా సామాజిక మాధ్యమాలు చేపట్టిన చర్యలపై వినియోగదారులు సంతృప్తి చెందకపోతే ఈ కమిటీలను సంప్రదించవచ్చు. నోటిఫికేషన్‌లో వెల్లడించిన వివరాల ప్రకారం తొలి కమిటీ అధ్యక్షుడు కేంద్ర హోం మంత్రిత్వశాఖ పరిధిలోని భారత సైబర్ నేరాల నిరోధక సమన్వయ కేంద్రం సిఇఒ. సభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి అశుతోష్ శుక్లా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మాజీ చీఫ్ జనరల్ మేనేజర్, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ సునీల్ సోని. రెండో కమిటీ అధ్యక్షుడు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని పాలసీ అండ్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఇంఛార్జి జాయింట్ సెక్రటరీ. సభ్యులు ఇండియన్ నేవీ రిటైర్డ్ కమొడోర్ సునీల్‌కుమార్ గుప్త, ఎల్ అండ్ టి ఇన్ఫోటెక్ మాజీ ఉపాధ్యక్షుడు కవీంద్రశర్మ. మూడో కమిటీ అధ్యక్షుడు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి మంత్రిత్వశాఖలో సీనియర్ సైంటిస్ట్ కవితా భాటియా. సభ్యులు భారతీయ రైల్వే మాజీ ట్రాఫిక్ సర్వీస్ అధికారి సంజయ్ గోయెల్, ఐడిబిఐ ఇంటెక్ మాజీ ఎండి, సిఇఒ క్రిష్ణగిరి రఘోత్తమరావు.


## భారీగా పతనమైన పాక్ రూపాయి విలువ

### ఒక్కరోజే రూ.34 క్షీణత



**కరాచీ, జనవరి 28:** తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్‌కు మరో షాక్ తగిలింది. ఆ దేశ రూపాయి విలువ భారీగా పతనమైంది. తాజాగా డాలర్‌తో పోలిస్తే పాక్ రూపాయి విలువ రూ.262.60గా నమోదైంది. 1999 తర్వాత మొదటిసారి ఒక్కరోజే రూ.34 క్షీణించింది. మార్కెట్ ప్రారంభంలో రూ.265కు పడిపోయిన రూపాయి విలువ..ఒక దశలో రూ.266కు దిగిపోయి చివరకు రూ.262.60 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) సూచనతో ద్రవ్య మారకపు రేటుపై నిబంధనలను తాజాగా పాకిస్థాన్ సడలించింది. ఆ తర్వాత రూపాయి విలువ భారీగా పతనం కావడం గమనార్హం. రూపాయి విలువ పతనం కావడం వల్ల దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు పెరుగుతాయన్నది తెలిసిందే. ఇప్పటికే ఇంధనం, ఆహారం ధరలు పెరగడంతో సతమతమవుతున్న పాక్ ప్రజలు మరింత ఇబ్బందులపాలు కానున్నారు. ఫిబ్రవరిలో ఐఎంఎఫ్ నిధులు విడుదల చేస్తుందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పాక్ ఆర్థిక పరిస్థితి శ్రీలంకకన్నా దిగజారిన దుస్థితి. అప్పుల ఊబీలో కూరుకుపోయిన పాక్..అంతర్జాతీయ సాయం కోసం ఎదురు చూస్తోంది.

## జార్ఖండ్‌లోని ఆస్పత్రిలో అగ్నిప్రమాదం - డాక్టర్ దంపతులుసహా ఆరుగురు మృతి



**ధన్‌బాద్, జనవరి 28:** జార్ఖండ్‌లోని ఓ ఆస్పత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఆరుగురు మరణించారు. మృతుల్లో ఇద్దరు డాక్టర్ దంపతులున్నారు. శుక్రవారం రాత్రి ధన్‌బాద్ నగరం పురానాబజార్‌లోని హాజ్రా ఆస్పత్రిలో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. ఆస్పత్రి రెండో అంతస్తులో షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ అగ్ని ప్రమాదం జరిగింది. మంటలు మొదటి అంతస్తుకు వ్యాపించాయి. అగ్ని కీలలతో దట్టమైన పొగ కమ్ముకుంది. మొదటి అంతస్తులోని వారంతా ఆ సమయంలో నిద్రలో ఉండటం వల్ల ఈ ప్రమాదం నుంచి బయటపడలేకపోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దాంతో, ఇద్దరు డాక్టర్లుసహా మొత్తం ఆరుగురు ఈ ప్రమాదంలో మరణించారు. మరణించిన డాక్టర్ దంపతుల పేర్లు వికాస్ హాజ్రా, ప్రేమ హాజ్రా. ప్రమాదం జరిగినపుడు ఆస్పత్రిలో చిక్కుకున్న మరో 9మందిని స్థానికులతో కలిసి అగ్నిమాపక సిబ్బంది కాపాడారు. ప్రమాదం గురించి తెలియగానే రెండు ఫైర్ ఇంజిన్లను అధికారులు అక్కడికి పంపారు. ఆ 9మంది స్వల్పంగా గాయపడగా సమీపంలోని పాటలీపుత్ర ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఆస్పత్రిలో మంటలు ఆర్పే యంత్రాలుగానీ, సెక్యూరిటీ సిబ్బందిగానీ లేకపోవడాన్ని అధికారులు గుర్తించారు.



ఇటీవల ఫ్లోరోసిస్ ఉద్యమ కెరటం అంశాలస్వామి ఇంటికి వెళ్లిన మంత్రి కెటిఆర్ ,ఇన్‌సెట్-స్వామి (ఫైల్)

# ఫ్లోరోసిస్ ఉద్యమకెరటం అంశాలస్వామి ఇకలేరు

### అదుపుతప్పిన ట్రైసైకిల్.. తీవ్రంగా గాయపడి మృతి

### పాడె మోసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల

**మర్రిగూడ, జనవరి 28, ప్రభాతవార్త:** ఫ్లోరోసిస్ ఉద్యమానికి నిలువెత్తు నిదర్శనం అంశాల స్వామి. ప్రమాదవశాత్తు అంశాల స్వామి మృతి చెందిన సంఘటన మర్రిగూడ మండల పరిధిలోని శివన్నగూడలో జరిగింది. ఓ స్వచ్ఛంద సంస్థ విరాళంగా అందజేసిన ఎలక్ట్రానిక్ ట్రైసైకిల్ డ్రైవింగ్ నేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ట్రైసైకిల్ శుక్రవారం సాయంత్రం అదుపుతప్పి కిందపడిపోవడంతో గాయపడిన అంశాలస్వామి(37) మృతి చెందారు. నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడ మండల పరిధిలోని శివన్నగూడేనికి చెందిన అంశాల స్వామి శనివారం మరణించారు. అంశాలస్వామి పుట్టుకతోనే ఫ్లోరోసిస్ వ్యాధి బారినపడి దివ్యాంగులయ్యారు. ఫ్లోరోసిస్ విముక్తి కోసం ఆయన జలసాధన సమితి అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణతో మొదట్లో కలిసి పోరాటం చేశారు. అనంతరం ఫ్లోరోసిస్ విముక్తి సమితి అధ్యక్షుడు కంచుకట్ల సుభాష్ ఆధ్వర్యంలో 10-12 సార్లు ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి, పలువురు కేంద్ర మంత్రులను కలిసి సమస్య పరిష్కారానికి ఎంతగానో పోరాడారన్నారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం సిఎం కెసిఆర్‌తోనే చర్లగూడ ప్రాజెక్టు నిర్మాణం, ఇంటింటికి మిషన్ భగీరథ నీరు అందించడానికి అంశాలస్వామి పోరాటమే ప్రధాన కారణమని పలువురు సంతాప సభలో వెల్లడించారు. ఇటీవల మంత్రి కెటిఆర్ మునుగోడుకు వచ్చిన సందర్భంగా అంశాలస్వామి ఇంటికి వెళ్లి ఆయనతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఆయనకు మంత్రి కెటిఆర్ పక్కా ఇల్లు మంజూరు చేసి నిర్మింపజేశారు. అంశాలస్వామి అకాల మరణం పట్ల యావత్ నల్లగొండ జిల్లా ప్రజలతోపాటు రాష్ట్ర ప్రజలను కూడా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన మరణం వారి కుటుంబంతో పాటు వారి ఫ్లోరోసిస్ వ్యాధిగ్రస్తులకు తీరని లోటన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సంతాపం తెలిపి భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల్లో అంశాలస్వామి పాడె మోసి రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పిసిసి ప్రధాన కార్యదర్శులు చల్లమల్ల కృష్ణారెడ్డి, చెరుకు సుధాకర్‌గౌడ్, భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి తదితర నాయకులు అంశాలస్వామి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు.

# నకిలీ బ్యాంక్ గ్యారంటీల చీటింగ్ ముఠా అరెస్టు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ప్రభుత్వ కాంట్రాక్టులు పొందే బడా కంపెనీలకు అవసర మయ్యే బ్యాంక్ గ్యారంటీలు నకిలీవి ఇస్తూ ఓవైపు కంపెనీల నుంచి డ బ్బులు గుంజుతూ మరోవైపు సర్కారును మోసం చేస్తున్న ఓ ముఠాను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి పెద్ద ఎత్తున నకిలీ బ్యాంక్ గ్యారంటీల పత్రాలతో పాటు చెక్ పుస్తకాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ శనివారం మీడియాకు వెల్లడి ంచారు. నగరంలోని హర్షితా గ్రూప్ ఇన్‌ఫ్రా అనే కంపెనీ మైనింగ్ కాంట్రాక్టులు నిర్వహిస్తుంటుంది. ఈ కంపెనీ తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల మైనింగ్ కాంట్రాక్టులు చేస్తోంది. అయితే ఈ కంపెనీ అధికారులకు వరంగల్‌కు చెందిన గొడిశాల నాగరాజు (45) అనే న్యాయవాది పరిచయమయ్యాడు. రుణాలు ఇప్పించే ఏజెంట్ కూడా అయిన ఇతను హర్షిత గ్రూప్ అధికారులకు ఒక సమావేశంలో పరిచయమై తాను బ్యాంక్ గ్యారంటీలను సమకూర్చే పనులు కూడా చేస్తానని, ఇందుకు కమీషన్ తీసుకుంటానని నమ్మబలికాడు. నాగరాజు మాటలు నమ్మిన హర్షిత గ్రూప్ అధికారులు ఈ విషయాన్ని కంపెనీ నిర్వాహకులకు చెప్పారు. వారు కూడా వెనుక ముందు చూడకుండా ఇది నిజమని నమ్మారు.
అనంతరం కరీంనగర్‌లో హర్షిత గ్రూప్ చేబట్టిన మైనింగ్ కాంట్రాక్టు పనులకు సంబంధిత సర్కారీ విభాగాల అధికారులు బ్యాంకు గ్యారంటీలు అడగగా ఇదే సమయంలో నాగరాజు తన అనుచరులైన రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందిన నరేష్ శర్మ (52), కోల్‌కతాకు చెందిన నీలోట్పల్ దాస్ (56), సుబ్రజిత్ ఘోషల్ (31)లతో కలిసి కోల్‌కతాలోని ఇండస్ బ్యాంక్ పేరిట వున్నట్లుగా 2.25 కోట్ల రూపాయల నకిలీ బ్యాంక్ గ్యారంటీ పత్రాలు సమకూర్చాడు. కాగా ఈ నకిలీ బ్యాంక్ గ్యా రంటీ పత్రాల తయారీ వెనుక కోల్‌కతాకు చెందిన నీలోట్పల్ దాస్, సుబ్రజిత్ ఘోషల్‌లు కీలకంగా వ్యవహరించారు. కాగా నకిలీ బ్యాంక్ గ్యారంటీ పత్రాల విషయం హర్షిత గ్రూప్ నిర్వాహకులకు తెలియదు. వారు వీటిని అసలైనవిగా నమ్మి నాగరాజుతో పాటు అతని అనుచరులకు 14 శాతం కమీషన్ అంటే 47 లక్షల రూపాయలు ముట్టచెప్పారు. అయితే హర్షిత గ్రూప్ ఇచ్చిన బ్యాంక్ గ్యారంటీ పత్రాలను తెలంగాణ మున్సిపల్ పరిపాలన శాఖ పరిశీలన చేయగా ఇవి నకిలీవని తేలింది. దీనిపై కో ల్‌కతాలోని ఇండస్ బ్యాంక్ అధికారులను సంప్రదించగా ఇదంతా నకిలీవని వారు కూడా తేల్చారు. దీంతో బ్యాంక్ అధికారులతో పాటు హర్షిత గ్రూప్ నిర్వాహకుల ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు ఈ గోల్‌మాల్‌కు పాల్పడ్డ నాగరాజుతో పాటు అతని అనుచరులు నరేష్ శర్మ, నీలోట్పల్ దాస్, సుబ్రజిత్ ఘోషల్‌లను శనివారం నాడు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 60 నకిలీ బ్యాంక్ గ్యారంటీ పత్రాలతో పాటు ఐదు సెల్‌ఫోన్లు, రెండు చెక్ బుక్కులను జప్తు చేశారు. సిసిఎస్ ఆర్థిక నేరాల విభాగం అదనపు డిసిపి మహేందర్, ఎసిపి మోహన్ కుమార్ నేతృత్వంలోని పోలీసు బృందం ఈ నేరగాళ్లను అరెస్టు చేసింది. నిందితులను రిమాండుకు తరలించారు.

# ఫిబ్రవరి 1 నుంచి 9, 10 తరగతులకు బోధించం

### విద్యా మంత్రి సబితకు పండిత జెఎసి స్పష్టం

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలల్లో 9, 10 తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి 1 నుంచి తాము విద్యా బోధన చేయబోమని పండిత జేఏసీ స్పష్టం చేసింది. ఈ మేరకు వారు పండిత జేఏసీ నాయకులు జగదీష్, నర్సింహులు, చక్రవర్తుల శ్రీనివాస్, గౌరీ శంకర్‌రావు, కాంతి కృష్ణ, ఎండీ అబ్దుల్లా శనివారం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి తాము 9, 10 తరగతుల వారికి బోదన చేయబోమని స్పష్టం చేశారు. తాము తమ జాబ్‌చార్ట్ ప్రకారం ఇకపై ఫిబ్రవరి 1 నుంచి ఉన్నత పాఠశాలల్లోని 6, 7, 8 తరగతుల విద్యార్థులకు మాత్రమే బోధన చేస్తామని ఇకపై 9, 10 తరగతుల వారికి విద్యా బోధన చేయబోమని గ్రేడ్-2 తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితులు మంత్రికి స్పష్టంగా తేల్చి చెప్పారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులకు పదోన్నతులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించి.. షెడ్యూల్ జారీ చేసిన నేపథ్యంలో తమ అప్‌గ్రేడేషన్ వ్యవహారం కోర్టులో ఉన్నందున తమకు పదోన్నతులు ఇవ్వకుండా పక్కన బెట్టిన నేపథ్యంలో అందుకు నిరసనగా తాము ఈ నిర్ణయం తీసుకున్నట్టు పండిత జేఏసీ స్పష్టం చేసింది. జాబ్ చార్ట్ మేరకు తాము పనిచేయాల్సిన 6, 7, 8 తరగతుల వారికి మాత్రమే బోధన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన కు కూడా స్పష్టం చేసినట్టు పండిత జేఏసీ నేతలు తెలిపారు. పండిత జేఏసీ స్టీరింగ్ కమిటీ సమావేశం అనంతరం విద్యా శాఖ మంత్రిని కలిసి కోర్టులో ఉన్న తమ అప్‌గ్రేడేషన్ అంశాన్ని త్వరగా వెకెట్ చేయించడానికి ప్రభుత్వం తరపున మరింత చొరవ చూపి కేసులన్నీ క్లియర్ చేసి పదోన్నతులు ఇప్పించేలా చూడాలని మంత్రిని కోరినట్టు జేఏసీ నేతలు తెలిపారు.

# ఫిబ్రవరి 26న కొలకలూరి పురస్కారాల ప్రదానం

### యార్లగడ్డ, ఆనందాచారి, ఆకెళ్ల, డా. ఎం.దేవేంద్ర, డా.ఎ.ఎ.నాగేంద్ర ఎంపిక

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ఈ యేడాదికి ప్రతిష్టాత్మక కొలకలూరి పురస్కారాలకు సుప్రసిద్ధ సాహితీ ప్రముఖులను ఎంపిక చేశారు. సాహిత్య స్రష్టల గ్రంథాలు పరిశీలించి, ప్రముఖ సాహితీవేత్తల అభిప్రాయల కనుగుణంగా ఈ పురస్కారాలను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, ఆచార్య కొలకలూరి సుమకిరణ్ తెలిపారు. 'కొలకలూరి భాగీరథీ' కవితా పురస్కారానికి 'పచ్చికడుపు వాసన' కవితా సంపుటి రాసిన యార్లగడ్డ రాఘవేంద్రరావును, 'ఇక ఇప్పుడు' కవితా సంపుటి రాసిన కటుకోజ్వల ఆనందాచారిను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ఎంపికకు ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, ఆచార్య జి.దామోదం నాయుడు, యాకూబ్ న్యాయమూర్తులుగా వ్యవహరించారు. 'కొలకలూరి విశ్రాంతమ్మ నాటక పురస్కారానికి 'ఆకెళ్ల నాటికలు' నాటికా సంపుటి రాసిన ఆకెళ్ల వెంకట సూర్యనారాయణను ఎంపిక చేశారు. ఈ ఎంపికకు న్యాయమూర్తులుగా ఆచార్య కె.దామోదర నాయుడు, డాక్టర్ కుందిమళ్ల సాంబశివరావు, డాక్టర్ వి.ఆర్.రాసాని వ్యవహరించారు. 'కొలకలూరి రామయ్య పరిశోధన పురస్కారం'కు 'తెలంగాణ కథ-వర్తమాన జీవన చిత్రణ' పరిశోధన గ్రంథకర్త డాక్టర్ ఎం.దేవేంద్రకు, 'రాచపాళెం సాహిత్య విమర్శ-సమగ్ర అధ్యయనం' పరిశోధన గ్రంథానికి డాక్టర్ ఎ.ఎ.నాగేంద్రలను ఎంపిక చేశారు. వీరి ఎంపికకు న్యాయ మూర్తులుగా ఆచార్య మేడిపల్లి రవికుమార్, ఆచార్య జి.బాలసుబ్రమ్మణ్యం, ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ వ్యవహరించారు. ఫిబ్రవరి 26న మా అమ్మ జయంతి, వర్ధంతి రోజున పురస్కార గ్రహీతలకు నగదు, మెమొంటో, శాలువతో ప్రదానం చేయ నున్నట్లు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, ఆచార్య కొలకలూరి సుమకిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# హైదరాబాద్‌లో రహదారి భద్రతపై ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** జంట నగరాలలో రహదారి భద్రతపై ట్రాఫిక్ పోలీసులు నవంబర్ 28వ తేదీ నుంచి జనవరి 27 తేదీ వరకు అంటే రెండు నెలల వ్యవధిలో నగర రహదా రులపై పెద్ద ఎత్తున స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రిపుల్ రైడింగ్ చేస్తూ 24,658 మంది వాహనదారులు పట్టుబడగా వీరిపై కేసులు నమోదు చేశారు. ఇదే సమయంలో లక్షా 30 వేల 311 రాంగ్ సైడ్ డ్రైవింగ్ కేసులు నమోదయ్యాయి. ఈ సందర్భంగా ట్రిపుల్ రైడింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తూ దొరికిపోయిన వాహనదారులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు భారీగా జరిమానాలు విధించారు.
ఇక ఈ నెల నాలుగవ తేదీ నుంచి శుక్రవారం వ రకు నగర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులపై నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో నిబంధనలు ఉల్లంఘించిన 3892 బస్సులపై కేసు లు నమోదు చేశారు. ఇదే సమయంలో నిబంధనలు ఉల్లంఘించిన 5806 భారీ వాహనాలపైనా కేసులు నమోదు చేశారు. గత ఏడాది సెప్టెంబర్ నెలలో మొదలైన ఆపరేషన్ రోప్ ను పటిష్టంగా అమలు చేసే క్రమంలో ఇప్పటి వరకు ఫ్రీ లెఫ్ట్‌ను బ్లాక్ చేసినందుకుగానూ 32,064 వా హనదారులపై, స్టాప్ లైన్ నిబంధనలు ఉల్లంఘించినందుకు రెండు లక్షల 1377 వాహన దారులపై కేసులు నమోదు చేశారు. దీంతో పాటు ఫుట్‌పాత్‌లు ఆక్రమించినందుకు 200 దుకాణాలపై ఎఫ్ఐ ఆర్‌లు నమోదు చేయగా, ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన కే సుల్లో వాటిని తొలగించే క్రమంలో 12,946 మందిపై కేసులు నమోదు చేశారు. రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలు ఆపినందుకు 53,424 వాహ నాలను తొలగించి వాటిపై కేసులు నమోదు చేశారు. కాగా మొబైల్ యాప్ కేసులు లక్షా 32 వేల 531గా నమోదయ్యాయి. ఆటోలపై తనిఖీల సమయంలో 3016, లారీ బస్సుల తని ఖీలు 63గా వున్నాయి. కాగా రహదారి భద్రత విషయంలో వాహనదారులతో పాటు ప్రజలు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్ బాబు కోరారు.

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో నటుడు శరత్‌కుమార్ భేటీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** నిజామాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో ప్రముఖ సినీ నటుడు, ఆల్ ఇండియా సమతువ మక్కల్ కచ్చి అధ్యక్షుడు శరత్‌కుమార్ భేటీ అయ్యారు. శనివారం హైదరాబాద్‌లోని కవిత నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేశ రాజకీయాలు,ఇతర అంశాలపై కవితతో ఆయన చర్చించినట్లు సమాచారం. భారత్ రాష్ట్ర సమితి స్థాపన ఉద్దేశం, లక్ష్యాలు, అజెండా తదితర అంశాలను శరత్‌కుమార్ అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది.

# ఎగ్జిబిషన్‌లో మహిళలను వేధించిన ఘటనల్లో 41 మంది అరెస్టు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** నగరంలో జరుగుతున్న ఎగ్జిబిషన్‌ను చూసేందుకు వస్తున్న సందర్శకుల్లో మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్న 41 మంది ఈ వ్‌టీజర్లను షీ బృందాల పోలీసులు అరెస్టు చేశారు. ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకు రోజు 50 వేల మంది వరకు వస్తుండగా వారంత రాల్లో ఈ సంఖ్య లక్ష మంది వరకు వుంటోంది. ఈ సమయంలో కొందరు ఈవ్‌టీజర్లు, నేరగాళ్లు కావాలని మహిళలను వేధిస్తున్న ఉదంతాలపై షీ బృందాలు నిఘా వుంచాయి. ఇప్పటి వరకు 41 మంది ని అరెస్టు చేసి వారిని కోర్టులో హాజరు పరచగా వీరికి మూడు రోజుల నుంచి పది రోజు ల వరకు జైలు శిక్ష పడింది. కాగా మహిళలను ఇబ్బందులకు గురిచేసే వారి విషయంలో కఠినంగా ఉంటామని నగర అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) ఎ.ఆర్ శ్రీనివాస్ తెలిపారు.




సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

# ఆర్ఎస్ఎస్ అజెండాతో పనిచేస్తున్న మోడీ సర్కార్

### గాడ్సే విగ్రహాల ఏర్పాటు సిగ్గుచేటు

### ఉద్యమాలతో బిజెపి సర్కార్‌ను గద్దె దించుతాం

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

**గజ్వేల్, జనవరి 28, ప్రభాతవార్త:** బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఎజెండాతో పనిచేస్తుందని, ఐక్య ఉద్యమాలతోనే ప్రధాని నరేంద్రమోడికి తగిన బుద్ధి చెబుతామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని సత్య ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సిపిఐ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మ గాంధీని చంపిన నాథూరామ్ గాడ్సేల విగ్రహాల ఏర్పాటుకు ప్రధాని నరేంద్రమోడి సిద్ధమవ్వడం సిగ్గుచేటని ఎద్దేవ చేశారు. దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్న ఆయన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నట్లు విమర్శించారు. బిజెపి హయాంలో ప్రాథమిక హక్కులు సైతం దక్కకుండా పోయాయని అన్నారు. దేశ సంపదను కొంత మంది గుప్పిట్లో ప్రధాని నరేంద్రమోడి దాచిపెడుతుండడంతో కార్పోరేట్ రంగం నిర్వీర్యమై 20 కోట్ల మంది వలస కార్మికులు అన్నమో రామచంద్రా అంటూ అలమటిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కోట్లాదిమంది ప్రజలు ఉపాధి కరువై విద్య, వైద్యం దొరకక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నట్లు స్పష్టం చేశారు. మోడి బిసినని చెప్పుకుంటూ సామాన్య అనగారిన ప్రజలను మోసగిస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడి గవర్నర్‌లను చెప్పుచేతల్లో ఉంచుకుంటూ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నట్లు తెలిపారు. సిపిఐ పార్టీ ఎవరికి తొత్తుగా పనిచేయదని, ఎవరికి బానిసగా వ్యవహరించదని అన్నారు. రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సంక్షేమ పథకం పేదలకు చేర్చాలనే లక్ష్యంతో వామపక్ష ప్రగతిశీల కమ్యూనిస్టు పార్టీలు సంఘటితంగా పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిలపై వివక్ష చూపితే మూల్యం తప్పదు

### ఈ వర్గానికి బడ్జెట్ రూ. 20వేల కోట్లకు పెంచాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జనవరి 28, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ బిసిల పట్ల వివక్ష చూపిస్తున్నారని, వారి పట్ల వివక్ష చూపితే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించక తప్ప దని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. అన్ని పార్టీల్లోని బిసి ప్రజాప్రతినిధులు బిసిలకు కేటాయించాల్సిన నిధులను కేటా యించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. రూ. 5,600 కోట్లు ఉన్నటువంటి బిసిల బడ్జెట్‌ను రూ.20వేల కోట్లకు పెంచాలని కోరుతూ శనివారం బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్ ఆధ్వర్యంలో మాసబ్‌ట్యాంక్‌లోని తెలుగు సంక్షేమ భవనాన్ని వేలాదిమంది విద్యార్థులతో ముట్ట డించి ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో ఆర్.కృష్ణయ్య పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బి.సిల అభివృద్ధిని అడ్డుకోవడమే కాకుండ వారిని అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గత 5 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి కూడా రుణాలు ఇవ్వలేదని, ఒక్క బిసి గురుకుల పాఠశాలకు, కాలేజ్ హాస్టల్‌కు సొంత భవనాలను నిర్మించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్స్, కాలేజ్‌లకు కేటాయించిన ప్రభుత్వ స్థలాలను రెవెన్యూ అధికారులు ప్రైవేటు సంస్థలకు దారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. డబ్బున్న వారి కార్లు వెల్లడానికి మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, కోకాపేటలలో ఫ్లై ఓవర్లు, స్కై ఓవర్లను కట్టడానికి వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారు కానీ చదువుకే విద్యార్థుల కోసం నిధులు ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు. బడుగు, బలహీన వర్గాల పేద ప్రజల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసిస్తే భవిష్యత్తులో ప్రశ్నిస్తారనే ఉద్దేశంతోనే నిధులను కేటాయించడం లేదన్నారు. ప్రైవేటు యూనివర్సిటీలలో బీ.సీ, ఎస్సీ, ఎస్టీ, రిజర్వేషన్లను రద్దు చేయడమే గాక కాలేజీ కోర్సులు చదివే బీ.సీ, ఈబీసీ విద్యార్థుల పూర్తి ఫీజు రియంబర్స్‌మెంట్‌కు గంటి కొట్టి సగం ఫీజులు మాత్రమే చెల్లించడమే మిటన్నారు. ఇలా బిసిల పట్ల వివక్ష చూపుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ తన వైఖరిని మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఫిబ్రవరి నెలలో జరుగన్ను అసెంబ్లీ సమావేశాల్లో బి.సిల బడ్జెట్‌ను రూ.20 వేల కోట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో బిసి సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బిసి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్‌కృష్ణ బిసి సంఘం నాయకులు సి.రాజేందర్, అనంతయ్య, భూపేష్ సాగర్, రాజ్‌కుమార్, మోడి రామ్‌దేవ్, తిరుపతి, నిఖిల్ విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవనం ముందు ధర్నాకు దిగిన ఆర్.కృష్ణయ్య

# గ్రూప్-4లో కలిపిన మరో 141 పోస్టులు

### బిసి గురుకులాల్లోని జూనియర్ అసిస్టెంట్ పోస్టులను చేర్చిన కమిషన్

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రూప్-4 పోస్టుల్లో మరో 141 పోస్టులను చేర్చుతూ తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) నిర్ణయం తీసుకుంది. గ్రూప్-4కు సంబంధించి 9163 పోస్టులకు మొదట డిసెంబర్ 30న నోటిఫికేషన్ జారీ చేయగా ఆ తరువాత కొన్ని పోస్టులను తగ్గించారు. ఇప్పుడు బీసీ గురుకుల పాఠశాలల్లో జూనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వడంతో.. అందుకు సంబంధించిన 141 పోస్టులను కూడా గ్రూప్-4లో చేర్చుతున్నట్టు కమిషన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. వాటిలో బాలుర గురుకులాల్లో 86 పోస్టులు.. బాలికల గురుకులాల్లో 55 పోస్టులు కలిపి మొత్తం 141 పోస్టులను కూడా గతంలో ఉన్న 289 పోస్టులకు జత చేసినట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో గతంలో దరఖాస్తు చేసుకున్న వారు కూడా ఈ పోస్టులకు అర్హులుగా పేర్కొన్నారు. దీంతో గ్రూప్-4లో మొత్తం 8180 పోస్టులు ఉంటాయని కమిషన్ ప్రకటనలో స్పష్టం చేసింది. గ్రూప్-4లో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 30 వరకు అవకాశం ఉంది. అయితే ఇప్పుడు అదనంగా మరో 141 పోస్టులను చేర్చిన నేపథ్యంలో దరఖాస్తు గడువును పెంచుతారా? లేదా? అనేది కమిషన్ స్పష్టం చేయలేదు.

# ఆన్‌లైన్ మూల్యాంకనంపై అవగాహన కల్పించలేదు

### ఒక సంస్థకు అప్పగించడం కోసమే నిబంధనల రూపకల్పన

### ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిం చనున్న ఆన్‌లైన్ మూల్యాంకనంపై లెక్చరర్లకు అవగాహన కల్పించకుండానే టెండర్లను పిలిచా రని ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్(జీజేఎల్ఏ) రాష్ట్ర అధ్యక్షులు పి మధు సూదన్‌రెడ్డి విమర్శించారు. స్టేక్ హోల్డర్లకు కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా టెండర్లను పిలవడమేంటనీ ప్రశ్నించారు. ఒక సంస్థకు టెండర్లను కట్టబెట్టడం కోసం నిబంధనలను రూపొందించారని మండిపడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన శనివారం సంఘం రాష్ట్ర కార్యాలయంలో మీడియాకు తెలిపారు.
ఇంటర్ విద్యా మండలి వార్షిక మీటింగ్‌లో ఈ ఏడాది నుంచి ఆన్‌లైన్ మూల్యాంకనం చేయాలని నిర్ణయం తీసుకున్నారని.. అయితే అది కొన్ని లాంగ్వేజెస్‌కు సంబంధించిన జవాబు పత్రాలను మాత్రమే ఈ ఏడాది ఆన్‌లైన్‌లో మూల్యాంకనం చేసి వాటి ఫలితాలను పరిశీలించిన అనంతరం మిగిలిన సబ్జెక్టులపై ఆలోచన చేస్తామని గతంలో జరిగిన బోర్డు మీటింగ్ అనంతరం ఇంటర్ బోర్డు ఛైర్మన్ అయిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మీడియాకు చెప్పారని ఆయన గుర్తు చేశారు.
కానీ ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ మాత్రం అందుకు విరుద్ధంగా ఈ ఏడాది నుంచే లాంగ్వేజెస్‌తోపాటు హ్యూమాని టీస్(ఆర్ట్స్ అండ్న కామర్స్)తోపాటు ఒకేషనల్ విద్యార్థుల జవాబు పత్రాలను కూడా కలిపి మొత్తం 35 లక్షల జవాబు పత్రాలను ఆన్‌లైన్ మూల్యాంకనం చేయడానికి టెండర్లను పిలిచారని తెలిపారు. ఇంత పెద్దమొత్తం ఆన్‌లైన్ మూల్యాంకనం చేసే సంస్థలు రాష్ట్రంలో ఉన్నాయా? అని సందేహం వ్యక్తం చేశారు. గతంలో ఇంటర్ బోర్డులో ఫలితాల ప్రకటనలో అవకతవకలు జరిపిన సంస్థకు టెండర్లను కట్టబెట్టాలనే ఉద్దేశంతోనే టెక్నికల్ విద్యా శాఖలోని ఒక వ్యక్తితో నిబంధనలను రూపొందింప చేశారని మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. ఆ సంస్థకు అనుగుణంగానే నిబంధనలను రూపొం దించారని మండి పడ్డారు. ఆన్‌లైన్ మూల్యాంకనంపై ఇప్పటి వరకు ఇంటర్ బోర్డులోని అధికారులకు గానీ.. ఇతర ఉన్నత అధికారులకు గానీ సమాచారం ఇవ్వలేదన్నారు. ఇక మూల్యాంకనంలో ప్ర త్య క్షంగా పాల్గొ నాల్సి న లెక్చరర్లకు అయితే కనీసం విషయం కూడా ఇప్పటి వరకు అధికారికంగా చెప్పలేదన్నారు. ఇంత గోప్యంగా చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి మాటలను కూడా లెక్క చేయడకుండా ఏకంగా మూడు సంవత్సరాలకు టెండర్లను పిలవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. మీడియాకు మంత్రి అధికారికంగా చెప్పినల మాటలను కాదని తన ఇష్టానుసారం టెండర్లను ఎలా పిలిచారని ప్రశ్నించారు. ఇది మంత్రికి తెలియకుండానే జరిగిందా? లేకపోతే మంత్రిని తప్పించడం కోసం కావాలని చేస్తున్నారా? అనే అను మానాలు కలుగు తున్నాయన్నారు. ఇప్పటికైనా 9 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దీనిపై స్పందించాలని కోరారు.



# ఈ యేడాది ఆఖరు నాటికి వరంగల్ హెల్త్‌సిటీ భవనం పూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

## ● నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** వరంగల్ హెల్త్ సిటీ నిర్మాణ పనులను ఆర్థిక, వైద్యరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హెల్త్ సిటీ నిర్మాణం పరిశీలించాము. వరంగల్‌తో పాటు ఇతర తెలంగాణ ప్రజల కోసం కార్పొరేట్ స్థాయి వైద్యం అందిచేందుకు సీఎం కేసిఆర్ రెండువేల పడకల ఆసుపత్రికి శ్రీకారం చుట్టారు. నిర్మాణ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయన్నారు. 2023 చివరి నాటికి భవనం నిర్మాణం అవుతుందన్నారు. దసరా నాటికి పూర్తయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆర్‌అండ్‌బి, ఏజెన్సీ, వైద్యారోగ్యశాఖాధికారులను ఆదేశించారు. రాత్రి పగలు కష్టపడాలన్నారు. మొత్తం 16.50లక్షల ఎస్ఎఫ్‌టిలో 24 అంతస్తుల నిర్మాణం జరుగుతుందన్నారు. వరంగల్ హెల్త్‌సిటి చారిత్రాత్మక భవనం రాష్ట్రానికే కాదు దేశంలోనే అత్యుత్తమ వైద్య సేవలు ఇక్కడ అవదబోతున్నాయన్నారు. 216 ఎకరాల్లో ఈ హెల్త్ సిటి రూపు దిద్దుకుంటుందన్నారు. అవయవ మార్పిడి ఆరేషన్లు కూడా వరంగల్‌లో అందుబాటులోకి రాబోతున్నాయన్నారు. హైదరాబాదన తర్వాత వరంగల్‌ను అంతగా అభివృద్ధి చేయాలని సీఎం భావిస్తున్నారన్నారు. రాజకీయాల కోసం కొందరు విమర్శలు చేస్తారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా విమర్శలు చేశారు విమర్శలు చేసినోల్లే ఇవాల నోర్లెళ్ల బెడుతున్నారన్నారు. కాంగ్రెస్ హయాంలో నేను రాను బిడ్డో సర్కారు దావఖానకు.. అనే వారు ఇప్పుడు నేను పోత బిడ్డో సర్కారు దావఖానకు అంటున్నారు. ఎంబిబిఎస్ సీట్లలో తెలంగాణ నెంబర్ వన్ పొజీషన్‌లో ఉంది. పీజీ సీట్లలో రెండో స్థానంలో ఉంది. మెడికల్ చదువుల కోసం మన పిల్లలు ఇతర దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కృషి చేస్తున్నాం. సమాఖ్య రాష్ట్రంలో మెడికల్ విద్యలో వెనుకబడ్డాం. తెలంగాణలో మంచి పథకాలు అమలు చేస్తున్నారని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, నేతలు చెబుతున్నారు. ఢిల్లీలో పంజాబ్‌లో కంటి వెలుగు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, వరంగల్ తూర్పు శాసన సభ్యులు నన్నపనేని నరేందర్, నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, కలెక్టర్లు గోపి, కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, నిర్మాణం సంస్థ ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్తంగా తెలంగాణ పథకాలు కావాలంటే బిఆర్ఎస్‌తోటే సాధ్యం

### నాందేడ్‌లో సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా ప్రజలకు అందించాలనే లక్ష్యంతో సిఎం కెసిఆర్ బిఆర్ఎస్‌ను స్థాపించారని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మహారాష్ట్ర నాందేడ్ సభ సన్నాహకాల్లో భాగంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి శనివారం నాందేడ్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. అప్పారావు పేట్, పివిని, ఇస్లాపూర్, హిమాయత్‌నగర్ గ్రామాలలో కలియతిరిగారు. మంత్రికి స్థానిక ప్రజలు అడుగుడుగునా ఘనస్వాగతం పలికారు కాలనీల్లోకి వెళ్లి వృద్ధులతో మంత్రి ముచ్చటించారు. మహారాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోవడం లేదని, ఫెన్షన్లు రావడం లేదని, గూడుకు నోచుకోవడం లేదన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలను తమకు సైతం అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా తెలంగాణ తరహాలో సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ జాతీయ పార్టీని స్థాపించాన్నారు. నాందేడ్ సభకు భారీగా తరలి వచ్చి విజయవంతంచేయాలన్నారు. తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్రజలు తెలంగాణ మోడల్ అభివృద్ధిని కోరుకుంటున్నాన్నారు. తెలంగాణాలో అమలవుతున్న పథకాలు మాకు సైతం కావాలని కోరుతున్నారని తెలిపారు.

## గిరిజన గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు సంబంధించిన పరీక్షకై దరఖాస్తులను అహ్వానించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఒక ప్రకటనలో 14 టీటీడబ్ల్యూ ఆర్ఈఐఎస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు నిర్వహించే తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2023కు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంగ్లీషు మీడియంలో ఎంపీసీలో 575 సీట్లు, బైపీసీలో 565 సీట్లు ఉన్నాయి వీటిలో అడ్మిషన్లకు మొత్తం 1,140 మంది గిరిజన విద్యార్థులను ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేయనున్నారు. ఈ మొత్తం సీట్లలో బాలులకు 660, బాలికలకు 480 సీట్లు ఉన్నాయని ఆ ప్రకటనలో తెలిపింది.

## బాల్య వివాహాలు చేసుకున్నవారికి యావజ్జీవ శిక్ష

### ● అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ



**గుహవాటి, జనవరి 28:** బాల్య వివాహాలు చేసుకున్నవారికి యావజ్జీవ శిక్ష తప్పదని అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ హెచ్చరించారు. రానున్న ఐదారు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా మైనర్ బాలికల్ని వివాహం చేసుకున్నవారిని గుర్తించి అరెస్ట్ చేస్తామని తెలిపారు. 14 యేళ్లలోపు బాలికల్ని వివాహం చేసుకున్నవారిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తామన్నారు. శనివారం గుహవాటిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడ్తూ ఆయన ఈ హెచ్చరిక చేశారు. బాల్య వివాహాల వల్లే రాష్ట్రంలో మాతాశిశు మరణాల రేట్ అధికంగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. నిర్ణీత వయసు కన్నా ముందు లేదా ఆలస్యంగా పిల్లలు జన్మించడం వల్ల రకరకాల సమస్యలు ఉత్పన్నమవుతాయని ఆయన గుర్తు చేశారు. 22 నుంచి 30 యేళ్ల మధ్య పిల్లల్ని కనడం అన్నివిధాలా శ్రేయస్కర మన్నారు. చిన్న వయసులో పిల్లల్ని కనడాన్ని వ్యతిరేకిస్తున్నాం.. అదేవిధంగా ఆలస్యంగా పిల్లల్నికన్నా నష్టాలేనని ఆయన తెలిపారు. ఉద్యోగాల్లో పడి పిల్లల్ని కనడం వాయిదా వేసుకోవద్దన్నారు. సంప్రదాయికంగా వివాహం చేసుకున్నాసరే..14 యేళ్లలోపు బాలికలపై లైంగిక చర్యలకు పాల్పడితే తీవ్రంగా పరిగణిస్తామని అస్సాం ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరించింది. అలాంటి పురుషులపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేయాలని నిర్ణయించింది. వివాహానికి చట్టపరంగా కనీస వయసు 18 యేళ్లని హిమంత బిశ్వశర్మ స్పష్టం చేశారు. అంతకంటే తక్కువ వయసున్న బాలికల్ని వివాహం చేసుకుంటే కేసులు నమోదు చేసి, జీవిత ఖైదు పడేలా చూస్తామన్నారు. దీనిపై ఇప్పటికే ఆ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. 14 నుంచి 18 యేళ్లలోపు బాలికలను వివాహం చేసుకున్నవారిపై బాల్య వివాహాల నిరోధక చట్టం కింద శిక్షించనున్నట్లు హెచ్చరించింది. అస్సాంలో దాదాపు 31 శాతం వివాహాలు తక్కువ వయసులోనే జరుగుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి.

## గొర్రెలైనా ఇవ్వండి.. మా డబ్బులైనా ఇవ్వండి

### రోడ్డెక్కిన యాదవ, గొల్ల కురుమల సంఘాలు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** సర్కార్ గొర్రెల కోసం డబ్బులు కట్టించుకుని నెలల తరబడి అవుతున్నా వాటిని పంపిణీ చేయడం లేదని పలువురు యాదవులు, గొల్ల కురుమలకు చెందిన సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే గొర్రెలైనా ఇవ్వండి లేదంటే మేము కట్టిన డబ్బులనైనా తిరిగి ఇవ్వాలని ఆయా సంఘాల సభ్యులు పలువురు రోడెక్కారు. పెద్దపల్లి జిల్లాలో కాల్వ శ్రీరాంపూర్ రహదారిపై శనివారం యాదవ, కురుమ సంఘాలు రాస్తారోకో నిర్వహించాయి. దీంతో కాల్వ శ్రీరాంపూర్ నుండి పెద్దపల్లి, సుల్తానాబాద్ వెళ్లే వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. 2వ విడతగా సర్కార్ సబ్సిడీ గొర్రెల కోసం మండలంలోని 24 గ్రామ పంచాయితీల పరిధిలోని 835 మంది గొల్ల, కురుమలలో 299 మంది సభ్యులు డీడీలు తీసి పశు సంవర్ధక శాఖ అధికారులకు సమర్పించినట్లు తెలిపారు.

## అదానీ గ్రూప్ షేర్ల పతనంపై కేంద్రం సమాధానం చెప్పాలి

**హిండెన్‌బర్గ్ నివేదికపై కేంద్రానికి మంత్రి కెటిఆర్, కవిత ప్రశ్న**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** స్టాక్ మార్కెట్‌లో ఒడుదొడుకులు, అదానీ గ్రూప్ షేర్ల పతనంపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని బిఆర్ఎస్ డిమాండ్ చేసింది. అదానీ గ్రూప్‌పై అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధన సంస్థ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదికపై తెలంగాణ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. కేంద్ర ప్రభుత్వానికి ట్విట్టర్ వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. అదానీ గ్రూప్ స్టాక్‌ల్లో ఎల్ఐసీ, ఎస్‌బిఐ సంస్థలు రూ.77 వేల కోట్లు, రూ.80వేల కోట్లు ఎందుకు పెట్టాయి? ఎల్ఐసి,ఎస్‌బిఐ సంస్థలను ఆలా నెట్టిందెవరు? ఈ మొత్తం వ్యవహారంలో వారికి ఎవరు సహాయం చేశారు? అంటూ పలు ప్రశ్నలు సంధించారు. సమాధానం చెప్పాల్సిన తీవ్రమైన ప్రశ్నలు ఇవి అంటూ కెటిఆర్ పేర్కొన్నారు. హిండెన్ బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోపణలు అదానీ గ్రూపు షేర్లను కుదిపేస్తున్న విషయం తెలిసిందే. స్టాక్ మార్కెట్‌లో ఒడుదొడుకులు, షేర్ల పతనం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్టాక్ మార్కెట్ ఒడుదొడుకులపై ఆమె ట్విట్టర్ ద్వారా స్పందించారు. అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని... ఖాతాల్లోనూ మోసాలు చేస్తోందంటూ హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడించిన విషయ తెలిసిందే. ఈ నివేదిక వెల్లడైన తర్వాతే ఎల్ఐసి, ఎస్‌బిఐ, ఇతర కంపెనీల షేర్లలో తగ్గుదల, ఒడుదొడుకులు తీవ్రంగా ఆందోళన కలిగిస్తున్నాయని కవిత పేర్కొన్నారు. ఈ పరిణామాలపై ప్రతీ ఒక్క భారతీయుడికి సమాధానం చెప్పాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వానికి ఉందని పేర్కొన్నారు. దీనిపై నెలకొన్న అన్ని సందేహాలను నివృత్తి చేయాలన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, సెబీ చీఫ్ మాధవి పూరీ బుచ్ దిద్దుబాటు చర్యలు ప్రారంభించేందుకు చొరవ తీసుకోవాలని కోరారు. ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన మిలియన్ల మంది పెట్టుబడిదారులు, వారిపై ఆధారపడిన కుటుంబాలతో ప్రభుత్వం తరఫున మాట్లాడాలని కవిత విజ్ఞప్తి చేశారు.

## ఆర్టీసి బస్సుల్లో రేడియోల ఏర్పాటు!

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** ప్రయాణికులకు మరింతగా చేరువయ్యేందుకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసి) ముందుకు వెళుతోంది. అందులో భాగంగానే ప్రయాణికుల ప్రయాణం వినోదాత్మకంగా, సంతోషంగా కొనసాగేందుకు బస్సులో టిఎస్ ఆర్టీసి రేడియో'ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దానిపై పూర్తి స్థాయిలో కసరత్తు చేసిన ఆర్టీసీ పైలట్ ప్రాజెక్టుగా నగరంలోని 9 ఆర్డీనరీ, మెట్రో బస్సుల్లో ఈ రేడియోను అందుబాటులోకి తీసుకువచ్చింది. బస్ భవన్‌లో, కూకట్‌పల్లి డిపో బస్సులో ఈ రేడియోను ఆర్టీసి ఎండీ విసి సజ్జనార్ శనివారం ప్రారంభించారు. అనంతరం రేడియో పనితీరును పరిశీలించారు. రేడియో ఏర్పాటు, అది పనిచేస్తున్న విధానం, సౌండ్, తదితర విషయాల గురించి ఆర్టీసి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్(ఆపరేషన్స్) పివి మునిశేఖర్, కూకట్‌పల్లి డిపో మేనేజర్ ఇషాక్ బిన్ మహ్మద్, మెకానికల్ సూపరింటెండెంట్ జయరాం, ఎలక్ట్రీషియన్ కేవీఎస్ రెడ్డిలను ఎండి సజ్జనార్ అడిగి తెలుసుకున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా 9 సిటీ బస్సుల్లో ఏర్పాటు చేసిన టిఎస్ ఆర్టీసి రేడియో ప్రయాణికులను అలరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయా బస్సుల్లో శనివారం నుంచే రేడియో సేవలు ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఈ రేడియోలో మంచి పాటలతో పాటు ప్రజా రవాణా వ్యవస్థ ప్రాముఖ్యతను, ఆర్టీసి అందిస్తోన్న సేవలను ప్రయాణికులకు వివరిస్తున్నామని ఎండీ పేర్కొన్నారు. మహిళ, పిల్లల భద్రత, సైబర్, ఆర్థిక నేరాలపై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తామని, నీతి కథలను అందుబాటులో ఉంచామని తెలిపారు.

### ఢిల్లీ లిక్కర్ స్కామ్

## కంపెనీల సమాచారం గోప్యంగా ఉంచాలి

### సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌పై 2న కోర్టు నిర్ణయం

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** లిక్కర్ స్కాంలో నిందితుడిగా ఉన్న సమీర్ మహేంద్రు కోర్టును ఆశ్రయించాడు. సోదాల్లో భాగంగా ఈడీ,సిబిఐ అధికారులు స్వాధీనం చేసుకున్న ఫైళ్లు,ఇతర వివరాలు బయటపెట్టొద్దని ఆదేశించాలంటూ రౌస్ ఎవెన్యూ కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. చార్జ్‌షీట్‌లోని సమాచారం బయటకు వెళ్తే తన వ్యాపారాలకు ప్రమాదమని 1,97,000 మెయిల్స్‌ను ప్రత్యర్థులు ఉపయోగించుకునే అవకాశం ఉందని కోర్టు దృష్టికి తెచ్చారు. రహస్య ఒప్పందాలు లీకైతే న్యాయపరమైన ఇబ్బందులు వస్తాయని సమీర్ మహేంద్రు తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. అందుకే కంపెనీల వ్యక్తిగత సమాచారం బయటపెట్టకుండా చూడాలని ఆదేశించాలని కోరారు. పిటీషనర్ వాదనలు విన్న న్యాయమూర్తి సమీర్ మహేంద్రు విజ్ఞప్తికి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌ను పరిగణలోకి తీసుకోవడంపై ఫిబ్రవరి 2న నిర్ణయం తీసుకుంటామని రౌస్ ఎవెన్యూ కోర్టు ప్రకటించింది. అదే రోజున ఆర్డర్ ఇవ్వనున్నట్లు చెప్పింది. లిక్కర్ స్కాంకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ డిసెంబర్ 6న 13,657 పేజీల సప్లిమెంటరీ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. తొలి చార్జ్‌షీట్‌లో ఎ1గా సమీర్ మహేంద్రు, ఏ2,ఏ3,ఏ4,ఏ5లుగా ఆయనకు సంబంధించిన కంపెనీలపేర్లు చేర్చింది.

సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌లో ఈడీ ఐదుగురు వ్యక్తులు,7 కంపెనీల పేర్లతో పాటు సౌత్ గ్రూప్,రూ.100 కోట్ల మనీ లాండరింగ్ అంశాలను ప్రస్తావించింది. ఈడీ ఇప్పటి వరకు సమీర్ మహేంద్రుతో పాటు శరత్ చంద్రారెడ్డి,బినయ్ బాబు,అభిషేక్ బోయినపల్లి,విజయ్ నాయర్,అమిత్ ఆరోరాలకు లిక్కర్ స్కామ్‌తో సంబంధం ఉన్నట్లు తేల్చింది.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయించాలి

### టిపిసిసి గల్ఫ్ ఎన్నారై సెల్ చైర్మన్ వినోద్‌కుమార్, కన్వీనర్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ.500కోట్ల బడ్జెట్ కేటాయించాలని టిపిసిసి ఎన్నారై సెల్ గల్ఫ్ చైర్మన్ వినోద్‌కుమార్, కన్వినర్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.

2014లో టిఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. గత ఎనిమిదిన్నర సంవత్సరాలలో 1700 మంది తెలంగాణ వలస కూలీలు గల్ఫ్ దేశాలలో వివిధ కారణాలలో మృతి చెందారన్నారు. ఇందుకు శంషాబాద్ విమానాశ్రయం పోలీసు స్టేషన్‌లో శవపేటికల రిజిస్టర్ సాక్ష్యం అన్నారు. కెసిఆర్ ఇచ్చిన హామి ప్రకారం గల్ఫ్ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలన్నారు.

ప్రస్తుతం గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న 15లక్షల మంది తెలంగాణ వలస కార్మికులు ఒక్కొక్కరు రూ.10వేల చొప్పున రూ.1500కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని పంపిస్తున్నారని, యేడాది రూ.18వేల కోట్ల చొప్పున గడిచిన ఎనిమిదిన్నర సంవత్సరాలలో 1.53లక్షల కోట్ల రూపాయలు పంపించారన్నారు. తమ చమ చుక్కల ద్వారా సంపాదించిన సొమ్మును స్వదేశానికి పంపిన వలస కూలీల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వాలు విస్మరించాయని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గోపిడి ధనుంజయ్‌రెడ్డి అన్నారు.

## రైతుల ఆత్మహత్యలపై సిఎం కెసిఆర్‌వి పచ్చి అబద్ధాలు

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యలు లేవని ముఖ్యమంత్రి కెసిఆర్ పచిచ అబద్దాలు మాట్లాడటం సిగ్గుచేటు అని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ తీవ్ర స్థాయిలో విమర్శించారు. బంజారా హిల్స్‌లో ఇచ్చే నీరు, తండాలో కూడా ఇస్తున్నామని దంబాచారాలు కొడుతున్న ముఖ్యమంత్రి ప్రగతి భవన్‌లో కూడా మిషన్ భగీరథ నీరే తాగుతున్నారో లేదో ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాడ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న నీరు తాగి జోగులంబ గద్వాల్ జిల్లాలో నలుగురు మృతిచెంది, వందలాది మంది ఆసుపత్రి పాలైన విషయం ముఖ్యమంత్రి మరిచిపోయినట్లు ఉందని డికె అరుణ ఎద్దేవా చేశారు.

## డిజిపి ఆఫీస్ ముట్టడి.. బిజెవైఎం నాయకులపై కేసు నమోదు

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** డిజిపి కార్యాలయాన్ని ముట్టడించిన బిజెవైఎం నాయకులపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాశ్ సహా 20 మందిపై క్రిమినల్ ట్రెస్‌పాస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ విషయంలో హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాశ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు డిజిపి కార్యాలయాన్ని ముట్టడించారు. ఒక్కసారిగా వచ్చిన నాయకులు ప్రధాన కార్యాలయ గేటును తోసుకొని లోపలికి వెళ్లారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వారిని బలవంతంగా అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ఆందోళనకారులకు పోలీసులకు తీవ్ర వాగ్వివాదం, తోపులాట జరగడంతో కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.



హీరో రాజశేఖర్‌కు శోభన్‌బాబు సిల్వర్‌క్రౌన్‌ను బహూకరిస్తున్న దామోదర్‌గుప్తా, బండారు సుబ్బారావు, రామకృష్ణ, పద్మారావు, శాస్త్రి, ఆమని, అశోక్ తదితరులు

## తెలుగునాట అందాలనటుడు శోభన్‌బాబు

### రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దామోదర్‌గుప్తా

### 87వ జయంతి కార్యక్రమంలో నటులు రాజశేఖర్, జీవిత దంపతులకు సిల్వర్‌క్రౌన్ బహూకరణ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 28, ప్రభాతవార్త:** ఎన్టీఆర్, ఎన్ఆర్‌లకు సమకాలీనుడైన శోభన్‌బాబు యావత్ తెలుగునాట అందాల నటుడు, క్రమ శిక్షణకు మారుపేరు. తాను పోషించిన అన్ని పాత్రలకు జీవంపోసి ప్రేక్షకుల హృదయాల్లో కలకాలం చిరస్థాయిగా నిలిచిపోయే మహరాజు అని కొని యాడుతూ, నగరంలో విగ్రహంతోపాటు మంచి కూడలిలో శోభన్‌బాబు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు తనవంతు పూర్తి కృషిచేస్తానని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా హామీనిచ్చారు. ప్రముఖ సినీనటులు హీరో రాజశేఖర్, జీవిత దంపతులను అభినందించారు. సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండి బండారు సుబ్బారావు అధ్యక్షోపన్యాసంలో శోభన్‌బాబు అందానికి, నటనకు మరెవ్వరూ సాటిలేరన్నారు. ఆయన పేరున సిల్వర్‌క్రౌన్ స్వీకరిస్తున్న రాజశేఖర్, జీవిత దంపతులను అభినందించారు. శోభన్‌బాబు 87వ జయంతి వేడుకలను పురస్కరించుకొని హీరో రాజశేఖర్, జీవిత దంపతులకు శోభన్‌బాబు సిల్వర్‌క్రౌన్-2023 బహూకరణ కార్యక్రమం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా, హైదరాబాద్ డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి, శోభన్‌రెడ్డి తదితరులతో కలిసి రాజశేఖర్, జీవిత దంపతులను ఘనంగా సత్కరించి శోభన్‌బాబు సిల్వర్‌క్రౌన్ బహూకరించి ఎంతగానో అభినందించారు.

## వైభవంగా రామలింగేశ్వరుని బ్రహ్మోత్సవాలు

### జనంతో కిక్కిరిసిపోతున్న చెర్వుగట్టు

### కల్యాణానికి కదలివస్తున్న అశేష భక్తజన సందోహం

**నార్కట్‌పల్లి , జనవరి 28, ప్రభాతవార్త:** ప్రసిద్ధ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న పార్వతీ జడల రామలింగేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. నేటి నుండి ఫిబ్రవరి 2 వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి ఉత్సవ ప్రారంభ పూజలలో పాల్గొన్నారు. నేడు తలంబ్రాలు, నేటిరాత్రి (తెల్లవారితే ఆదివారం 4గంటలకు) స్వామిఅమ్మవార్ల కల్యాణ వైభోగం జరుగుతున్నందున జిల్లా నలు మూలలనుండే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి అశేష భక్త కోటి తరలివస్తూ గట్టుపై ఎంతో కోలాహల వాతావరణం నెలకొన్నది. అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితావధాని, పి.నీలకంఠశివా చార్య, ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వరశర్మ శైవాగమశాస్త్ర ప్రకారం ఉత్సవాలను ప్రారంభించి మంత్రి, ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్‌లతో ఆలయ మహామండపంలో మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.స్వామి వారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి వారి మహామండపంలో స్వామి వారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందించి వేదాశీర్వచనాలను అందజేశారు. అనంతరం ఆయన ఆలయ పరిసరాలలో కలియతిరిగి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యేకు సూచించారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రథసప్తమి రోజున పరమేశ్వరుని కళ్యాణోత్సవం జరిగే ఏకైక శైవ క్షేత్రం చెర్వుగట్టు అన్ని ఆయన అన్నారు. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి కూడా వచ్చే భక్తుల సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం భద్రత, త్రాగు నీటి సౌకర్యం, పార్కింగ్, సానిటేషన్, క్యూలైన్లు వంటి అన్ని సదుపాయాలను కల్పించారన్నారు



### గట్టుపై ఉత్సవ శోభ

ఉత్సవాలను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం గట్టుపై ఉన్న స్వామివారి ప్రధాన ఆలయంతో పాటు ఇతర దర్శనీయ స్థలాలను, గట్టు కింద అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. నంది విగ్రహం, ప్రధాన ఆలయ గాలిగోపురం, మహామండపం, పార్వతీ అమ్మవారి ఆలయ గోపురం, మెట్ల దారిలో ఉన్న రాజగోపురాలకు రంగులద్ది విద్యుత్ దీపాలతో అలంకరించడంతో బ్రహ్మోత్సవ వైభవాన్ని చాటుతున్నాయి.కళ్యాణ వేదిక ఎదురుగానే యాగశాలను నిర్మించి హోమములను జరుపుతున్నారు.

### బ్రహ్మోత్సవాల్లో నేటి కార్యక్రమాలు

ఉదయం గవ్యాంత పూజలు, మార్జనలు, గర్తన్యాసం, యంత్రస్థాపన, శిఖర స్థాపనలు, పూర్ణా హుతి, విశిష్ట అతిధుల సమక్షంలో మంగళవాయిద్యాలతో, వేదపఠనంతో, ఆలయ ప్రదక్షిణ, విఘ్నేశ్వర పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, ఆశీర్వచనము, మహానివేదన, నీరాజన మంత్రపుష్పము, తీర్థప్రసాద వినియోగము, సాయంత్రం అంకురార్పణ, మదనాగ్నిచే అగ్ని ప్రతిష్ఠాపన, దీక్షాహోమము, ధ్వజారోహణ. రథసప్తమి (సూర్య జయంతి) సందర్భంగా సూర్యభగవానుని ఆరాధన, ప్రత్యేక పూజలు, ఆదిత్యహృదయం పారాయణం, సూర్యనమస్కారాలను ఆచరించారు.

## జలమండలి సేవలు అద్భుతం

### తమిళనాడు అదనపు సిఎస్ మురుగానందం

### నగరంలో పర్యటించిన తమిళనాడు బృందం

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర వాసులకు జలమండలి అందిస్తున్న సేవలు అద్భుతమని చెన్నై వాటర్ బోర్డు అధికారులు కొనియాడారు. తమిళనాడు నుంచి ముగ్గురు అధికారులతో కూడిన బృందం జలమండలి అందిస్తున్న సేవలు, మంచినీటి సరఫరా, మురుగునీటి నిర్వహణలో అవలంబిస్తున్న పద్ధతులు, సాంకేతిక వినియోగం, రెవెన్యూ అంశాల గురించి అధ్యయనం చేసేందుకు శనివారం నగరానికి వచ్చారు. అదనపు చీఫ్ సెక్రటరీ మురుగానందం, చెన్నై వాటర్ బోర్డు ఎండి కిర్లోష్‌కుమార్, చీఫ్ ఇంజనీర్ రామస్వామిలు ఉన్నారు. జలమండలి కార్యాలయానికి వచ్చిన వారికి జలమండలి ఎండి దానకిషోర్ తాగునీటికి, మురుగునీటికి సంబంధించి సేవలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వార వారికి వివరించారు. మురుగునీటి శుద్ధిప్రక్రియ, ఎస్‌టిపిల నిర్వహణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, జెట్టింగ్ మిషన్‌లు, కార్మికుల భద్రత, డిజిటల్ మానిటరింగ్ తదితర అంశాలను వివరించారు. అదేవిధంగా ముందుగా వారు జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ 6లోపర్యటించారు. సెవన్ క్రాక్ టెక్నాలజీ గురించి వివరించారు. రోబోటిక్‌యంత్రాలను, యుజిడి పైప్‌లైన్ తదితర అంశాలను వివరించారు.

## రైతు ఆత్మహత్యలపై రాజకీయాలు.. పచ్చి అబద్ధాలు

### 24 గంటల నాణ్యమైన కరెంటు ఎక్కడ?

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** దేశ రాజకీయాల కోసం దొర రైతు ఆత్మహత్యలపైన అబద్దాలు పలకడం సిగ్గుచేటు అని, నోరు తెరిస్తే అబద్దాలేనని మరోసారి కెసిఆర్ సారు నిరూపించారని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. తెలంగాణాను అప్పుల తెలంగాణాగా, ఆత్మహత్యల తెలంగాణాగా మార్చిన కెసిఆర్ రైతుల గురించి మాట్లాడే అర్హత కోల్పోయారన్నారు. పార్లమెంటు సాక్షిగా కేంద్ర మంత్రులు రైతుల ఆత్మహత్యలను వెల్లడించినా, ఆ లెక్కలు దొర కంటికి కన్పించడం లేదన్నారు. యేటా ఎన్‌సిఆర్‌బి ఆత్మహత్యలు గణాంకాలు విడుదల చేస్తున్న, దొరగారికి నెత్తికి ఎక్కడలేదన్నారు. ముఖ్యమంత్రికి కంటి పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2014 నుంచి 2022 వరకు రైతుల ఆత్మహత్యల వివరాలను షర్మిల వెల్లడించారు. మొత్తం 5987 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని, రికార్డుకు ఎక్కని వారు మరో మూడు వేల మంది ఉన్నారన్నారు. ఎరువులు ఫ్రీ అన్నాడు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. ఇక కరెంట్ షాక్‌కొట్టిందన్నారు.

# సిప్లిగంజ్‌కు షేడ్ స్టూడియోస్ అభినందన

ఆస్కార్ టీం 'నాటు నాటు ' సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు అభినందనలు దక్కాయి.. షేడ్ స్టూడియోస్ సిఇఒ రాహుల్‌ను అభినందించారు. ఈసందర్భంగా రాహుల్ సిప్లిగంజ్ మాట్లాడారు. నేను పాడిన పాట ఆసాకర్‌కు నామినేట్ అవ్వటంఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ



విషయం తెలిసిన నా తల్లిదండ్రులు ఎంతోగానో ఆనందించారని అన్నారు. ఈ సంతోషానికి మూల కారణం దర్శకధీరుడు రాజమౌళిగారు, కీరవాణి గారు అన్నారు. వీరికి ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. నాటు నాటు సాంగ్ తప్పకుండా ఆస్కార్‌లో గెలుస్తుందనే నమ్మకం ఉందన్నారు. షేడ్ స్టూడియోస్ సిఇఒ దేవి ప్రసాద్ బలివాడ గారికి కృతజ్ఞతలు అని అన్నారు. దేవిప్రసాద్ మాట్లాడుతూ, తొలిసారి తెలుగు ఖ్యాతిని, గౌరవాన్ని తారాస్థాయిలో నిలబెట్టిన రాజమౌళి దర్శకత్వంఒల వచ్చిన ఆర్‌ఆర్‌ఆర్ మూవీలో నాటు..నాటు సాంగ్ ఆస్కార్‌కు నామినేట్ అవవ్వటం ఎంతో గర్వకారణం అన్నారు. ముఖ్యమంగా మా షేడ్ స్టూడియెస్‌కి ఎంతో అనుబంధం ఉన్న సింగర్ రాహుల్ అన్నారు. నాటు నాటు సాంగ్‌పాడటం మా టీంకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. మా స్టూడియోస్ నుంచి త్వరలో రానున్న ఎపీ31 సినిమాకు రాహుల్ పాడారని అన్నారు. రాహుల్ ఇకమీదట పాడే సాంగ్స్ దేశాన్ని గౌరవించే విధంగా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# నాని కొత్త చిత్రం ముహూర్తం ఫిక్స్




నాచురల్‌స్టార్ నాని 30వ చిత్రం వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం1గా రూపొందనుందని న్యూఇయర్ సందర్భంగా అఫీషియల్‌గా అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే.. నూతన దర్శ కుడు శౌర్యున్ దర్శకత్వం వహి స్తున్నారు. ఈచిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, మూర్తి కెఎస్ నిర్మిస్తున్నారు. తండ్రీ కూతుళ్ల మధ్య అందమైన బంధానిన చూపించే హార్ట్ టచింగ్ వీడియో ద్వారా నాని వరల్డ్‌ని కూడ మేకర్స్ రివీల్ చేశారు. గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈచిత్రం ప్రారంభ పూజా కార్యక్రమాలు ఈనెల 31న జరగను న్నాయి. ఫిబ్రవరి 1నుంచి రెగ్యులర్ షూటింగ్ జరుగుతుంది. మృణాల్ ఠాకూర్ ఈచిత్రంలో నానికి జోడీగా నటిస్తోంది..

# యాక్షన్ మూవీ 'కోనసీమ థగ్స్'

ప్రముఖ డాన్స్ మాస్టర్ బృందా గోపాల్ దర్శకత్వంలో పాన్‌ఇండియా లెవల్‌లో పలు భాషల్లో తెరకెక్కుతున్న చిత్రం థగ్స్. తెలుగులో కోనసీమ థగ్స్ పేరుతో విడుదల చేస్తున్నారు. రా యాక్షన్ ఫిల్మ్‌గా రూపొందుతున్న కోనసమీ థగ్స్ చిత్రాన్ని భారీ చిత్రాల డిస్ట్రిబ్యూటర్ శిబు తమీన్స్ కుమార్తె గియా షీబు , హెచ్‌ఆర్ పిక్చర్స్ బ్యానర్‌పై సమర్పిస్తున్నారు. జీయో స్టూడియోస్‌తో కలిసి నిర్మిస్తున్నారు. తమీన్స్ కుమారుడు హ్రిదు హరూన్ హీరోగా పరిచయం అవుతున్నారు. సింహా, ఆర్కే సురేష్, మునిష్కంత్, శరత్ అప్పనీ, అనస్వర రాజన్ ముఖ్యపాత్రల్లో నటిస్తు న్నారు. తాజాగా ట్రైలర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. డిజిటల్ ట్రైలర్‌ను విజయ్ సేతుపతి, దుల్కర్ సల్మాన్, ఆర్య, అనిరుధ్, కీర్తి సురేష్ విడుదల చేశారు. కోనసీమ థగ్స్ ట్రైలర్ వయోలెన్స్‌తో కూడిన ఒక ఇంటెన్స్ ఫిల్మ్‌ను ప్రేక్షకులకు పరిచయం చేసింది.. కోనసీమ బ్యాక్‌డ్రాప్‌లో జరిగే ఈచిత్రం ప్రేక్షకులకు గ్రిప్పింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోంది.. దర్శకురాలు బృంద, హ్రిదు హరూన్, శేషపాత్రలో రా అండ్ రస్టిక్ క్యారెక్టరైజేషన్‌తో చూడగానే



రిజిస్టర్ అయిపోతారు. శ్యామ్‌సిఎస్ సంగీతం అందిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో ఈఏడాది డిసెంబర్‌లో భారీస్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది..

# 'మైఖేల్' యూనివర్సల్ రీచ్ మూవీ

హీరో సందీప్ కిషన్ రొమాంటిక్ యాక్షన్ ప్యాక్డ్ పాన్‌ఇండియా మూవీ మైఖేల్... రంజిత్ జయకోడి దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ సేతుపతి, వరలక్ష్మి శరత్‌కుమార్, దివ్యాంక కౌశిక్, వరుణ్ సందేశ్, గౌతమ్ మీనన్, కీలకపాత్రల్లో నటిస్తుననఆనరు. కరణ్.సి. ప్రొడక్షన్స్ ఎల్‌ఎల్‌పి, శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి కలిసి నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 3న ప్రపంచ




వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. సందీప్ కిషన్ మాట్లాడుతూ, ఇది చాలా ప్రత్యేకమైన మూవీ అన్నారు. అద్భుతమైన నటీనటులు పనిచేశారన్నారు. కథను, దర్శకుడిని బలంగా నమ్మామని అన్నారు. మా నమ్మకాన్ని ట్రైలర్ నిజం చేసిందన్నారు.. నిర్మాత భరత్‌చౌదరిగారు అద్భుతమైన వ్యక్తి అన్నారు. ఈరోజున ఈసినిమా ఇంత పెద్దదిగా మారిందంటే కారణం ఆయనే అన్నారు. అలాగే సునీల్‌గారికి, రామ్మోహన్‌గారికి ధన్యవాదాలు అన్నారు. కథ, కంటెంట్ ఫిల్మ్‌మేకింగ్ పరంగా మైఖేల్ యూనివర్సల్‌గా రీచ్ అయ్యే మూవీ అన్నారు. తప్పకుండా అందరినీ నచ్చుతుందని అన్నారు. కార్యక్రమంలో దివ్యాంశ కౌశిక్, వరుణ్‌సందేశ్, దర్శకుడు రంజిత్ జయకోడి, నిర్మాత భరత్‌చౌదరి, నిర్మాత పుస్కూర్ రామ్మోహన్‌రావు తదితరులు మాట్లాడారు.

# ఇలాంటి 'వీరయ్య'లు చేసే సత్తా మీరిస్తున్నారు

మెగాస్టార్ చిరంజీవి, శ్రుతిహాసన్ కాంబినేషన్‌లో తెరకెక్కిన బ్లాక్‌బస్టర్ మూవీ 'వాల్తేరు వీరయ్య' .సంక్రాంతి కానుకగా జనవరి 13న రిలీజైంది.. ఈ మూవీ ఫస్ట్‌డే ఫస్ట్ షో నుంచి సూపర్ హిట్ టాక్‌ను సొంతంచేసుకుంది. కొల్లి బాబీ అద్భుతంగా తెరకెక్కించారు. ఈమూవీకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. మైత్రీ మూవీమేకర్స్ ఎంతో భారీస్థాయిలో నిర్మించింది.. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో కలెక్షన్లతో దూసుకుపోతోంది..

**మీ విజల్స్, కేకలు, చప్పట్లే నన్ను ముందుకు నడిపిస్తున్నాయి.. 'వాల్తేరు వీరయ్య' సక్సెస్‌మీట్‌లో మెగాస్టార్ చిరంజీవి**




ఈచిత్రంలో మాస్‌మహారాజా కీలకపాత్రలో మెప్పించిన సంగతి తెలిసిందే.. ఈ సక్సెస్‌ను పురస్కరించుకుని ప్రేక్షకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పేందుకు యూనిట్ ఆదివారం రాత్రి వరంగల్ హన్మ కొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానం లో సక్సెస్‌మీట్ నిర్వహించింది..ఈ ఈవెంట్‌ను భారీస్థాయిలో నిర్వహించారు. అనూహ్యంగా ప్రేక్షకులు, అభిమానులు భారీ సంఖ్యలో హాజంర్యారు. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, వరంగల్ ఓరు గల్లు గడ్డకు వచ్చి చాలా సంవత్సరాలైందన్నారు.. అత్యద్భు తమైన జనసందోహాన్ని చూస్తుంటే అప్పటి ప్రజారాజ్యం సభ గుర్తుకొచ్చిం దన్నారు. ఇక్కడకు వచ్చిన అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. ఈ విజయోత్సవ సభకు హాజరైన తెలంగాణ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుకు ధన్య వాదాలు అన్నారు. ఈ చిత్రం ఘనవిజయం సాధించటానికి కారణంప్రేక్షకులే అన్నారు. త్వరలో 250 కోట్లగ్రాస్ కు చేరబో తుండటం ఆషామాషీ విజయం కాదన్నారు. ఈ సినిమా చూస్తూ గ్యాంగ్‌లీడర్, ఘరానా మొగుడు, రౌడీ అల్లుడు చూసిన ఫీలింగ్ అన్పించిందని ప్రేక్షకులు అంటుంటే నా జీవితం ధన్యమైందని అన్పించిందన్నారు. అభిమానంతో బాబీ ఈసినిమా ఇండస్ట్రీకి రావటం అనుకున్న విధంగా తన సినిమాకు డైరెక్టు చేశారన్నారు. 1983లో నాకు ఖైదీ సినిమా ఎలాంటి స్టార్‌డమ్ తీసుకొచ్చిందే, 2023లో బాబీకి వాల్తేరు వీరయ్య స్టార్ డైరెక్టర్ హోదాను తెచ్చిపెట్టిందన్నారు. ఈసినిమా కోసం బాబీ చాలా కష్టపడ్డాడని అన్నారు. బాబీ చేసిన కష్టానికి ఫిదా అయ్యానని, బాబీకి నేను అభిమానిని అయ్యానని అన్నారు. నిర్మాతలు మైత్రీ మేకర్స్ చరణ్‌తో రంగస్థలం సినిమా చేశారన్నారు.రామ్‌చరణ్, ఎన్టీఆర్ చేసిన ఆర్‌ఆర్‌ఆర్ మూవీ ఆస్కార్‌కు నామినేట్‌కావటం దేశానికే గర్వకారణమన్నారు. ఈ సినిమా కోసం నిర్మాతలు ఎంతో కష్టపడి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చేశారన్నారు. టీం అంతా చాలా చక్కగా పనిచేశా రన్నారు. అదేవిధంగా దేవిశ్రీ ప్రసాద్ అందించిన మ్యూజిక్ అత్యద్భుతంగా అందించారన్నారు. ఆ సాంగ్స్‌తో నేను మళ్లీ రెచ్చిపోయానని, శేఖర్‌మాస్టర్ డ్యాన్స్ చేయించారన్నారు. రామ్‌లక్ష్మణ్ మాస్టర్లు ఫైట్‌సీక్వెన్స్ అద్భుతంగా చేశారన్నారు. ప్రతిఒక్కరూ సినిమాకు కష్టపడి పనిచేశారన్నారు. నటీనటుల గురించి మాట్లాడాలంటే రవితేజ... అతన్ని చూస్తుంటే మరో పవన్‌కళ్యాణ్‌లా అన్పించాడని అన్నారు. ఈసినిమాలో కొన్ని సీన్స్‌లో రవితేజ చూస్తుంటే ఆ సీన్స్‌లో నా తమ్ముడు పవన్ కల్యాణ్ గుర్తుకొచ్చాడని అన్నారు. పవన్‌కళ్యాణ్‌ను గుర్తుచేసుకుంటూనే కొన్ని సీన్స్ చేశానని చెప్పుకొచ్చారు.నేను ఇలాంటి 'వీరయ్య'లు చేసే సత్తా మీరిస్తున్నారు.. మీ విజల్స్, కేకలు, చప్పట్లే నన్ను ముందుకు నడిపిస్తున్నాయి.. ఇలాంటి ఎనర్జిటిక్ ఫ్యాన్స్ నాకుమాత్రమే ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, దర్శకుడు బాబీ, నిర్మాతలు నవీన్‌యెర్నేని, యలమంచిలి రవిశంకర్ ప్రసంగించారు.

**టాలీవుడ్, శాండిల్‌వుడ్‌కు వర్క్ ఎన్విరాన్‌మెంట్ పరంగా పెద్దగా తేడా లేదు.. భాష మాత్రమే వ్యత్యాసం.. అయితే తెలుగులో మాత్రం ప్రమోషన్స్ చాలా బాగా చేస్తారు. మంచి ప్లానింగ్‌తో ముందుకెళతారని హీరోయిన్ ఆషికారంగనాద్ అన్నారు. ఈ శాండిల్‌వుడ్ బ్యూటీ తెలుగులోనటిస్తున్న తొలి చిత్రం అమిగోస్.. నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా నటిస్తున్నారు. రాజేంద్రరెడ్డి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 17న ఈ మూవీ గ్రాండ్ రిలీజ్ అవుతుంది.. ఈసందర్భంగా హీరోయిన్ ఆషికా రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. అమిగోస్ సినిమా జర్నీ ఎలా మొదలైందనే విషయంతోపాటు ఆమె వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను వివరించారు.**



చిన్నప్పటి నుంచి తెలుగు సినిమాలు, పాటలు వినేదాన్ని. దాని వల్ల తెలుగు అర్ధమయ్యేది,, ఇపుడు వర్క్ చేస్తున్నాను. దాని వల్ల నేర్చుకోవటానికి అవకాశం వచ్చింది. తెలుగు ఇపుడిపుడే నేర్చుకుంటున్నాను. సినిమాలో డైలాగులు చెప్పటం వల్ల కాస్త నేర్చుకో గలుగుతున్నాను. అమిగోస్ సినిమా కోసం ముందు ఇంకో హీరోయిన్‌ను తీసుకున్నామని చెప్పారు కానీ. నేను బెంగళూరు వెళ్లిన తర్వాత మా మేనేజర్ ఫోన్ చేసి సినిమా గురించి చెప్పారు. ఎందుకు వాళ్లు ఇంకో అమ్మాయిని తీసుకున్నామని చెప్పారే అన్నారు. దానికి తను ఆ

## లక్కీగా ఫీలవుతున్నా:

వివరాలు తెలియవు అన్నారు. అపుడు నేను డైరెక్టర్ రాజేందర్‌రెడ్డిగారు చెప్పిన కథను ఫోన్‌లో విన్నాను.. సినిమాలో హీరో మూడు పాత్రలు చేయటం, నా పాత్రను మలిచిన తీరు అన్నీ నచ్చటంతోసినిమాకు ఒకే చెప్పాను.. అలా ఈ ప్రాజక్టు ఒకే అయ్యింది. నేను కళ్యాణ్ రామ్‌గారిని ఫస్ట్ అమిగోస్ సెట్‌లోనే చూశాను.. హాయ్ నేను కల్యాణ్ అన్నారు. హాయ్ నేను ఆషిక అన్నాను. అలా మా పరిచయం జరిగింది. స్టార్టింగ్‌లో మేమిద్దరం పెద్దగా ఒకరితో ఒకరు మాట్లాడుకునేవాళ్లం కాదు.. ఇద్దరూ సైలెంట్‌గా ఉండే వ్యక్తులు కానీ రోజులు గడుస్తున్న కొద్దీ సెట్‌లో నాకు తెలుగు డైలాగులు విషయంలో కల్యాణ్‌రామ్‌గారు సాయం చేశారు. డైలాగులు ఎలా పలకాలి అలాంటిది నేర్చుకున్నాను. అలా నాకు ఎంత మంచి నటుడితో పనిచేస్తున్నానో అర్ధమైంది. కల్యాణ్‌రామ్‌గారు చాలా కూల్‌పర్సన్..ఆయనకు చాలా విషయాలపై ఎక్కువ అవగాహన ఉంది.అలాంటి ఒక లెజెండ్ ఫ్యామిలీ నుంచి వచ్చిన హీరోతో పనిచేస్తున్నందుకు చాలా ఆనందంగా అన్పించింది.. ఈసినిమాలో ఆయన మూడు పాత్రలను చూపించారు.. ప్రతి పాత్రకు ఆయన చేసిన కృషి నేను కళ్లారా చూశాను.. ఆయన డెడికేషన్‌కు ఫిదా అయ్యాను. ఈచిత్రంలో సాంగ్ డ్రీమ్ రిలీజ్ అయినపుడు చాలా మంది వెల్‌కమ్ టు టాలీవుడ్ అని మెసేజ్ పెట్టారు. ఇక్కడ కొత్తవారిని చాలా బాగా ఆదరిస్తారనే పేరుంది.. దాన్ని నేను ప్రత్యకంగా ఎక్స్‌పీరియన్స్ చేశాను. తెలుగు సినిమాల్లో ఫస్ట్‌నుంచి పబ్లిసిటీ చాలా బాగాచేస్తారనే పేరుంది.. లా విష్‌గా సినిమా తీస్తారు. కన్నడలో కూడ పబ్లిసిటీబాగా చేస్తారు .కానీ తెలుగుతోపోలిస్తే ఇంతకుముందు అక్కడ అంతగా ఉండేది కాదు.. ఇపుడు కన్నడలో కూడచాలా ఎక్కువగా పబ్లిసిటీ చేస్తున్నారు. కన్నడలోఇప్పటిదాకా 10నుంచి 12 సినిమాలు చేశాను. తమిళంలో ఒక సినిమా చేశాను. అమిగోస్ చిత్రంతో తెలుగులోకి అడుగుపెట్టాను.. నటిగా ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేయాలి.. అలాగే పలు భాషల్లోనూ నటించాలి. తెలుగులో ఇతర సినిమాల్లో నటించమని అవకాశాలు వస్తున్నాయి. అయితే అమిగోస్ సినిమా రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నాను.. దీని తర్వాత మంచి పాత్రలు అన్పించిన సినిమాల్లో నటిస్తాను.. నటిగా మంచి రోల్ చేయటమేకాదు.. మంచి ప్రొడక్షన్ హౌస్, హీరో ఉన్న సినిమాలో యాక్ట్ చేస్తే మంచి ఎంట్రీ అవుతుంది.. నాకు అమిగోస్ సినిమాతో అవన్నీ చక్కగా కుదిరాయని అన్పిస్తోంది. దీంతో ఈసినిమా నాకు కరెక్ట్ ఎంట్రీ అన్పిస్తోంది. బాలకృష్ణగారు చేసిన ..'ఎన్నో రాత్రు లొస్తా యి..', వంటి ఐకానిక్ సాంగ్‌లో నటించటం లక్కీగా ఫీలవుతున్నాను.. ఈజీగా ఆడియెన్స్‌కు కనెక్ట్ అవుతానని అన్పించింది. కచ్చితంగా నా రోల్ అందరికీ నచ్చుతుంది.

# 30 ఇయర్స్ పృథ్వీ డైరెక్షన్‌లో 'కొత్త రంగుల ప్రపంచం'

ఇప్పటిదాకా ప్రేక్షకులను తనదైన కామెడీతో మేనరిజంతో ఆకట్టుకున్న సీనియర్‌నటుడు 'థర్టీ ఇయర్స్' పృథ్వీరాజ్ దర్శకత్వం వహించిన చిత్రం కొత్త రంగుల ప్రపంచం... పృథ్వీరాజ్,



క్రాంతి కృష్ణ, శ్రీలు, విజయ రంగరాజు, అశోక్‌కుమార్, గీతాసింగ్, కృష్ణతేజ, అంబటి శ్రీను తదితరులు నటిస్తున్నారు. శ్రీ పీఆర్ క్రియేషన్స్ పతాకంపై పద్మరేఖ, గుంటక శ్రీనివాస్‌రెడ్డి, కుర్రి కృష్ణారెడ్డి ఈసినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈసినిమా షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేశారు. పృథ్వీరాజ్ మాట్లాడుతూ, ఈ సినిమాకు సినీ ప్రముఖుల నుంచి మంచి ప్రశంసలు వచ్చాయని తెలిపారు. సంగీత దర్శకుడు మంచి సంగీతం అందించారన్నారు. హీరో క్రాంతి కృష్ణ మాట్లాడుతూ, టీం అంతా 100 శాతం కష్టపడి పనిచేసిందన్నారు. హీరోయిన్ శ్రీలు మాట్లాడుతూ, మా నాన్నగారి దర్శకత్వంలో ఈచిత్రం చేయటం లక్కీగా ఫీలవుతున్నానని అన్నారు.

# క్రేజీ ఫీలింగ్‌తో బయటకు వస్తారు

యంగ్ హీరో శివ కందుకూరి హీరోగా రాశీసింగ్ హీరోయిన్‌గా పురుషోత్తం రాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'భూతద్ధం భాస్కర్ నాయుడు'.. ఈసినిమాను స్నేహాల్ జంగాల, శశిధర్ కాశి, కార్తీక్ ముదుంబై సంయుక్తంగా మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్, విజయ సరాగ ప్రొడక్షన్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు. ఈసినిమా మార్చి 31న రిలీజ్ కానుంది. ఈ



నేపథ్యంలో తాజాగా టీజర్‌ను విడుదల చేశారు.. హీరోయిన్ రాశీసింగ్ మాట్లాడుతూ, అవుట్‌పుట్ చాలా బాగా వచ్చిందన్నారు. షూటింగ్ ఒక పిక్నిక్‌లా అన్పించిందన్నారు. ఈ స్టోరీ వినగానే ఈ క్యారెక్టర్ ఈసినిమా కచ్చతంగా వర్కవుట్ అవుతుందని అన్పించిందన్నారు. దర్శకుడు పురుషోత్తం మాట్లాడుతూ, ఈ కథ రాయటానికి కారణం ప్రొడ్యూసర్ రాహుల్ యాదవ్ అన్నారు. నిర్మాతలు తనకు మంచి స్వేచ్ఛ ఇచ్చారన్నారు. ప్రొడ్యూసర్ స్నేహాల్ మాట్లాడుతూ, హీరో తేజ గారికి, నిర్మాత రాహుల్ యాదవ్‌గారికి ధన్యవాదాలు అని అన్నారు. కార్తీక్ నేను కథ చదివి ఈసినిమా చేయాలని ఫిక్స్‌అయ్యామని అన్నారు. హీరో శివ కందుకూరి మాట్లాడుతూ, ఈ రోజు కోసం చాలా వెయిట్ చేస్తున్నామని, ఈసినిమా కోసం చాలా కష్టపడ్డామన్నారు. నిర్మాతలు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈచిత్రాన్ని చాలా బాగా చేశారన్నారు.. ఒక మంచి సినిమాను మీకు ఇవ్వబోతున్నామని తెలిపారు. ప్రొడ్యూసర్‌రాహుల్ యాదవ్ మాట్లాడుతూ, ఈసినిమాను ఇంట్రెస్ట్‌తో ప్యాషన్‌తో చేశామన్నారు. మంచి అవుట్ పుట్ వచ్చిందన్నారు. కార్యక్రమంలో హీరో తేజ సజ్జ తదితరులు మాట్లాడారు.

# యూత్‌ను ఉర్రూతలూగించేలా 'ప్రేమదేశం'

1996లో విడుదలై పెద్ద హిట్ సాధించిన ప్రేమదేశం సినిమా అప్పట్లో యువతను విపరీతంగా ఆకట్టుకుని ఉర్రూతలూగించింది.. చాలా కాలం తర్వాత అదే టైటిల్‌తో వస్తున్న సినిమా 'ప్రేమదేశం'.. ఈసినిమాకు మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. సిరి క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై త్రిగుణ్, మేఘా ఆకాష్ హీరోహీరోయిఉన్లగా శ్రీకాంత్ సిద్దం స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం అలనాటి అందాల తార మధుబాల ప్రత్యేకపాత్రలో కన్పించనున్నారు. ఈసినిమా నుంచి రిలీజ్ చేసిన పాటలకు మంచి స్పందన వచ్చింది.. ఫిబ్రవరి 3న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈసందర్భంగా దర్శకుడు శ్రీకాంత్ సిద్ధం మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. హైదరాబాద్‌లో బిటెక్ చదువుకుని అమెరికాలో సాఫ్ట్‌వేర్‌లో జాబ్‌చేస్తున్న నాకు సినిమా తీయాలనే ప్యాషన్ ఉండటంతో ఇండియాకు రావటం జరిగింది. డైరెక్షన్ పరంగా నేను ఎవరి వద్ద పనిచేయలేదు. షార్ట్‌ఫిల్మ్ తీసిన నేను నెక్స్ట్ స్టెప్‌లో మంచి లవ్ సబ్జెక్టు ఉన్న ఫ్యూచర్ ఫిల్మ్ తీస్తే బాగుంటుందని ఈసినిమాను



సెలక్ట్ చేసుకున్నారు. రెండు విభిన్న ప్రేమకథలను తీసుకుని చేసిన సినిమా ఇది.. మంచి కంటెంట్ ఉన్న ఈసినిమాలో మంచి మోడరన్ గెటప్ ఉన్న తల్లిపాత్రలో మధుబాల గారు నటించారు.. తనికెళ్లభరణిగారు కూడ ప్రత్యేకపాత్రలో కన్పిస్తారు. తల్లీ కొడుకుల రిలేషన్ చాలా చక్కగా చూపించాం.. త్రిగున్, మేఘా ఆకాష్ పెయిర్ కొత్తవారైనా చాలా చక్కగా నటించారు. యూత్ బేస్డ్‌గా చూస్తే సాంగ్స్ పరంగా సీన్స్ పరంగా కాలేజీ బ్యాక్‌డ్రాప్ పరంగా చాలా కేర్ తీసుకుని యూత్‌ను బాగా ఆకట్టుకుంటుంది. కథ మీద నమ్మకం, అలాగే మణిశర్మ గారి మీద ఉన్న విశ్వాసం. ఈ రెండు ఉండటం వలన ప్రేక్షకులను కచ్చితంగా థియేటర్లకు రప్పిస్తుందనే నమ్మకం ఉంది.. అప్పటి బ్లాక్‌బస్టర్ ప్రేమదేశం సినిమాకు ఏమాత్రం తగ్గకుండా కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో అవుట్ అండ్ అవుట్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించిన ఈచిత్రం యూత్‌తోపాటు ఫ్యామిలీ ఆడియెన్స్ అందరినీ కచ్చితంగా అలరిస్తుంది.

# 'చెడ్డిగ్యాంగ్ తమాషా'..రిలీజ్‌కు రెడీ

అబుజా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి, శ్రీలీల ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్త నిర్మాణంలో సిహెచ్ క్రాంతి కిరణ్ నిర్మాతగా, వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కినచిత్రం చెడ్డి గ్యాంగ్ తమాషా. సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫిబ్రవరి రెండో వారంలో రిలీజ్ కానుంది.. ఈసినిమా టైటిల్ టీజర్‌ను ప్రముఖ నటుడు సునీల్ విడుదల చేశారు. నిర్మాత సిహెచ్ క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, మా మూవీ టైటిల్ పోస్టర్‌ను దర్శకుడు అనిల్ రావిపూడి, టైటిల్ టీజర్‌ను ప్రముఖ నటుడు సునీల్ , టీజర్‌ను దర్శకుడు నాగ్‌అశ్విన్ , ట్రైలర్‌ను హాస్యబ్రహ్మ బ్రహ్మానందం రిలీజ్ చేశారని తెలిపారు. టీజర్ ట్రైలర్‌తో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. బిజినెస్ పరంగా కూడ చాలా హ్యాపీగా ఉన్నామన్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకన్న ఈసినిమాను ఫిబ్రవరి రెండో వారంలో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.



# స్ఫూర్తి 'పద్మా'లు వీరే!

సేవ, కళ, సైన్స్.. ఎంచుకున్న రంగమేదైనా మనసా, వాచా తమ జీవితాలని అంకితం చేశారు. ప్రతి క్షణం తమదైన ముద్ర కోసం తపిచారు. మరెంతోమంది జీవితాల్లో స్ఫూర్తి వెలుగులని నింపగలిగారు. అందుకే నేడిలా పద్మాలై వికసించారు.

**నిరాడంబరతకు నిదర్శనం....** 'ఇంత చదువుకున్నావ్.. నీవల్ల ఇతరులకొచ్చిన ఉపయోగమేంటి? అన్న కూతురి ప్రశ్నతో సేవపై దృష్టి పెట్టానంటారు **సుధామూర్తి.** ఇంజినీరింగ్ చదివి టాటా సంస్థలో ఇంజినీర్‌గా, యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గానూ పని చేశారు. 1996లో.. 45 ఏళ్ల వయసులో ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, దేశవ్యాప్తంగా గ్రంథాలయాలు,



ఆర్థికంగా వెనుకబడిన వారికి విద్య, వైద్య సహకారం, గ్రామీణాభివృద్ధి, కళలు, సంస్కృతి, స్వయం ప్రతిపత్తి సాధించేలా శిక్షణ వంటి ఎన్నో కార్యక్రమాల్ని దీని ద్వారా నిర్వహిస్తున్నారు. ఈ ఫౌండేషన్‌కు సుధామూర్తే ఛైర్పర్సన్. 2021లో పదవీ విరమణ తీసుకొని మూర్తి ఫౌండేషన్ ద్వారా సేవలు కొనసాగిస్తున్నారు సెక్స్ వర్కర్ల జీవితాలను మార్చి వాళ్లకి ఓ మార్గం చూపించడంలోనూ కృషి చేస్తున్నారీవిడ. సేవను పనిలా కాక పిల్లల్ని పెంచినంత బాధ్యతగా చేయాలంటారీమె. ఈ సేవలకు గుర్తింపుగా ఎన్నో పురస్కారాలు అందుకున్న ఈవిడని 2006లో పద్మశ్రీ. ఈ ఏడాది పద్మభూషణ్ వరించాయి. ఆడంబరాలకు దూరంగా ఉండే 72 ఏళ్ల సుధా.. 30కిపైగా పుస్తకాలనూ రచించారు.

**'లత' అనుకునేవారు....** ఏడుగురు తోబుట్టువుల్లో పెద్ద **సుమన్ కళ్యాణ్‌పూర్.** స్వస్థలం కర్ణాటక అయినా పుట్టింది ఢాకా (1993)లో. తర్వాత ముంబయిలో స్థిరపడ్డారు. అభిరుచితో సంగీతం నేర్చుకున్నా ఇంట్లోవాళ్ల ముందే పాడేవారు. ఓసారి తప్పక కళాశాలలో పాడినప్పుడు సినిమాలో పాడే అవకాశమొచ్చింది. ఈ గొంతు లతా మంగేష్కర్‌ని పోలి ఉండేది. సుమన్ పాడిన



చాలా పాటలు 'లత' పాడారనుకునేవారట. అసలే సిగ్గరి, సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబం. దీంతో వేదికలపై పాడటానికి ఒప్పుకొనేవారు కాదు. దూరదర్శన్‌లో పాడే అవకాశాన్ని మాత్రం అంగీకరిచారు. అప్పుడేమో పాడే వారి పేర్ల రీత్యా 'రఫీ'తో లతా మంగేష్కర్ పాడకపోవడం.. ఆవిడ డేట్లు అందుబాటులో లేకపోయినా, రూ.100 పారి తోషికం ఇచ్చుకోలేకపోయినా నిర్మాతలు సుమన్‌ను ఆశ్రయించే వారట. అలా సుమన్‌కి 'పేదోళ్ల లత'గా పేరొచ్చింది. హిందీ, మరాఠీ, అసోమీ, గుజరాతీ, కన్నడ, ఒడియా, బెంగాలీ, రాజస్థానీ, భోజ్‌పురి భాషల్లో 750కిపైగా పాటలు పాడారీ విడ. భారతీయ సంస్కృతిని పరిచయం చేయాలన్న ఉద్దేశంతో ఎన్నో విదేశీ ప్రదర్శనలిచ్చారు. 20 ఏళ్లపాటు సినీ సంగీత ప్రియుల్ని ఓలలాడించిన సుమన్ ఎన్నో పురస్కారాలను అందుకున్నారు. తాజాగా 'పద్మభూషణ్' వరించింది.

**అందమైన మనసు.....** నటి, మోడల్‌గానే కాదు.. సేవాపరంగానూ **రవీనా టాండన్**కు గుర్తింపు ఎక్కువే! పుట్టింది ముంబయి డిగ్రీ చదువుతుండగా మనసు మోడలింగ్ వైపునకు మళ్లింది. ఓ రోజు షూట్‌లో హీరో యిన్‌గా ప్రయత్నించమన్న సలహా వచ్చింది. అలా 1991 లో 'పత్తర్ కే ఫూల్' ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. అపై తెలుగు, తమిళ, కన్నడ, బెంగాలీ పరిశ్రమల్లోనూ రాణించారు.



2001లో జాతీయ అవార్డు సహా ఎన్నో పురస్కారాలూ వరించాయి. పెళ్లయ్యాక సినిమాలకు దూరమైన 48 ఏళ్ల రవీనా.. కొన్నాళ్లయ్యాక టివి కార్యక్రమాలతోపాటు సినిమా, ఓటిటి వేదికల్లోనూ అడుగుపెట్టి అక్కడా నిరూపించుకున్నారు. ఆ ప్రతిభకు గుర్తింపుగానే ఈ ఏడాది 'పద్మశ్రీ' దక్కింది. రూపేకాదు రవీనా మనసూ అందమైనదే అంటారు తెలిసినవాళ్లు. సాయానికి ఎప్పుడూ ముందుండే ఆమె 21 ఏళ్ల వయసులో అగ్రతారగా రాణిస్తున్నప్పుడే ఇద్దరు అమ్మాయిలను దత్తత తీసుకున్నారు. బాంబే వెల్వెట్ సినిమాకు ఉచితంగా పనిచేశారు. పర్యావరణ పరిరక్షణతోపాటు పెటాతో కలిసి అందం, ఆభరణాల కోసం జంతువధకు వ్యతిరేకంగా పోరాడారు. మహిళా సాధికారత, బాలికా విద్య కోసం కృషి చేసి, మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ నుంచి పురస్కారాన్నీ పొందారు. తాజాగా జి 20లో మహిళా సాధికారత విభాగం డబ్ల్యూ 20కి భారత ప్రతినిధి అయిన తొలి బాలీవుడ్ నటిగానూ నిలిచారు.

**కుట్టుతో జీవితంపై పట్టు ...** కుట్టుతో ఉందరో మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్పతనం **ప్రీతికనా గోస్వామిది.** కోల్‌కతాలోని 24 పరగణాల జిల్లాకు చెందిన ప్రీతి జీవితం తండ్రి మరణంతో అనూహ్యంగా మలుపు తిరిగింది



దిక్కుతోచని పరిస్థితుల్లో స్నేహితురాలి సాయం అడుగుదామని వెళ్లిన ఆమెకి.. వాళ్లింట్లో సగం కుట్టి వదిలేసిన కాంతా డిజైన్ చీర కనిపించింది. దాన్ని క్షణాల్లో పూర్తిచేసిన ఆమె నైపుణ్యాన్ని స్నేహితురాలు గుర్తించి, కోల్‌కతాలో చీరలపై కుట్టే పనికి సిఫారసు చేసింది. కానీ అక్కడ ఇంటికి చీర ఇవ్వాలంటే రూ.50 డిపాజిట్ చేయాలి. తన దగ్గర అంత లేవు. 'సరే ఇక్కడే కుట్టి వెళ్లిపో' అంది యజమాని. అలా కుడుతున్నప్పుడు ఆమె వేగం, పనితనం చూసిన యజమాని ఇంటికే చీరలు ఇవ్వడం మొదలుపెట్టింది. 15 ఏళ్లపాటు కుడుతూనే ఉన్న ప్రీతి పనితనాన్ని గుర్తించిన క్రాఫ్ట్ కౌన్సిల్ ఆమెని వర్క్‌షాప్ పెట్టి తోటి ఆడవాళ్లకు ఆ కళని పంచాల్సిందిగా కోరింది. అలా కోల్‌కతాలో కొన్ని వేలమందికి ఈ కళని నేర్పిన ఆమె మాజీ రాష్ట్రపతి కలాం చేతుల మీదుగా అవార్డుని అందుకున్నారు. తాజాగా పద్మశ్రీ వరించింది. ఆమె ఇద్దరు కూతుళ్లలో ఒకరైన మహువాలాహిరి నిఫ్ట్‌లో చేరి డిజైనర్‌గా పేరు తెచ్చుకోవడంతోపాటు తల్లి కళనీ, లక్ష్యాన్ని అందరికీ చేరువ చేస్తున్నారు.

**పెళ్లైనా చదవాపలేదు......** బెంగళూరులో పుట్టిపెరిగిన **డా.సుజాత రామదొరై** బీజగణిత సంఖ్యా సిద్ధాంత కర్త. ఈ మ్యాథ్స్ ప్రొఫెసర్ ప్రస్తుతం కెనడాలోని బ్రిటిష్ కొలంబియా



విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నారు. అంతకు ముందు తాను పరిశోధన సాగించిన టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్‌లోనే చాలా ఏళ్లపాటు ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తించారు. సుజాతకి మొదట్లో లెక్కలంటే మహా భయమట.కానీ, అప్పటి ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రోత్సాహంతో పాటూ, 'ది కమర్షియల్ సక్సెస్ ఆఫ్ జాన్ నాషెస్ లైఫ్‌హిస్టరీ' అనే పుస్తకం ఆ అభిప్రాయాన్ని మార్చేశాయట. అందుకే, మొదట ఇంజినీరింగ్ చదవాలనుకున్న ఆమె. తర్వాత బిఎస్సీ మ్యాథ్స్‌లో చేరారు. అయితే డిగ్రీ పూర్తవ్వకుండానే పెళ్లయినా.. చదువాప లేదు. ఆపై దూరవిద్యలో ఎంఎస్సీ కూడా పూర్తి చేశారు. భర్త కూడా గణిత శాస్త్రవేత్తే. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్‌లో చేరి పిహెచ్‌డి పూర్తిచేసి .. అక్కడే ఉద్యోగంలో చేరారు. 2007 నుంచి 2009 వరకూ నేషనల్ నాలెడ్జ్ కమిషన్‌లో సభ్యురాలిగా వ్యవహరించారు. ప్రస్తుతం భారత ప్రధానికి సైంటిఫిక్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యురాలిగానూ, నేషనల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ మెంబర్‌గానూ ఉన్నారు.

**అక్షరం ముక్క రాదు..** అయినా సరే అభివృద్ధిలో వెనకబడిన తమ జాతి పురోగతి చూడాలనుకున్నారామె. **హీరాబాయి లోబీది** జునాగఢ్‌కి దగ్గర్లోని జాంబూరు. ఇక్కడ సిద్ధి తేగ ప్రజలు ఉంటారు. ఒకప్పుడు వీరంతా గిర్ సాసన్ అడవుల్లో ఉడేవారు. ఐదువందల ఏళ్లక్రితం అప్పటి పాలకులు బయటకు రప్పించి స్థలాలు ఇచ్చారు. అక్కడ ఊరైతే ఏర్పడింది కానీ, ఆ తెగ ప్రజల జీవితాల్లో ఏ మార్పులేదు.



పద్నాలుగేళ్ల వయసులో అత్తారింటికి వచ్చిన హీరాబాయి అక్కడి పరిస్థితుల్ని చూసి ఆలోచనలో పడ్డారు. ప్రభుత్వం అందిస్తోన్న పథకాలూ, వివిధ కార్యక్రమాలను స్థానికంగా అమలు చేయాలనుకు న్నారు. ఇంటింటా తిరిగి పిల్లల్ని బడికి పంపమని అడిగారు. మొదట ససేమిరా అనడంతో, ముందు మహిళల్లో మార్పు తేవాలనుకున్నారు. తమ పొలంలో సేంద్రియ ఎరువుల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేసి వారికి ఉపాధినివ్వడం ప్రారంభించారు. మార్పు మొదలయ్యింది. ఎన్ని ఆటంకాలు ఎదురైనా వెనక్కి తగ్గలేదు. ఆ ధైర్యమే హీరాబాయిని సర్పంచిన ఇచేసింది. ఇప్పుడు అక్కడి యువత ఆర్మీ, నేవీతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉన్నత స్థానాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయి.

**గాయనిగా చేరి...** గాయనిగా అడుగుపెట్టి.. ప్రముఖ సంగీతనాటక బృందానికి సారథ్యం వహించే స్థాయిని అందుకొన్నారీమె. అర్ధ శతాబ్దానికిపైగా ఆ బాధ్యతలు చేపట్టి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకు న్నారు. మహారాష్ట్రకు చెందిన **కూమీవాడియా** లండన్ ట్రినిటీ కాలేజీలో రెండు డిప్లొమాలు చేసిన పియానిస్ట్ ముంబయిలో డాక్టర్ విక్టర్ పరంజ్యోతి స్థాపించిన 'మ్యూజిక్ ఆఫ్ పరంజ్యోతి అకాడమీ కోరస్'లో తొలుత గాయనిగా చేరారు.



ఈ బృందం చేసే ప్రదర్శనలకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది అభిమానులు ఉండేవారు. ఆరవ పోప్‌పాల్, దలైలామా, పండిట్ రవిశంకర్, మాజీ రాష్ట్రపతి ప్రతిభాపాటిల్‌వంటి వారెందరో వీరి గానానికి ముగ్ధులైనవారే. జపాన్, అమెరికా వంటి విదేశీ వేదికలపైనా ఈ బృందం కచేరీలు నిర్వహించింది. 1967లో పరంజ్యోతి మరణంతో కూమీ వాడియా ఆ సంస్థ బాధ్యతలు తీసుకున్నారు. 'గాయనిగా అడుగుపెట్టి, అదే బృందాన్ని నడిపించడం ఛాలెంజ్‌గా మారింది. ఆ తర్వాత ప్రయోగాలెన్నో చేశా. వాయిద్యాల్లేకుండా గాత్రంతోనే శ్రోతలను మెప్పించే 'కాపెల్లా' వంటి వాటిని 22 భాషల్లో అనువదించాం. శతాబ్దాలనాటి సంగీతాన్ని కంపోజ్ చేయించి రిహర్సల్స్ చేయించేదాన్ని. 50 ఏళ్ల సంగీత ప్రయాణం తృప్తిగా ఉంది' అంటున్నారు 84 ఏళ్ల కూమీవాడియా.

**చేనేతతో.. భగవద్గీత....** చేనేత అద్భుతమైన తన కళా కౌశలాన్ని ప్రదర్శించి పద్మ అవార్డుకి ఎంపికయ్యారు అసోమ్‌కి చెందిన **హేమప్రభా చుటియా.** డిబ్రూగఢ్ జిల్లాలోని మోరాన్ దగ్గరున్న అభయపురి ఆమె స్వస్థలం. పదకొండేళ్ల వయసులోనే నేత కళని నేర్చుకున్నా. భర్త, ఇద్దరు కొడుకుల ప్రోత్సాహంతో ఆ నేతలో ప్రయోగాలు చేయడం మొదలు పెట్టారు. 2014లో 80 అడుగుల ముగ సిల్క్ వస్త్రంపై అసోమీ సాహిత్యమైన శంకరదేవుని గుణ మాలని నేశారామె. అత్యంత క్లిష్టమైన ఈ నేతపనికి ఆమెకి తొమ్మిది నెలల సమయం పట్టింది. ఆ తర్వాత 15వ శతాబ్దానికి చెందిన నామ్ ఘోష సాహిత్యాన్ని వస్త్రంపై నేశారు.



ఈ ప్రయోగాల తర్వాత ఆమెలోని కళానైపుణ్యం గురించి దేశం మొత్తానికి తెలిసింది. అవార్డులు వెల్లువెత్తాయి. ఒక రోజు గుణమాలని వస్త్రంపై నేయాలని బలంగా అనుకున్నా. అది చాలా క్లిష్టమైన పనని తెలిసినా వెనక్కి తగ్గలేదు అనే హేమప్రభ 2016 తర్వాత భగవద్గీతలోని శ్లోకాలని సంస్కృతంలోనూ, ఆ తర్వాత ఇంగ్లీష్‌లోకి అనువదించి వాటిని కూడా 200 అడుగుల వస్త్రంపై నేశారు. 'నేను కోరేది ఒక్కటే. వీటిని మ్యూజియమ్‌లో పెట్టి తర్వాత తరాలకు నేత గొప్పతనం చెబితే చాలు అంటారీ పద్మశ్రీ గ్రహీత.❑



## పిల్లలకోసం ఫన్నీ ఫుడ్ ఆర్ట్

పిల్లల పలు రంగుల్లో ఆకరణీ మంగా ఉన్న ఫుడ్ని ఎక్కువగా ఇష్టపడ తారు. వారికి నచ్చిన ఫుడ్ అయితే రోజంతా అదే ఫుడ్ లాగించేస్తారు. దాంత వారికి హెల్తీఫుడ్ అందడం లేదని తల్లులు వాపోతుంటారు ఈ సమస్యకు ఇన్‌స్టాగ్రామ్‌లో కొందరు తల్లులు పరిష్కారం చూపుతున్నారు.

**కార్టూన్ బొమ్మలుగా...**
మలేషయాకు చెందిన ఫుడ్ ఆర్టిస్ట్ సమంతా లీ ఫుడ్‌ను డిస్నీ క్యారెక్టర్ల రూపంలో అమర్చి తన ఇద్దరు పిల్లలకు అందిస్తున్నారు. ఆమె ఫుడ్ ఆర్ట్‌ను సోషల్ మీడియాలో ఎంతోమంది అనుసరిస్తున్నారు. జపాన్‌కు చెందిన ఫుడ్ ఆర్ట్



బ్లాగర్ ఇటోని మమా ఫుడ్‌ను కార్టూన్ బొమ్మలు, జంతువుల బొమ్మలుగా అలకరిస్తున్నారు. గుడ్డు తిన మంటే మారాం చేసే పిలకు ఫ్రై చేసిన గుడ్లను సలాడ్స్, అన్నం, పండ్ల ముక్కల మీద వేసి అందించాలని తల్లులకు సూచిస్తున్నారు. జాకబ్‌ఫుడ్ డెయిరీలో పనిచేసే లలేహ మహ్మదీతన కుమారుడికి ఫన్నీ ఫుడ్ ఆర్ట్ ద్వారా ఆరోగ్యకరమైన ఫుడ్ అలవాటు చేశారు. ఆమె ఇన్‌స్టా పేజీ కామిక్ బుక్‌నుతలపిస్తుంది. ❑

### చెలి చిట్కా

కొంచెం నిమ్మరసాన్ని పాదాలకు రాసివి కాసేపయ్యాక స్నానం చేస్తే వాటికి పట్టిన మురికి దూరమవుతుంది. పాదాలు మృదువుగానూ మారతాయి. ❑



# ఆకట్టుకునే అందం కోసం..



మహిళలు ముఖ సౌందర్యానికి ఎంతగానో ప్రాధాన్యత ఇస్తుంటారు. అయితే కొందరు స్త్రీలు బ్లాక్ హెడ్స్‌తో మొటిమల కారణంగా ఏర్పడిన మచ్చలతో తీవ్రంగా ఇబ్బంది పడుతుంటారు. నిత్యం వాటిని తొలగించుకునే ప్రయత్నం చేస్తూనే ఉంటారు. బ్యూటీ పార్లర్స్ చుట్టూ తిరుగుతుంటారు. మార్కెట్‌లో దొరికే రకరకాల క్రీమ్స్, లోషన్స్ వాడుతూ నానా హైరానా పడుతుంటారు. అలాంటి వారి కోసమే ఈ ఫేస్ క్లీనర్. ఇది ఇంట్లో ఉంటే ఎప్పుడు కావలిస్తే అప్పుడు ముఖాన్ని నీట్‌గా, క్లీన్‌గా, చూడముచ్చటగా సిద్ధం చేసుకోవచ్చు. దీన్ని ఉపయోగించిన తర్వాత ఫేస్‌లో కొత్త కళ కనిపిస్తుంది. అదెలా ఉంటే గాడ్జెట్‌తో పాటు నాలుగు రకాల ప్రోబ్స్ లభిస్తాయి. ఒక్కదానికి ఒక్కో సైజ్ హోల్ ఉంటుంది. వీటిని గాడ్జెట్‌కి అమర్చుకుని ఫేస్ క్లీన్ చేసుకోవచ్చు. మొదటిది బిగ్ రౌండ్ ప్రోబ్ (పెద్ద రంధ్రం ఉంటుంది). దీన్ని ఉపయోగించి ముఖం మీద బ్లాక్ హెడ్స్‌ని తొలగించుకోవంతోపాటు మొండి మచ్చలు తొలగించుకోవచ్చు. రెండవది స్మాల్ రౌండ్ ప్రోబ్ (చిన్న రంధం ఉంటుంది). దీన్ని ముక్కు భాగంలో ఉపయోగించి బ్లాక్‌హెడ్స్‌ని తొలగించి క్లీనప్ చేసుకోవచ్చు. మూడవది ఓవెల్ ప్రోబ్. గీతలు, చారలు తొలగించడానికి సహకరిస్తుంది. నాలుగవది స్కిన్ రెజు వెనేట్ ప్రోబ్. గీతలు, చారలు తొలగించడానికి సహకరిస్తుంది. నాలుగవది స్కిన్ రెజువెనెట్ ప్రోబ్. దీన్ని ఉపయోగించి ముఖంలో కాంతిని నింపడంతో పాటు మృతకణాలను తొలగించుకోవచ్చు. ఈ అటాచ్‌మెంట్స్‌ని మార్చు కోవడంతో పాటుగా మోడ్స్‌ని కూడా మార్చుకోవాల్సి ఉంటుంది. సాఫ్ట్, నార్మల్, స్ట్రాంగ్ అనే ఆప్షన్స్ ద్వారా మోడ్స్‌ని ఛేంజ్ చేసుకోవచ్చు. ఆ ఆప్షన్స్ కిందే పవర్ బటన్ ఉంటుంది. ఇది 2019లో వచ్చిన అత్యాధునిక వెర్షన్. దీని ధర సుమారు రూ.2,300. ❑

## సెల్ఫీతో ఆరోగ్య లోపం..

వెన్నునొప్పి, స్పాండిలైటిస్, ఒత్తిడి, డిప్రెషన్ ఇలా ఆధునిక జీవనశైలి వెంటబెట్టుకుని వచ్చిన వ్యాధులకు కొదువ లేదు. కొత్తగా ఇప్పుడు స్మార్ట్ ఫోన్ పుణ్యమా అని వచ్చిన మరో వ్యాధి పేరే సెల్ఫీరిస్ట్. చాలాసేపు కదపకుండా చేతిని అలాగే పెట్టి ఎక్కువగా సెల్ఫీలు తీసుకునేవాళ్లలో కలి పిస్తోన్న సరికొత్త వ్యాధి ఇది అని ఐరిష్ వైద్యబృందం గుర్తించింది. దీనివల్ల మణికట్టు దగ్గర గుచ్చినట్లుగా అనిపిస్తుంటుంది. దాన్ని పెద్దగా పట్టించు కోకుండా సెల్ఫీలను తీసు కోవడం అలాగే కొనసాగిస్తే అది మరింత తీవ్రం అవుతుందనీ, భవిష్యత్తులో కనీసం చిన్న బరువును కూడా పట్టుకోలేని పరిస్థితి ఎదురవ్వు తుంద నీ సదరు పరిశోధనలు హెచ్చరిస్తున్నారు. ❑

# ఆఫీసులో జాగ్రత్తగా మాట్లాడాలి..

'నీకిది తెలుసా' .. నువ్విది విన్నావా.. అంటూ సహోద్యోగుల గురించి ఏవేవో గాసిప్స్ చెబుతుంటారు. మీతో ఎవరైనా అలాంటివి చెప్పడానికి ప్రయత్నిస్తే వద్దని వారించండి. మీరు కూడా మీకు తెలియని విషయాలని మరొకరితో



సహోద్యోగులతో కలిసిమెలిసి స్నేహపూరిత వాతావరణంలో పనిచేయడం చాలా బాగుంటుంది. రోజులో మనం ఎక్కువ గంటలు గడిపేది కూడా అక్కడే కాబట్టి.. ఈ విషయాలు మీరు తెలుసుకుంటే టీంతో ఎంటువంటి సమస్యలూ లేకుండా ముందుకు దూసుకుపోతారు.. పనిలో పొరబాట్లు జరగడం సహజం. అంతమాత్రాన తప్పంతా సహోద్యోగిపైకి నెట్టి 'నేను ముందే చెప్పాను. నువ్వే వినలేదు' అంటూ కఠినంగా మాట్లాడొద్దు. అనే ముందు ఒక్కసారి పరిస్థితులని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. చెప్పాల్సిన విషయాన్ని కాస్త అనునయంగా చెప్పడానికి ప్రయత్నించండి. కఠినమైన మాటల వల్ల.. మీ స్నేహం చిక్కుల్లో పడుతుంది.

ఇంతింతలు చేసి చెప్పి పనిచేయొద్దు. చాలామంది 'నన్ను నమ్ము నిజమే చెబుతున్నా'.. అంటూ మాట్లాడే ప్రతిమాట ముందు ఈ మాటలు జోడిస్తారు. మీరు చెప్పేది నిమైన ప్పుడు దాన్ని పదేపదే నిజమని ఒప్పించడానికి ప్రయత్నించాల్సి అవసరం లేదు. 'అప్పిస్తావా.. జీతం రాగానే ఇచ్చేస్తాను'అంటూ కొందరు తరచూ సహోద్యోగులను ఇబ్బంది పెడుతుం టారు. పనిచేసే చోట మీరెంత మంచి స్నేహితులైనా సరే కొలీగ్స్ దగ్గర అప్పు తీసుకోవడాన్ని అలవాటుగా మార్చుకోవచ్చు ఇలాంటి ఆర్థిక వ్యవహారాల వల్ల స్నేహాలు త్వరగా చీలిపోతాయి. ❑

## దేవుడిపై ఆధారపడడం నేర్చుకోవాలి

అంతర్వాణి

'నీ దేవుడైన యెహోవా కన్నులు సంవత్సరాది మొదలుకొని సంవత్సరాంతమువరకు ఎల్లప్పుడు దానిమీద ఉండును' (ద్వితీయోపదేశకాండము 11:12).



దేవుడి కన్నులు సంవత్సరం ఆరంభం నుంచి, చివరి దినం వరకు ఉంటుంది. తద్వారానే మనం ఊపిరి పీల్చుకోగల్గుతున్నాం. మనం జీవించే దినాలన్ని దేవుడి కృపాక్షేమాలే మన వెంట వస్తుంటాయి. చంటిబిడ్డ ప్రతివిషయం లోను తన తల్లిదండ్రులపై ఆధారపడి జీవించినట్లు మనం కూడా దేవుడిపై ఆధారపడి, ఆయనను హత్తుకుని జీవించాలి అనేది దేవుడి చిత్తం. కాని చాలా మంది మాత్రం ఏదైనా సమస్య వచ్చినప్పుడు లేదా దేవుడి సాయం తమకు ఏర్పడినప్పుడు మాత్రమే ఆయన చెంతకు వస్తుంటారు. ఏ కష్టాలు, సమస్యలు లేకపోతే లోకంతో పెనవేసుకుని, అసలు మనకు లోకస్తులకు ఏమాత్రం తేడాలేనివిధంగా మన జీవనవిధానం ఉంటుంది. దేవుడు నిత్యం మనతో సహవాసం కలిగి ఉండాలని ఆశిస్తాడు. అందుకే ఆయన పరలోకాన్ని విడిచిపెట్టి మనకోసం ఈలోకానికి వచ్చి, మరణించాడు. ఆయనతో పాటు సదాకాలం ఉండాలనే ఉద్దేశంతో తన ప్రాణాలను బలిగా ఇచ్చాడు. నూతన సంవత్సరంలోకి ప్రవేశించి, 29వ తేదీకి చేరుకున్న మనం ఈ సంవత్సరమంతా ఆయన కృపను, సాయాన్ని కోరడం మాత్రమే కాదు, దేవుడిపై ఆధారపడి జీవించాలి. ప్రార్థనలో, బైబిల్ చదవడంలో, అన్నింట్లో మనం బలమైనవారిగా ఉండాలని తండ్రి కోరిక. ఎందుకంటే ఆయన 'ఆశ్చర్యకరుడు ఆలోచన కర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి' (యెషయా 9:6). బలవంతుడైన దేవుడు తన పిల్లలు కూడా బలవంతులుగా ఉండాలని ఆశిస్తున్నాడు. కాబట్టి మనం ఎంత సంపాదించాం, మన పిల్లల్ని ఎంతగా చదివించాం, ఎంతగొప్ప పేరు పొందాం అనే భౌతికపరమైన వాటిపై కాకుండా, దేవుడిలో ఎంత బలవంతంగా జీవిస్తున్నామో ఆత్మపరిశీలన చేసుకుని, కనీసం ఈ సంవత్సరమైన ఆయనయందు బలవంతులమై జీవిద్దాం. అదే గొప్ప ధన్యత. ఈలోకంలో మనం ఏమి సంపాదించినా అవన్నీ ఒకరోజు విడిచిపెట్టాల్సిందే. కానీ దేవుడిలో జీవిస్తే మాత్రం మనం చెప్పలేనని ఆత్మసంబంధమైన దీవెనలతోపాటు ఆలోకంలో జీవించేందుకు కావాల్సిన వాటినన్నింటిని దేవుడే సమకూరుస్తాడు.

-పి.వాణిపుష్ప

# బూట్లతో వెచ్చ..వెచ్చగా..

ఈ సీజన్‌లో పిల్లలకు ఉలెన్, లెదర్, ప్లాస్టిక్‌తో చేసిన బూట్లు సౌకర్యాన్నిస్తాయి. ఇప్పుడు పిల్లల కోసం ప్రత్యేక బూట్లను తయారు చేస్తూ, మార్కెట్లోకి విడుదల చేస్తున్నారు. మరి మీ చిన్నారులకు చలిని తట్టుకునే బూట్లను ఎంపిక చేసుకోండి.













# రెండో టి20లో అమీతుమీకి టీమిండియా సిద్ధం



**న్యూఢిల్లీ, జనవరి 28:** న్యూజిలాండ్‌తోమూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌ను వైట్‌వాష్‌చేసిన టీమిండియా టి20 సిరీస్‌లో తలవాల్చింది. రాంచీ వేదికగా జరిగిన తొలి టి20లో కివీస్‌చేతిలో 21పరుగుల తేడాతో భారత్ ఓడింది. దాంతో సిరీస్‌లో నిలవాలాంటే రెండో టి20లో భారత్ తప్పక నెగ్గాఇ.

## లక్నో వేదికగా కివీస్‌తో రెండో మ్యాచ్

లక్నోవేదికగాజరిగే ఈ మ్యాచ్‌లోభారత్‌నెగ్గితే సిరీస్ విజేత మూడో టి20లో తేలుతుంది. అలాకాకుండా రెండో టి20లోనూ భారత్ ఓడితేమాత్రం మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కివీస్‌వశం అవుతుంది. ఈక్రమంలో ఇరుజట్లమధ్య హోరా హోరీ తప్పదు. ఈ మ్యాచ్ రాత్రి ఏడుగంటలకు ప్రారంభం అవుతున్నది. ఈమ్యాచ్‌లో భారత్ ఒకమార్పుతో బరిలోకి దిగే అవకాశం ఉంది. గత కొంతకాలంగా విఫలం అవుతున్న దీపక్ హుడాను పక్కనపెట్టి ఆతడిస్థానంలో మరొకరిని తీసుకునే అవకాశం ఉంది. అదే జరిగితే రెండో టి20లో పృథ్వీషా ఆడేది పాక్క.రంజీట్రోఫీలో పరుగుల ర్యాలీ తీసిన పృథ్వీషా అంతర్జాతీయ వేదికపై తనను తాను నిరూపించుకునేందుకు సిద్ధం అయ్యాడు. తొలి టి20లో పేలవ ప్రదర్శనచేసిన ఆర్షదీప్‌సింగ్‌తోపాటు ఉమ్రాన్‌మాలిక్‌లకు ఇదే చివరి అవకాశం. వీరు మరోసారి విఫలం అయితే మాత్రం జట్టునుంచి తప్పించేస్తారు. ఇక తొలి టి20లో భారత్ తరపున వాషింగ్టన్ సుందర్ మినహా మిగిలిన ప్లేయర్లు రాణించలేదు. ఓపెనర్లు గిల్, ఇషాన్‌కిషన్‌లతోపాటు రాహుల్‌త్రిపాఠి తొలతి టి20లో విఫలం అయ్యారు. సూర్యకుమార్ యాదవ్ 47 పరుగులుచేసినా స్వేచ్ఛగా చేయలేక పోయాడు.

ఇక హార్దిక్ కూడా నిరాశపరిచాడు. వీటినిభారత్ సరిదిద్దుకోవాల్సి ఉంది. రెండో టి20కి తుదిజట్టు హార్దిక్ పాండ్యా, పృథ్వీషా, శుభ్‌మన్‌గిల్, ఇషాన్ కిషన్, రాహుల్‌త్రిపాఠి, సూర్యకుమార్ యాదవ్, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్, శివమ్‌మావి, ఉమ్రాన్‌మాలిక్, అర్షదీప్‌సింగ్‌లుంటారు.

## వచ్చే నెలలో మహిళల ఐపిఎల్ వేలం



**న్యూఢిల్లీ:** దేశంలో మహిళల ఐపిఎల్ క్రికెట్‌కు మరింత ప్రాచుర్యం తెస్తోంది బిసిసిఐ. ఈఏడాదినుంచి మహిళల ఐపిఎల్ నిర్వహణకు బిసిసిఐ సిద్ధం అయింది. దీనికి వుమన్ ప్రీమియర్‌లీగ్ అనికూడా పేరు పెట్టింది. ఐదుజట్లు ఈ లీగ్‌లోఉంటాయి. ఇందుకు సంబంధించిన ఐదు టీమ్స్‌కూడా బిసిసిఐ ప్రకటించింది. అహ్మదాబాద్; ముంబై, బెంగళూరు, ఢిల్లీ, లక్నోజట్లు మహిళల ఐపిఎల్‌లో పాల్గొంటు న్నాయి. జట్లను ప్రకటించ డంతో ఇపుడు ప్లేయర్ల వేలంపై బిసిసిఐ ఫోకస్‌పెట్టింది. ఫిబ్రవరి పది లేదా 11 తేదీల్లో వేలంవేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఐదు జట్లకు కూడా రూ.12 కోట్ల పర్సుమనీ ఉంటుంది. అంటే వేలంలో ప్రతిజట్టుకూడా 12 కోట్లను మాత్రమే ఉపయోగించాలి. పురుషుల వేలంతోపోలిస్తే ఈమొత్తం చాలా తక్కువ. ఇక ప్రతిజట్టుకూడా వేలంలో 15మందికి తగ్గకుండా 18 మందికి మించకుండాప్లేయర్లను కొనుగోలు చేయాలి. వారికోసం 12కోట్లవరకూ ఖర్చుచేయవచ్చు. క్యాప్డ్ ప్లేయర్స్‌ను మూడు కేటగిరీలుగా విభజించారు. 50 లక్షలు, 40 లక్షలు, 30 లక్షలు కనీస ధరనిర్ణయించారు. ఇక అన్ క్యాప్డ్ జాబితాను రెండుబేస్ ప్రైజ్‌లుగా విభజించారు. రూ.20, రూ.10లక్షలుగా ఉండే ఛాన్స్‌ఉంది. తొలి ఎడిషన్ మార్చి మొదటివారంలో ప్రారంభిస్తారని వినిపిస్తోంది. గ్రూప్‌దశలో ఒకజట్టు మిగిలిన నాలుగు జట్లతో రెండేసి మ్యాచ్‌లు ఆడాలి. అనంతరం లీగ్‌టాపర్‌నేరుగా ఫైనల్‌కు చేరుతుంది. 2,3 స్థానాల్లోనిలిచిన జట్లు క్వాలిఫయర్‌మ్యాచ్ ఆడతారు. క్వాలిఫయర్‌లోనెగ్గిన మ్యాచ్ ఫైనల్‌లో లీగ్ టాపర్‌తో టైటిల్ కోసం పోటీపడుతుంది. వేలం పూర్తయ్యాక బిసిసిఐ వుమన్‌ప్రీమియర్లఈగ్‌కు సంబంధించి షెడ్యూలునుప్రకటిస్తారు. ఇటీవలే ముగిసిన బిడ్లలో ఐదు ఫ్రాంచైజీలు బిసిసిఐకి రూ.4669.99 కోట్ల ఆదాయంఇచ్చాయి. అహ్మదా బాద్ జట్టును 1289కోట్లకు ఆదానిస్పోర్ట్స్‌లైన్, ముంబయి జట్టును రిలయన్స్‌కు చెందిన ఇండియావిన్‌స్టోర్స్ 912.99 కోట్లు, బెంగలూరును 901 కోట్లకు రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ ఢిల్లీజట్టును 810కోట్లకు జెఎస్‌డబ్ల్యు, జిఎంఆర్ సంస్థ, లక్నోజట్టును 757 కోట్లకు క్యాప్రిగ్లోబల్ హోల్డింగ్స్‌సొంతంచేసుకున్నాయి.



## ఉమ్రాన్‌ను రెండో మ్యాచ్‌లో తప్పించండి

### మాజీ లెజెండ్ వసీంజాఫర్ వింత సూచన

**ముంబయి:** న్యూజిలాండ్‌తోజరిగిన తొలి టి20లో భారత జట్టు ఓటమి పాలయింది. ఈక్రమంలో రెండోమ్యాచ్‌లోభారత్ తప్పక గెలవాల్సిన పరిస్థితి తలెత్తింది. మూడు టి20ల సిరీస్‌లో పోటీలో ఉండాలంటే ఈమ్యాచ్‌లోభారత్ గెలవాల్సిందే. ఈ క్రమంలోనే మాజీ లెజెండ్ వసీంజాఫర్ వింతసలహా ఇచ్చాడు. వచ్చే మ్యాచ్‌లో ఉమ్రాన్‌మాలిక్‌ను జట్టులోనుంచి తీసేయాలనిసూచించాడు. ఆతనిస్థానంలో మరో బ్యాటర్‌ను తీసుకోవాలనిచెప్పాడు. తొలిమ్యాచ్‌లో ఉమ్రాన్‌మాలిక్‌కు బౌలింగ్‌చేసే అవకాశ ంఎక్కువరాలేదు. కెప్టెన్ పాండ్యాకేవలం ఒక్క ఓవర్‌మాత్రమే ఉమ్రాన్‌చేత వేయించాడు. ఆతడు ఆ ఓవర్‌లో 16 పరుగులు ఇవ్వడంతో మళ్లీ బౌలింగ్ చేయించలేదు. భారత స్పిన్నర్లు ఈమ్యాచ్‌లోరాణించారు. ముఖ్యంగా వాసింగ్టన్‌సుందర్ రెండు కీలక వికెట్లు తీయడంతోపాటు అర్ధసెంచరీకూడాచేసాడు. కానీ టీమిండియాకు ఓటమి మాత్రం తప్పలేదు. అయితే తమది చాలా యంగ్‌టీమ్ అని ఇలాంటివైఫల్యాలు తప్పవని హార్ధిక్ చెపుతూ వీటినుంచి విలువైన పాఠాలు నేర్చుకుంటామన్నాడు. ఈమ్యాచ్‌లో మిగిలిన ప్లేయర్లుకూడాపెద్దగాఆనించలేదు. అర్షదీప్‌సింగ్ ఏకంగా 51పరుగులు ఇచ్చేసాడు. అయినాసరే జాఫర్‌మాత్రం ఉమ్రాన్ బౌలింగ్‌లో వేరియేషన్‌లేదన్నాడు. వేసిన తొల ఇఓవర్‌లో కటర్ డెలివరీలు వేయాలని, కానీ ఉమ్రాన్ అలాచేయలేదన్నాడు. రెండోమ్యాచ్‌లో ఆతడిని తీసేయాలనిసూచించాడు.




### ఆస్ట్రేలియా ఓపెన్ మహిళల సింగిల్స్

## టైటిల్ విజేత సబలెంకా

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్ 2023 మహిళల సింగిల్స్ టైటిల్‌ను బెలారస్ టెన్నిస్ స్టార్ ప్రపంచ నంబర్‌రెండో ర్యాంకర్ అరినా సబలెంకా సొంతంచేసుకుంది. శనివారంజరిగిన ఫైనల్‌లో సబలెంకా 4:6, 6:3, 6:4 తేడాతో రిబాకినాను ఓడించింది. తొలిసారి ఆసీస్ ఓపెన్ ఫైనల్‌చేరిన సబలెంకా కెరీర్‌లో ఇదే తొలతిగ్రాండ్‌స్లామ్‌టైటిల్. రెండు గంటల 28 నిమిషాలపాటుజరిగిన ఈమ్యాచ్‌లోమూడు సెట్‌లు జరిగాయి. తొలిసెట్‌ను 4:6తేడాతో కోల్పోయిన సబలెంక తర్వాత పుంజుకుని జయభేరి మోగించింది. రెండోసెట్‌లో సబలెంకా బలమైన సర్వీస్‌షాట్లతోపాటు ఫోర్ హ్యాండ్, బ్యాక్‌హ్యాండ్ షాట్లతోప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరిచేసింది. 6:3 తేడాతో రెండోసెట్‌ను గెలుచుకున్న సబలెంక కీలకమైన మూడోసెట్‌లోనూ రిబికానాను ఉక్కిరిబిక్కిరిచేసింది. ఆరంభంనుంచి ఆధిపత్యం చెలాయిస్తూ 6:4 తోసెట్‌సొంతంచేసుకుని విజేతగా నిలిచింది. కెరీర్‌లో తొలిగ్రాండ్‌స్లామ్ గెలిచిన సబలెంక సంతోషాన్ని తట్టుకోలేకపోయింది. టెన్నిస్‌కోర్టులోనే పడుకుని వినూత్నరీతిలో సంబరాలు చేసుకోడంతో పాటు భావోద్వేగానికి లోనయింది. తనకోచింగ్‌సిబ్బంది కుటుంబసభ్యులు కూడా సబలెంక సంబరాల్లో పాలుపంచుకున్నారు. సబలెంక తనివితీరా ఏడ్చి తర్వాత ప్రత్యర్థిని కౌగలించుకుంది.

## బిజీ షెడ్యూళ్లపై పునరాలోచన చేయాలి



### దక్షిణాఫ్రికా క్రికెటర్ ఎబి డివిలియర్స్

**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా లీగ్‌లు రావడంతో ఆటగాళ్లు ఫార్మాట్లను ఎంపికలో కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని దక్షిణాఫ్రికా క్రికెటర్ ఎబిడివిలియర్స్ పేర్కొన్నాడు. గత ఏడాది ఇంగ్లండ్ ఆటగాడు బెన్‌స్టోక్స్ కేవం వన్డేలకు వీడ్కోలుపలకడంపై ఎదురైనప్రశ్నకు డివిలియర్స్ స్పందించాడు. మంచి ఫామ్‌లో ఉన్న బెన్ స్టోక్స్ అలా వన్డేఫార్మాట్ వదిలేయడానికి కూడా క్రికెట్ షెడ్యూలింగ్ కారణమన్నాడు. విపరీతమైన బిజి షెడ్యూల్‌తో ఆటగాళ్లు మానసికంగా శారీరకంగా తీవ్ర ఇబ్బందిపడతారని అంతర్జాతీయ స్థాయిలోనూ ఇదే సమస్య ఉందని అన్నాడు. అయితేక్రికెటర్లను తమ జాతీయ జట్టుతరపున అన్ని ఫార్మాట్లలో ఆడేలా స్ఫూర్తి నింపాల్సిన బాధ్యత ఆయా క్రికెట్‌బోర్డులపై ఉంటుందని, అందుకే తొలుత ఆటగాళ్లతో మాట్లాడాలని, ఏంసాధించాలనుకుంటున్నారు, ఏఫార్మాట్‌కు సరిపోతారు అనే అంశాలపై ముందు అవగాహన తెచ్చుకోవాలన్నాడు. మొదట దేశంకోసం ప్రాధాన్యం ఇవ్వాలని తర్వాత లీగుల్లో ఆడటంపై ఏమాత్రం అభ్యంతరం ఉండదని అయితే దీనికోసం బోర్డు ఆటగాళ్లు పరస్పరం చర్చించాలని సూచించాడు. విదేశాల్లో జరిగే లీగుల్లో ఆడితే వచ్చే అనుభవం మెగా టోర్నీల్లోసాయపడుతుందని, మనం ఏం చేయగలమనేదానిపై దృష్టిపెట్టాలని, సదరు ప్లేయర్ ఓఫార్మాట్‌లో ఆడేందుకు ఇబ్బందిపడుతుంటే స్ఫూర్తినింపాలని, అలాగేకొనసాగితే ఆతడితో చర్చించాలని, తరచూ మాట్లాడితే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నాడు. దక్షిణాఫ్రికా క్రికెట్‌బోర్డుకూడా ఈ విషయమై తనకు మద్దతుగా నిలిచిందని ఎబిడి వెల్లడించాడు.

## కళతగ్గిన బులియన్ మార్కెట్

**న్యూఢిల్లీ, జనవరి 28:** గత రికార్డులను బ్రేక్ చేస్తూ విపరీతంగా పెరిగిన బంగారం ధరలు కాస్త శాంతించాయి. గత నాలుగు రోజులుగా వరుసగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు నేడు కొద్దిగా క్షీణించాయి. ఆల్ టైం హైకి చేరుకున్న బంగా రం ధరలు ఎట్టకేలకు శనివారం కాస్త దిగివచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లో ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలకు ఇటీవల కాలంలో రెక్కలు వచ్చిన విషయం విదితమే. ఇక అంతర్జాతీయ మార్కెట్లో శనివరాం బంగారం ధర స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు 1928.65 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు స్పాట్ వెండి ధర 23.62 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అయితే తాజాగా కాస్త అంతర్జాతీయ సానుకూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం వెండి ధరలు దిగొచ్చిన పరిస్థితి కనిపిస్తుంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.600 తగ్గి రూ.52,500గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.660 తగ్గి రూ.57,270 వద్ద ట్రేడవుతోంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో బంగారం 22 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.52,650గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.57,420గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,500లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,270గా ఉంది. ఇకపోతే చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.58,310గా నమోదైంది. దేశంలోనే



అత్యధికంగా బంగారం ధరలు చెన్నై నగంలోనే నమోదవుతాయి. ఇటు చెన్నై మాత్రమే కాకుండా కోయంబత్తూరు మధురైలో కూడా అత్యధిక ధరలు కొనసాగుతాయి. మొత్తంగా చూస్తే గత నాలుగు రోజులుగా విపరీతంగా పెరిగిన బంగారం ధరలు శనివారం రూ.600 తగ్గడంతో బంగారం కొనుగోలుదారులకు భారీ ఉపశమనమనే చెప్పారు.

## అదానీ రుణాలపై నో వర్రీ

**ముంబై, జనవరి 28:** అదానీ గ్రూపు షేర్లలో, ఖాతాల్లో అవకతవకలు అంటూ అమెరికాకు చెందిన హిడెన్ బర్గ్ ఓ నివేదికను విడుదల చేయడంతో స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీ షేర్లకు అమ్మకాలు ఒత్తిడి ఎదురైంది. ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించడమే కాకుండా, హిండెన్ బర్గ్ నివేదికలో చేసిన ఆరోపణలకు వివరంగా బదులిస్తూ ఓ డాక్యుమెంట్‌ను స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమర్పించింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఆఫ్ పిఒని దెబ్బతీయడానికి చేసిన కుట్రగా అభివర్ణించింది. న్యాయపరమైన చర్యలు తీసుకోవడానికి యోచిస్తున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో అదానీ గ్రూప్‌నకు రుణాలిచ్చిన బ్యాంకు షేర్లకు అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. అదానీ గ్రూప్ కంపెనీల్లోవాటాలు కలిగిన ఎల్ఐసి షేరుపైనా ఈ ప్రభావం పడింది. ఆర్‌బిఐ నిబంధనలకు లోబడే తాము అదానీగ్రూపునకు రుణాలు ఇచ్చినట్లు బ్యాంకులు ప్రకటించాయి. ఆర్‌బిఐ నిబంధనల కింద ఒక బ్యాంకు తన నిధుల్లో ఏదైనా ఒక కార్పొరేట్ గ్రూప్‌నకు 25శాతం మించి ఇవ్వకూడదు. దేశంలోనే దిగ్గజ బ్యాంకు, ప్రభుత్వరంగ ఎస్‌బిఐ చైర్మన్ దినేష్ ఖరా స్పందిస్తూ, అదానీ గ్రూప్ ఆందోళనలు లేవు అని స్పష్టం చేసింది. ఇటీవల అదానీ గ్రూప్ ఎస్‌బిఐ నుంచి ఎలాంటి రుణాలు తీసుకోలేదన్నారు. భవిష్యత్తులో అదానీ గ్రూప్ నుంచి రుణ అభ్యర్థనలు వస్తే కనుక తగిన నిర్ణం తీసుకుంటామని ప్రకటిం చారు. అదానీ గ్రూప్ నుంచి తాజా ఆరోపణల పై కోరినట్లు ఖరా తెలిపారు. ఈ స్పందన వచ్చిన తర్వాతే సంబంధిత గ్రూప్‌నకు తాము ఇచ్చిన రుణాలపై బోర్డులో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా స్పందిస్తూ, ఆర్‌బిఐ అనుమతించిన దానికంటే, తక్కువే రుణ మొత్తాన్ని తాము అదానీ గ్రూప్‌నకు ఇచ్చినట్లు స్పష్టం చేసింది. గత నెల వరకు అదానీ గ్రూపు రుణాలపై చెల్లింపులు కొనసాగుతూనే ఉన్నట్లు తెలిపింది. తాము ఎలాంటి ఆందోళన చెందడం లేదని, కాకపోతే పరిశీలనలో ఉంచినట్లు రెండు ప్రైవేట్ బ్యాంకుల ప్రతినిధులు ప్రకటించారు.



## ఎల్ఐసికి రూ.16,580 కోట్ల నష్టం

**ముంబై, జనవరి 28:** భారత స్టాక్ మార్కెట్‌ను హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదిక షేక్ చేసింది. ముఖ్యంగా అదానీ గ్రూప్ స్టాక్‌లు తీవ్రంగా నష్టపోయాయి. దీంతోపాటు అదానీ కంపెనీల్లో పెట్టుబడి పెట్టిన ఆర్థిక సంస్థలు, లోన్లు ఇచ్చిన బ్యాంకులు కూడా భారీగా నష్టపోయాయి.



అందులో ఎల్ఐసి మొదటి స్థానంలో ఉంది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) అదానీ గ్రూప్ స్టాక్‌లలో భారీ వాటాను కలిగి ఉంది. ఎల్ఐసి గత రెండు రోజుల్లో రూ.16,580 కోట్లు నష్టపోయింది. గత రెండు రోజుల్లో జరిగిన ఈ రూ.16,580 కోట్ల నష్టంలో అదానీ టోటల్ గ్యాస్‌లో రూ.6,232 కోట్లను కోల్పోయింది. ఈ కంపెనీలో ఎల్ఐసికి 5.96 శాతం వాటా ఉంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీలో ఎల్ఐసి 4,81,74,654 షేర్లను కలిగి ఉంది. ఈ కంపెనీలో ఎల్ఐసి దాదాపు 4.23 శాతం వాటాను కలిగి ఉంది. గత రెండు రోజుల్లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ ధర రూ.3,442 నుంచి రూ.2,768.50కి పడిపోయింది. అంటే అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు గత రెండు రోజుల్లో ఒక్కొక్కటి రూ.673.5 నష్టపోయాయి. గత రెండు రోజుల్లో అదానీ ఎంటర్ ప్రైజెస్ షేరు పతనంలో ఎల్ఐసి సుమారు రూ.3,245 కోట్లు కోల్పోయింది. అదానీ పోర్ట్స్‌లో ఎల్ఐసికి 19,75,26,194 షేర్లు ఉన్నాయి. అంటే 9.14 శాతం వాటాను కలిగి ఉంది. గత రెండు రోజుల్లో అదానీ పోర్ట్ షేర్ ధర ఒక్కో స్థాయికి రూ.761.20 నుంచి రూ.604.50కి పడిపోయింది. రెండు సెషన్లలో ఒక్కో షేరుకు రూ.156.70 నష్ట పోయింది. ఈ రెండురోజుల్లో ఎల్ఐసి రూ.3,095 కోట్లు నష్టపోయింది. ఎల్ఐసికి అదానీ ట్రాన్స్‌మిషన్ కంపెనీలో 4,06,76,207 షేర్లు ఉన్నాయి. అంటే 3.65 శాతం వాటాను కలిగి ఉంది. గత రెండు రోజుల్లో, అదానీ ట్రాన్స్‌మిషన్ షేరు ధర ఒక్కొక్కటి రూ.2,762.15 నుంచి రూ.2,014.20కి పడిపోయింది. ఈ రెండు రోజుల్లో ఒక్కో షేరుకు రూ.747.95 నష్ట పోయింది. అదానీ ట్రాన్స్‌మిషన్ షేర్లలో ఎల్ఐసి నష్టం రూ.3,042 కోట్లు నష్టపోయింది. అదానీగ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌లో ఎల్ఐసికి 2,03,09,080 షేర్లు ఉన్నాయి. అంటే 1.28శాతం వాటాను కలిగి ఉంది. అదానీ గ్రీన్ షేర్ ధర గత రెండు రోజుల్లో ఒక్కొక్కటి రూ.430.55 తగ్గింది. ఇది గత రెండు వరుస సెషన్లలో ఎల్ఐసికి దాదాపు రూ.875 కోట్ల నష్టానికి కలిగించింది.

## ఐటి సంస్థలు మారాలి: యాక్సెంచర్

**ముంబై, జనవరి 28:** ఐటి కంపెనీలు ఉద్యోగులను అవసరానికి వాడుకుని వదిలేస్తాయని చాలా మంది టెక్కీలు ఆరోపిస్తూనే ఉంటారు. ప్రాజెక్టులు, బూమ్ కొనసాగుతున్నప్పుడు ఎడాపెడా ఉద్యోగులను రిక్రూట్ చేసుకునే కంపెనీలు వద్దనుకుంటే ఏదో ఒక నెపంతో ఉద్యోగులను తొలగిస్తుంటాయి. ఈ క్రమంలో యాక్సెంచర్ ప్రతినిధి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారింది. భారత దేశంలోని ఐటి కంపెనీలు వినియోగదారులకు మాత్రమే కాకుండా ప్రతిభను సృష్టించాల్సిన అవసరం ఉందని యాక్సెంచర్ ఇన్ ఇండియా చైర్‌పర్సన్ అండ్ ఎండి రేఖా ఎం.మీనన్ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ప్రతి వ్యాపారం కేవలం ప్రతిభకు వినియోగించుకోవడం మాత్రమే కాక, వ్యక్తుల్లోని సామర్థ్యాలను అన్‌లాక్ చేయడానికి సృష్టికర్తగా అభివృద్ధి చెందాలని అన్నారు. భారత ఐటి రంగం దాదాపు 50లక్షల మది ఉద్యోగులను కలిగి ఉంది. ఈ సెక్టార్ వైట్ కాలర్ ఉద్యోగాలకు అతిపెద్ద మార్గంగా మారిందన్నారు. ప్రపంచ దేశాలకు ఐటి సేవలను ఎగుమతి చేయడంలో భారత్ అగ్రగామిగా కొనసాగుతోంది. ఈ రంగంలో టాలెంట్ లీడర్‌గా దేశం తన స్థానాన్ని ఎలా కొనసాగించగలదని అడిగినప్పుడు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో నైపుణ్యం కంపెనీకలు ప్రాధాన్యత ఇవ్వాలని మీనన్ పేర్కొన్నారు. ఐటి రంగం ప్రస్తుతం మారుతున్న సాంకేతికతల కారణంగా ఆర్‌అండ్‌డిలో పెట్టుబడులు పెరిగాయి. 2021-2030 మధ్య సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించాలన్న ప్రధాని నరేంద్రమోడీ పిలుపును 'టేకాడే' ను సూచిస్తుందని మీనస్ అభిప్రాయపడ్డారు. నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి, డిజిటల్ టాలెంట్ భారత్ ఆధిక్యాన్ని కొనసాగించడానికి పెట్టుబడులను కొనసాగించడం చాలా ముఖ్యమని అన్నారు.




# వాణిజ్యం

## బ్యాంకు ఉద్యోగుల సమ్మె వాయిదా..

**న్యూఢిల్లీ, జనవరి 28:** తమ డిమాండ్ల సాధన కోసం బ్యాంకు ఉద్యోగులు తలపెట్టిన సమ్మె వాయిదా పడింది. జనవరి 30,31 తేదీల్లో రెండు రోజుల పాటు దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్లు బ్యాంకు యూనియన్ల ఐక్య వేదిక యునైటెడ్ ఫోరమ్‌ఆఫ్ బ్యాంకు యూనియన్స్ ఇటీవల ప్రకటించిన విషయం విదితమే. అయితే తమ నిర్ణయాన్ని ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నట్లు యుఎఫ్‌బియు శనివారం వెల్లడించింది. ఐదు రోజుల పనిదినాలు, ఎన్‌పిఎస్ రద్దు, వేతన పెంపు సవరణపై చర్చలకు ఆహ్వానించడం, ఖాళీగా ఉన్న విభాగాల్లో నియామకాలు తదితర డిమాండ్ల సాధనకు బ్యాంకు యూనియన్లు ఈ సమ్మె తలపెట్టాయి. అయితే ఈ డిమాండ్లపై చర్చ నిమిత్తం జనవరి 31న బ్యాంకు యూనియన్లతో సమావేశమయ్యేందుకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ అంగీకరించింది. దీంతో సమ్మె నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు ఆల్ ఇండియా బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సిహెచ్ వెంకటాచలం తెలిపారు. దీంతో జనవరి 30, 31 తేదీల్లో బ్యాంకులు యథావిధిగా పనిచేయనున్నాయి.



## బయోగ్యాస్ ఇంజిన్ టెక్నాలజీపై మారుతి ఫోకస్!

**న్యూఢిల్లీ, జనవరి 28:** కార్లలో కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించే ప్రయత్నాల్లో భాగంగా దేశీయ అతిపెద్ద ప్యాసింజర్ వాహన తయారీ సంస్థ మారుతి సుజుకి కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కంపెనీకి చెందిన సిఎన్‌జి, బయోగ్యాస్, ఇథనాల్ వంటి కార్బన్-న్యూట్రక్ అంతర్గత దహన ఇంజిన్‌ల కోసం ఆరు పేడను ఉపయోగించి బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేసే ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పరిశీలిస్తోందని ఓ నివేదిక తెలిపింది. కాలుష్యాన్ని తగ్గించుకునేందుకు ప్రణాళికలో భాగంగా బయోగ్యాస్ ద్వారా టెక్నాలజీపై ప్రయోగాలను కంపెనీ చేపట్టనుంది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఉన్న సిఎన్‌జి కార్లలో 70శాతం మారుతి సుజుకికి చెందినవేఉన్నాయి. ఈ నేపథ్యంలో కంపెనీ సిఎన్‌జి కార్లను బయోగ్యాస్ ద్వారా నడిచేలా చేయగలిగితే విప్లవాత్మకమైన మార్పుగా నిలుస్తుందని కంపెనీ భావిస్తోంది. సిఎన్‌జికి ప్రత్యామ్నాయంగా బయోగ్యాస్ కార్లను తీసుకురావాలని కంపెనీని భావిస్తోంది. సాంప్రదాయ పెట్రోల్, డీజిల్ ఇంధనాలపై ఆధార పడకుండా ఎలక్ట్రిక్, ఫ్లెక్స్ ఇంధనం, బయోగ్యాస్ ప్రాజెక్టులపై మారుతి సుజుకి కృషి చేస్తోంది. పెరుగుతున్న కాలుష్యం, ఖరీదైన టెక్నాలజీ సవాళ్లను అధిగమించేందుకు బయోగ్యాస్‌ప్రాజెక్టు ఉపయోగ పడుతుందని కంపెనీ భావిస్తున్నట్లు నివేదిక పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.